# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(తొమ్మిదవ సమావేశము : ఇరవయ్యవ రోజు)

ఆదివారము, 14 మార్చి, 1993.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### సిద్ధాంతం, నరసాపూర్‌ల మధ్యగల వశిష్ఠ గోదావరి కట్ట అధ్వాన్న స్థితి

23-

*5784- సర్వశ్రీ డి. రాజగోపాల్ (ఆచంట), ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్), పి. రామయ్య (నిడుమోలు), బి. వెంకటేశ్వరరావు (మధిర):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సిద్ధాంతం, నరసాపూర్‌ల మధ్య గల వశిష్ఠ గోదావరి నది గట్టు అధ్వాన్న స్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) వశిష్ఠ నది యొక్క గట్టుకు గండ్లు పడకుండా నివారించేందుకు తీసుకున్న చర్యలేవి;

(ఇ) సిద్ధాంతం, నరసాపూర్‌ల మధ్య వశిష్ఠ గోదావరి నది గట్టుపై రోడ్డు వేయడానికి ఏదైనా ప్రతిపాదన కలదా?

వాణిజ్య శాఖా మంత్రి (శ్రీ కె. ప్రభాకరరావు):- (అ), (ఆ) వశిష్ఠ కుడి వరద గట్టుకు 33.600 కి.మీ., 76.000 కి.మీ.ల వద్ద సిద్ధాంతం, నర్సాపురం పట్టణాలు

*An asterisk before the name indicates confirmation by the Member.

ఉన్నాయి. ఈ రెండు పట్టణాల మధ్యగల 11.225 కి.మీ.ల పొడవులో 12 దెబ్బతినగల రీచ్‌లను గుర్తించడం జరిగింది. వాటిని 1991వ సంవత్సరంలో రూ. 48.49 లక్షల అంచనా ఖర్చుతో పటిష్టపరచడమయింది.

(ఇ) సిద్ధాంతం, నర్సాపురంల మధ్య వశిష్ట గోదావరి గట్టుపై రోడ్డును వేసే ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ పి. రామయ్య:- గౌరవనీయ మంత్రిగారు 1990-91కి ముందు సంగతి చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితి గురించి ప్రశ్న వేస్తే, 2-3 సంవత్సరాల క్రిందటి సమాచారము చెబితే ఎట్లా? ప్రస్తుతం అక్కడ గట్టు ఇంకా ఎక్కువ అధ్వాన్నమైన పరిస్థితిలో వుంది. ఎక్కువ చోట్ల దెబ్బతిని కదలడానికి కూడా వీలులేకుండా వుంది. దాని సంగతి గుర్తిస్తారా అని అడుగుతున్నాము. దాన్ని మరమ్మత్తు చేసి, ఇంకా ఇంకా బాగా ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నిస్తారా? అక్కడ రోడ్డు చాలా అవసరముంది. ఆ రోడ్డు చాలా ప్రయోజనకరము. ఎందుకు ప్రభుత్వము తక్కువ అంచనా వేస్తున్నదో తెలియదు. దాన్ని పునరాలోచన చేసి రోడ్డు వేయడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ కె. ప్రభాకరరావు:- ఏటి గట్టు అయితే ఇంకా చాలా పొడవుంది. వున్న దానిలో సుమారుగా కొన్ని కిలోమీటర్ల పొడవు బాగా వల్‌నరబుల్‌గా పాడైపోయినవి వున్నాయి. అంతా బాగుందని చెప్పడం లేదు. పాడైపోయిన దానిలో, బొత్తిగా పాడైపోయిన వాటిల్లో 12 రీచెస్ ఐడెంటిఫయి చేశాము. వాటిల్లో ఒక్కటి తప్ప, మిగతా వాటిని టాకిల్ చేయడం జరిగింది. వాటిని 1953 నాటి స్టాండర్డ్సుకు తీసుకొని వస్తున్నాము. అందువల్ల ఒక రీచ్ మినహా మిగతా 11 రీచెస్‌లో కూడా 1953 స్టాండర్డ్సుకు తీసుకొని రావడం జరిగింది. మిగతా ఒకటి ఇప్పుడు చేయడం జరుగుతుంది. ఫానిటీ ఆఫ్ ఫండ్సువల్ల కొంత ఇబ్బంది వుంది. 1986లో 36 క్యూసెక్కుల నీరు వచ్చింది. 1953 స్టాండర్డ్సుకు ఏవయితే ఫ్లడ్ బ్యాంకున్నాయో, ఆ ప్లాట్ తీసుకొని రావడానికి, ఎక్కడయితే బాగా డ్యామేజి అయ్యాయో, వాటిని ఐడెంటిఫయి చేశాము. తమరు చెప్పిన ఫ్లడ్ బ్యాంకు పైన గ్రావెల్ వేయడం కోసము ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనందువల్ల, వీలులేకుండా వుంది. నేను కూడా డెల్టా ప్రాంతానికి చెందిన వాణ్ణి. మీకన్నా మోస్ట్ వల్‌నరబుల్ ప్రాంతములో వుండేవాణ్ణి. నేను ఇన్‌సైడ్ డెల్టాలో వుండేవాణ్ణి.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- వారి బ్యాంకును మరమ్మత్తు చేసుకొన్నారు. గత ప్రభుత్వము.....

శ్రీ కె. ప్రభాకరరావు:- గతములో వుండి వారేమైనా అటువంటి స్వార్థముతో చేశారేమో కానీ మేము మాత్రం చేయలేదు.

శ్రీ కె. సుబ్బరాయుడు (నర్సాపురం):- మంత్రిగారు చెబుతూనే 1953 వరదలను దృష్టిలో పెట్టుకొని మేము బండ్స్‌ను స్ట్రెంగ్తెన్ చేయడం జరిగిందని అన్నారు. 1986లో వచ్చిన వరదల లెవెల్, 1953లో వచ్చిన వరదల లెవెల్ చూస్తే, 1986లో వచ్చిన వరద చాలా

ఉధృతంగా ఎక్కువగా వచ్చింది. ఇప్పుడు కూడా ప్రభుత్వము 1953 నాటి వరదల లెవెల్‌కు చేస్తే. ఏవిధంగా మరి అది ఉపయోగపడుతుంది? దొంగరేవుపాలెం దగ్గర పడిన ప్రాజెక్టును సంపూర్ణంగా పూర్తి చేయలేదు. దీనికి సంబంధించిన ల్యాండు అక్విజిషన్ కూడా, బ్రిడ్జిని సత్వరం పూర్తి చేయాలి. అదేవిధంగా, నర్సాపురం నుండి వేములదీవి వరకు పోయే గట్టు ఇప్పుడు చాలా వీక్‌గా వుంది.

(ఇంటరప్షన్స్)

ఇప్పుడు దర్బరేవు దగ్గర ఏటిగట్టు, కాలువ గట్టు ఒకటే వుండి చాలా సన్నంగా వుంది. అది చిన్న వరద వచ్చినప్పుడు కూడా దెబ్బతినే ప్రమాదం వుంది. దానిపై తక్షణమే చర్యలు తీసుకొంటారా? అదేవిధంగా సిద్ధాంతం నుండి నర్సాపూర్ వరకు కూడా ఏటి గట్టును బాగా ఎత్తు చేయడానికి తక్షణమే ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందా?

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ప్రభాకరరావు:- మొత్తం 13 వల్‌నరబుల్ రీచెస్ ఐడెంటిఫయి చేశాము. అవి 12.2 కి.మీ. దూరం వుంటుంది. తమరు చెప్పినట్లుగా 1986 స్టాండర్డ్సు తేడానికి డబ్బు సరిపోదు. కనీసం 1953 స్టాండర్డ్సు తీసుకొని పోవాలనే ఉద్దేశముతో ఈ 13 స్ట్రెచెస్‌లో సుమారుగా 12 కి.మీ. ప్రాంతానికి 53 స్టాండర్డ్సుకి మనము రెయిజ్ చేయడం జరిగింది. ఒకే రీచ్ చేయవలసి వుంది. తమరి దొంగరేవుపాలెం వర్కు కంప్లీట్ అయింది. కెనాల్‌ను కూడా మనము ఎక్స్‌పర్ట్సు కమిటీ సలహా ప్రకారం చేయడం జరిగింది. ఆ వర్కు కంప్లీట్ అయింది. ఎక్కడయితే మెయిన్ ప్రాబ్లం వుందో అక్కడ గోదావరి నీరు వచ్చి డైరెక్టుగా రైట్ ఫ్లడ్ బ్యాంక్‌ను కొడుతున్నది. దానికి సెంట్రల్ గవర్నమెంటు వారిని సలహా ఇమ్మని అడిగాము. అక్కడ మీ యొక్క సహకారము కూడా అవసరముంటుంది. అక్కడుండే పట్టా ల్యాండును అక్వయిర్ చేసి, దానికి కొంత కట్ చేస్తే, ప్రవాహము వెళ్లి ఏటి గట్టును కొట్టడం తప్పుతుంది. అప్పుడే ప్రమాదం తగ్గుతుంది. సి.డబ్ల్యు.సి. రికమెండేషన్స్ వచ్చిన తరువాత అది కూడా టేకప్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి):- అధ్యక్షా, దొంగరావుపాలెం గురించి చెప్పారు. ఎక్స్‌పర్ట్సు కమిటీ చెప్పిన పనులుచేయలేదు. ఎక్స్‌పర్ట్సు కమిటీ ఏమి చెప్పిందంటే, సిద్ధాంతం బ్రిడ్జి అటు ఈస్టు గోదావరి వైపు, రెండు కెనాల్స్‌లోని మట్టిని పూర్తిగా తీసి, (బడుపూడి వైపు) అక్కడ లంకలో ఒక పైలెట్ ఛానెల్‌ను త్రవ్వాలని అన్నారు. అది చేయ కుండా, మంత్రిగారు మొత్తం పని పూర్తి అయిందని, తరువాత సెంట్రల్ వాటర్ కమీషన్ చెప్పడం కాదు. ఎక్స్‌పర్ట్సు రిపోర్టు కమిటీ ప్రకారం, పైలెట్ ఛానెల్ త్రవ్వి, ఈస్టు గోదావరి వైపు 2 నెలల్లో వేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. ప్రభాకరరావు:- ఎక్స్‌పర్ట్సు కమిటీ వారు ఇచ్చిన సలహాలను తమరికి చెబుతున్నాను. ఒక పట్టా ల్యాండు వుంది. రివర్ ఫ్లో డైరెక్టుగా వచ్చి బ్యాంక్‌ను కొడు తున్నది. అక్కడ సాయిల్‌కు ప్లాస్టిక్ నేచర్ వుంది. గత సంవత్సరములో దొంగరావుపాలెంలో

1991లో సడన్‌గా సింక్ అవడం జరిగింది. ఎక్స్‌పర్ట్ కమిటీ సలహా మేరకు సి.డబ్ల్యు.సి. వారు పూనే లాబొరేటరీస్‌లో ఎక్స్‌పరిమెంట్ కండక్ట్ చేసిన తరువాత, పట్టా ల్యాండు నుండి కొంత కట్ చేస్తే డైరెక్ట్ ఫ్లో డైరెక్షన్ త్రిప్పడం వల్ల ఫ్లో పవర్ కొంత తక్కువయ్యే అవకాశముంది. తమరు చెప్పిన ఐడియా నాకు కూడా వుంది. ప్రైలెట్ ఛానెల్ లంకలో త్రవ్వితే కొంత డైవర్షన్ ఆఫ్ ఫ్లోకి అవకాశం వుంటుందనే అభిప్రాయం వుంది. ఇవన్నీ పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- 1959 నుండి దఫ దఫాలుగా వరదలు రావడం జరిగింది. అసలు 59......

శ్రీ కె. ప్రభాకరరావు:- రాజుగారు గోదావరి నడిబొడ్డులో పుట్టి......

(ఇంటరప్షన్స్)

8 40 ఉ. శ్రీ డి. శివరామరాజు:- మీ మంత్రులు 1953వ సంవత్సరములో వచ్చిన వరద నుండి అనేక దఫాలు వరదలు వచ్చాయి. ఈ ప్రభుత్వము అప్పటి నుండి, నర్సాపురం, సిద్ధాంతం మధ్యన హైడ్రాలాజికల్ వివరాలను సేకరించడం జరిగిందా? అయితే ఎంత ఎత్తు గట్టు వేయవలసి ఉంది. దీనికి ఫండ్స్ స్కేర్‌సిటీ అంటున్నారు. మరి సైక్లోన్ రీకన్‌స్ట్రక్షన్ ప్రోగ్రాములో న్యాయంగా ఈ గట్టు టేకప్ చేయవలసి ఉంది. ఇది వరకు సాంక్షన్ చేసినవి అనేకం కాన్సిల్ చేశారు. ఆ డబ్బు వేరే వేరే వాటికి వెళ్ళింది. అసలు ఈ గోదావరి రీకన్‌స్ట్రక్షన్ ప్రోగ్రాముకి ఉపయోగించబడలేదు. దీనికి కారణం ఏమిటి?

శ్రీ కె. ప్రభాకరరావు:- అసలు వారి ప్రశ్న అర్థం కాలేదు. వారుచెప్పేది అసలైన గోదావరి రీకన్‌స్ట్రక్షన్ అంటే సి.ఆర్.పి. వర్క్సా?

శ్రీ డి. శివరామరాజు:- సి.ఆర్. వర్క్స్ ఈ గట్టుకు ఉపయోగించకపోవడానికి గల కారణం ఏమిటి?

శ్రీ కె. ప్రభాకరరావు:- ఇప్పుడు, ఎక్స్‌పర్ట్స్ కమిటీ వారు ఏదయితే ప్రపోజ్ చేశారో ఆ వర్క్స్ అన్నీ టేకప్ చేయడం జరిగింది. మన స్టేట్ గవర్నమెంటు ఈ వర్క్‌ను టేకప్ చేయడం - ఎమర్జెన్సీ ఇన్ నేచర్ - ఎప్పుడయితే స్లిప్ అయిపోయింది అన్నారో రాత్రికి రాత్రి అంతా పరుగెత్తుకు వెళ్ళడం జరిగింది. ఇమ్మీడియెట్‌గా పని ప్రారంభించడం జరిగింది. ఎక్స్‌పర్ట్స్ కమిటీని తీసుకువచ్చారు. సర్వైన్ స్టడీ చేశారు. టెక్నికల్ స్టడీ చేసిన తరువాత వారు ఇచ్చినటువంటి సలహా మేరకు వెంటనే క్రేన్స్‌తో రాళ్ళు దింపడం చేయడం, ఇవన్నీ, కార్యక్రమం జరిగింది. మీకు తెలుసును అవి అన్నీ కూడా. తరువాత ఓల్డ్ ఎలైన్‌మెంటు కాకుండా ఎక్స్‌పర్ట్స్ ఇచ్చిన సజెషన్ Because the nature of the soil is plastic సడన్‌గా స్లిప్ అయిపోయి అగాధంగా పాతాళంలోకి దిగిపోయినట్లుగా దిగిపోతోంది. కాబట్టి దానిని డిటూర్ చేసి ఎగ్జిస్టింగ్ ఇరిగేషన్ కెనాల్ కూడా ఎక్వయిర్ చేసేసి, ఇళ్ళు అన్నీ కూడా ఎక్వయిర్ చేసేసి, డిటూర్ చేసి కాలువను మళ్ళించడం జరిగింది. అదే

విధంగా, Because of the Experts Committee's suggestions, all these things have been done అని తమకు సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సి. రామచంద్రరావు (తాళ్ళరేవు):- సిద్ధాంతము - నర్సాపురం (పశ్చిమ గోదావరి జిల్లా) గట్టే కాకుండా, వశిష్ట గోదావరి గట్టే కాకుండా గౌతమి గోదావరి గట్టు కూడా తెగిపోయిన మాట వాస్తవమేనా? 1986లో వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని - అప్పుడు ర్మమారమి 22 అడుగుల ఎత్తు వరకు అనేకమైన బ్రీచెస్ పడ్డాయి గోదావరి గట్లకు. దానిని దృష్టిలో పెట్టుకొని ఈ గోదావరి గట్లు రెయిజ్ చేయడానికి గతములో ఇక్కడ ఇరిగేషన్ శాఖ మంత్రి ఇన్‌ఛార్జిగా ఉన్న రోశయ్యగారు రూ. 120 కోట్ల పథకం తయారు చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తాము. త్వరలో ఇస్తామని చెప్పి 1991లో ఈ సభలోనే ఎస్యూరెన్స్ ఇచ్చారు. మరి ఆ రూ. 120 కోట్ల పథకం గోదావరి గట్లు రెయిజ్ చేయడానికి - ఆ పథకం ఏమైంది, దాని వివరాలు ఏమిటని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:- వారు అడిగిన దానికి ఈ ప్రశ్నకు సంబంధము లేదు.

శ్రీ సి. రామచంద్రరావు:- తమరు గోదావరి తీర ప్రాంతములో ఉన్న మంత్రిగారు.

శ్రీ కె. ప్రభాకరరావు:- నేను తీరవాసినే, కరెక్ట్. కాని తమరు అడిగినది గౌతమి గురించి. వశిష్ట గోదావరికి దూరంగా ఉంది. తమరు గౌతమి గురించి అడుగుతున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- మిత్రులు రామచంద్రరాజుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం దాటవేశారు. మళ్ళీ నేను రిపీట్ చేస్తున్నాను. దయచేసి చెప్పాలని కోరుతున్నాను. (1) ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఈ గట్టు బలపరచడం కోసం To prevent the Dongaraopalem bund from slipping సిద్ధాంతము క్రింద గోపాలపురం వేపున స్పాన్స్ సాండ్ రిమూవ్ చేయమన్న మాట వాస్తవమా? (2) దొంగరావుపాలెం దగ్గర గట్టు, మీరు ఎన్ని లారీల లోడ్ స్టోన్ వేసి బండ్ స్ట్రెంగ్తెన్ చేయాలని చేసినా, It has been continously slipping. What is the cause of it? Has it been investigated? Is it the state of affairs all along the Godavari from Polavaram to Narsapur. What are the causes for slipping at Dongaraopalem?

శ్రీ కె. ప్రభాకరరావు:- గౌరవ ప్రతిపక్ష ఉపనాయకులు నేను ఏదో దాట వేస్తున్నాను అన్నారు. ఇది దాటవేసే వయస్సు కాదు. 20 సంవత్సరాలు అసెంబ్లీలో ఉన్న తరువాత దాటవేసే ప్రసక్తి ఉండదు, ఆ ప్రసక్తి రాదు. ఎమర్జెన్సీ, ఈ తరుణములో వచ్చినటువంటి స్పెషల్ కమిటీ వారు ఏమి చెప్పారు అంటున్నారు. వారు ఇచ్చిన సలహాలు ఏమిటంటే.... The T.M.C. visited the damaged section on 2-8-1992 and suggested the following protective measures:

1. Strengthening the bank by providing spurs and pitching the river side bank.

2. spreading of Geo-fabric netlon and laying of sand bag apron over it.

3. Sand filling in between pile boxes 1 and 2.

4. Providing one more pile box in between piles boxes 1 and 2 already formed.

5. Raising temporary flood bank to plus 11.60 M.

6. Diversion of bank canal on a permanent basis from Km. 35.95 to Km. 36.35 duly allowing margin to form a new permanent flood bank.

7. To retire the existing flood bank in the reach from Km. 31.230 to Km. 31.420. ఇవన్నీ ఆల్‌మోస్టు అబ్జర్వ్ చేశామని చెప్పి తమకు మనవి చేస్తున్నాను. ఎక్స్‌పర్ట్సు కమిటీ సాండ్ రిమూవల్ అనే మాట చెప్పలేదు. మీరు గోపాలపురం స్లిప్ సాండ్ స్టోన్ ఏదో రిమూవ్ చేయమన్నారని చెప్పారు. That has not been suggested.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- దొంగరావుపాలెం దగ్గర స్లిప్ అవుతూ పోయింది బండ్. What is the cause of slipping at Dongaraopalem? Has it been the phenomina all along the Godavari Bank? Has it been examined?

Sri K. Prabhakara Rao:- As I have already stated, one of the causes for such slipping is, the nature of the soil is plastic in nature, it slips. It is a geographical phenomina.

శ్రీ కె. సుబ్బారాయుడు:- నర్సాపురం నుండి వేములదీవి పోయే బండ్ దర్బరేవు దగ్గర కేవలం 200, 300 మీటర్స్ చాలా వీక్‌గా ఉంది. ఒక సైడ్ పంట కాలవ, ఒక సైడ్ గోదావరి ఉంది కాబట్టి, ఆ 200 మీటర్స్ తక్షణమే స్ట్రెంగ్తెన్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె. ప్రభాకరరావు:- గౌరవసభ్యుల సలహా తప్పకుండా పరిశీలన చేస్తాము.

## B.Ed. COLLEGES IN NIZAMABAD, ADILABAD, KAREEMNAGAR AND MEDAK DISTRICTS

26-

*7740-Q.- Sarvasri M. Venkateswara Rao (Ditchpalli), S. Venugopalachari (Nirmal), K.Sai Reddy (Huzurabad), M.Narasaiah (Mydaram), N. Ramkishan Rao (Choppadandi), M. Damodar Reddy (Kamalapur) and K. Chandrasekhar Rao (Siddipet):- Will the Minister for Primary and Secondary Education be pleased to state:

(a) whether it is a fact that there are no B.Ed. Colleges in Nizamabad, Adilabad, Kareemnagar and Medak Districts.

(b) the number of applications received for establishing colleges in the said districts and the number of colleges permitted; and

(c) whether there is any proposal to open Government B.Ed. Colleges in the said districts?

Minister for Secondary Education (Dr. P.V. Ranga Rao):- (a) Yes, Sir.

(b)

| District | | Number of Applications |
|---|---|---|
| Nizamabad | .. | 6 |
| Adilabad | .. | 2 |
| Medak | .. | 4 |
| Kareemnagar | .. | 9 |
| | Total: | 21 |

But no college was permitted so far.

(c) No, Sir.

శ్రీ కె. గంగాధర్ (భాన్సువాడ) :– నిజామాబాదులో ప్రభుత్వపరంగా బి.ఇడి. కళాశాలలు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా? ఉంటే ఎప్పుడు ప్రారంభిస్తారు? లేకపోతే ప్రైవేటువారు దరఖాస్తులు పెట్టుకున్న ఆరుగురిలో ఎవరికైనా ఇస్తారా? ప్రభుత్వం ద్వారా ఇస్తారా, లేక ప్రైవేటు వారు పెట్టడానికి ప్రభుత్వం ద్వారా అనుమతిస్తారా?

డా. పి.వి. రంగారావు:– మొదటి దానికి అలాంటి ప్రతిపాదన లేదు. రెండవ దానికి అలాంటి ఆలోచన కూడా లేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) :– ఈ ప్రైవేటువారు గాని, ప్రభుత్వం గాని బి.ఇడి కాలేజీలకు మెరిట్ ప్రకారంగా సీట్స్ వస్తున్నాయి కాబట్టి ఇప్పుడు ప్రైవేటు, ప్రభుత్వం అనే తేడా లేదు. కాబట్టి, రాష్ట్రములో ప్రైవేటువి గాని, ప్రభుత్వ పరంగా గాని ఎన్ని బి.ఇడి కళాశాలలు ఉన్నాయి? ఎన్ని జిల్లాలలో లేవు. లేని జిల్లాలలో పెట్టడానికి మీరు తీసుకోబోయే చర్యలు ఏమిటి? ఐదర్ ప్రైవేటు ఆర్ గవర్నమెంటు. ఎందుకంటే ప్రైవేటు అంటే మేనేజ్‌మెంటు కోటా లేదు కాబట్టి ప్రైవేటు పెట్టినా ప్రభుత్వం పెట్టినట్లే లెక్క. ప్రైవేటు కాని, ప్రభుత్వానివి కాని లేనటువంటి జిల్లాలు ఎన్ని? ఎన్ని సంవత్సరాలలో ఆ జిల్లాలలో బి.ఇడి కాలేజీలు పెడతారు?

డా. పి.వి. రంగారావు:– బి.ఇడి. కళాశాలలు రాష్ట్రములో 49 ఉన్నాయి. ఆంధ్రలో 19, తెలంగాణాలో 19, రాయలసీమలో 11 ఉన్నాయి. దాదాపు అన్ని జిల్లాలలో డైట్స్ ఉన్నాయి, బి.ఇడి కాలేజీలు ఉన్నాయి. అయితే ఉస్మానియా విశ్వవిద్యాలయములో 2 కళాశాలలు, గవర్నమెంటువి 7 కళాశాలలు, ఎయిడెడ్ 8 కళాశాలలు, అన్ఎయిడెడ్ 30 కళాశాలలు – మొత్తం 49 బి.ఇడి కళాశాలలు ఉన్నాయి. అయితే మొత్తం విద్యార్థుల
8.50 యొక్క ఇంటేక్ – The intake in these 7 Government Colleges, 8 aided
ఉ. colleges and 30 unaided colleges is 7,800 students. కొత్తగా కళాశాలలు పెట్టవద్దని మంత్రివర్గం నిర్ణయించింది. ఆగస్టు 6, 1990న 714వ కేబినెట్ మీటింగ్‌లో కొత్త బి.ఇడి. కళాశాలల్ని ఏర్పాటు చేయవద్దని నిర్ణయించడం జరిగింది. దానికి కారణం 31-5-1992 నాటికి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజీలలో 46,997 మంది బి.ఇడి. అభ్యర్థులు నిరుద్యోగులుగా నమోదై ఉన్నారు. ఇలా ఎక్కువ మంది విద్యార్థులు ప్రొడ్యూసై నిరుద్యోగ సమస్య పెరుగుతుందన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అంతేకాక.....

మిస్టర్ స్పీకర్:– ఎర్రన్నాయుడుగారూ, మీరు వేసిన ప్రశ్నతో ప్రధాన ప్రశ్నకు సంబంధం లేదు.....

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– మంత్రిగారు సమాధానం చెప్పారు. మొత్తం కళాశాలలు ఎన్ని? అందులో మైనారిటీస్‌కు చెందిన కళాశాలలు ఎన్ని? మైనారిటీస్‌కు చెందని కళాశాలలు ఎన్ని? ఏ కళాశాలలో అయినా మేనేజ్‌మెంట్ కోటా అనేది ఉందా లేదా?

డా. పి.వి. రంగారావు:- శాజాన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, సెయింట్ అల్ఫానా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, సుల్తాన్ ఉల్‌ఉలూం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, అన్వర్ ఉలూం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, సెయింట్ మేరీ సెంటినరీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఫాతిమా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ - వీరు అప్లికేషన్స్ ఇచ్చారు. అందులో శాజాన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, అల్ఫంజా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ మరియు సుల్తాన్ ఉల్ ఉలూం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ మాత్రం పనిచేస్తున్నాయి.

## SHIFTING OF URDU TEACHERS TRAINING SECTION

27-

*7459(S)-Q.- Sri Mohd. Amanullah Khan (Chandrayangutta):- Will the Minister for Primary and Secondary Education be pleased to state:

(a) whether it is a fact that the Hon'ble Minister for Education has given an assurance in the House regarding the shifting of Urdu Teachers Training Section from DIET, Neredmet, Secunderabad to the premises of Government Junior College, Chanchalguda, Hyderabad;

(b) if so, why the School has not been shifted so far to the said premises; and

(c) when the Government are going to shift the said School?

Dr. P.V. Ranga Rao:- (a) Yes, Sir.

(b) The Urdu Medium parallel classes functioning at DIET Neredmet, have been shifted to Government Junior College, Chandhalguda, Hyderabad on 3.9.1992.

(c) Does not arise.

شری محمد امان اللہ خان :- اردو میڈیم ٹی ٹی آئی سیکشن کو آپ نے منتقل کر دیا ہے ۔ ..... ۔

شری پی وی رنگا راؤ :- امان اللہ خان صاحب آپ اردو میں بولیئے ۔

شری محمد امان اللہ خان :۔ چیف منسٹر کو سمجھنے کیلئے میں انگلش میں کہہ رہا تھا۔ صرف ان کو سمجھانے کیلئے میرا مطلب تھا۔ ہماری مسلسل نمائندگی کے بعد چنچل گوڑہ جونیر کالج میں ٹی ٹی آئی منتقل کیا گیا۔ اسمبلی میں بھی اس مسئلہ کو اس سے پہلے بھی اٹھایا گیا تھا۔ اسوقت منسٹر صاحب نے ہمیں تیقن دیا تھا کہ منتقل کر دیا جائیگا۔ منتقل تو کر دیا گیا لیکن اس اردو میڈیم ٹی ٹی آئی میں صرف تین ٹیچرس کام کر رہے ہیں۔ وہاں پر کوئی انچارج پرنسپل نہیں ہے۔ کوئی لیباریٹری نہیں ہے۔ کوئی لائبریری نہیں ہے۔ وہاں پر بچوں کو بیٹھنے کیلئے فرنیچر بھی نہیں ہے۔ اگر پرنسپل کی دستخط لینی ہے تو انہیں چنچل گوڑہ سے نیرڈمیٹ سکندرآباد جانا پڑتا ہے۔ آپ نے اس اردو میڈیم ٹی ٹی آئی سیکشن کو تو منتقل کر دیا ہے لیکن وہاں پر صرف تین ٹیچرس کام کر رہے ہیں۔ وہاں پر کسی قسم کی کوئی سہولت نہیں ہے۔ وہاں پر بچوں کیلئے لیباریٹری، لائبریری وغیرہ نہیں ہے اور بچے وہاں پر پریشان ہوتے ہیں۔ یہاں پر لڑکیاں بھی تعلیم حاصل کرنے کیلئے آتی ہیں۔

شری پی وی رنگاراؤ :۔ آپ کے پوچھنے کے بعد ہم نے اردو سیکشن کو شفٹ کر دیا ہے۔ وہاں پر کوئی انچارج پرنسپل نہیں ہوتا۔ آپ کے پوچھنے کے بعد آپکی تکلیف کو سمجھنے کے بعد ہم نے اس سیکشن کو شفٹ کر دیئے ہیں۔ وہاں پر سی آر پی پولیس کا کیمپ تھا۔ وہاں کے کمانڈنٹ پر کتنا دباؤ ڈالے ہیں ان سے کئی بار گذارش کرتے ہیں کہ یہاں سے آپ لوگ شفٹ کر دیں۔ چنچل گوڑہ جونیر کالج میں سی آر پی تقریباً تین سال، چار سال سے رہ رہی تھی۔ ان کو وہاں سے ہٹانے کیلئے کافی تکلیف ہوئی۔ پھر ان کو ہٹا کر اردو میڈیم سیکشن کو منتقل کر دیا گیا۔ آج وہ سیکشن وہاں پر کام کر رہا ہے۔ اس اردو سیکشن کیلئے علیحدہ کوئی پرنسپل نہیں ہوتا۔

مسٹر اسپیکر :۔ جماعتوں کو شفٹ کرنا چاہیئے۔

شری محمد امان اللہ خان :۔ اسپیکر صاحب آپ کے ذریعہ منسٹر صاحب کو مبارکباد دیتا ہوں۔ آپ نے اچھا کام کیا۔ آپ نے سی آر پی کو وہاں سے ہٹا دیا۔ اسکے لئے آپکو مبارکباد دیتا ہوں۔ لیکن وہاں پر ٹیچرس نہیں ہیں۔ وہاں پر کوئی انچارج پرنسپل نہیں ہے۔ لڑکوں کو پرنسپل کی دستخط لینے کیلئے یا سرٹیفیکیٹ حاصل کرنے کیلئے چنچل گوڑہ سے نیرڈمیٹ سکندرآباد جانا پڑتا ہے۔ اس اردو سیکشن کیلئے کوئی لیباریٹری ہے نہ کوئی لائبریری ہے۔

شری پی وی رنگاراؤ :۔ اپوزیشن لیڈر گورنمنٹ کو مبارکباد دے رہے ہیں یہ بڑی خوشی کی بات ہے پہلی بار اپوزیشن لیڈر نے شکریہ ادا کر رہے ہیں۔ جو بھی ٹیچرس کی خالی جائدادیں ہیں ضرور اس پر تقرر کریں گے۔ اس سیکشن کیلئے علیحدہ کوئی انچارج پرنسپل نہیں ہوتا۔ آپ کو جو بھی تکلیف ہے اسکو دور کرنے کی کوشش کریں گے۔

## సహాయం పొందుతున్న (ఎయిడెడ్) విద్యా సంస్థలలో ప్రవేశములు

28–

*7261– సర్వశ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్లు), జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి), జె. రత్నాకరరావు (బుగ్గారం):– ప్రాథమిక, సెకండరీ విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సెకండరీ మరియు కళాశాల స్థాయిలో ప్రభుత్వ సహాయం పొందుతున్న అనేక విద్యా సంస్థలు ప్రతిభపై సీట్లను కల్పించు నియమాలను పాటించని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ప్రస్తుతం ఎన్ని కళాశాలలు, ఉన్నత పాఠశాలలు సహాయాన్ని పొందుతున్నవి; 1991-1992లో ఎంత సహాయాన్ని అందించారు;

(ఇ) ప్రతిభపై సీట్లను యిచ్చుటకు సహాయం పొందే విద్యా సంస్థలపై ప్రభుత్వం వత్తిడి చేయునా?

డా॥ పి.వి. రంగారావు:- (అ) కాదండీ. అయితే, సెకండరీ పాఠశాలల్లో అడ్మిషన్లు ప్రతిభ ఆధారంగా చేయటం లేదు.

(ఆ)

| విద్యా సంస్థల రకం | సహాయం కొరకు అనుమతించిన వాటి సంఖ్య | 1991-92లో విడుదల చేసిన గ్రాంటు |
|---|---|---|
| | | రూ. కోట్లలో |
| ప్రయివేటు ఎయిడెడు సెకండరీ పాఠశాలలు | 684 | 58.30 |
| స్థానిక సంస్థలు (మున్సిపలు, జిల్లా ప్రజాపరిషత్తులు రెండు) | 4305 | 14.29<br>191.20 |
| ప్రైవేటు ఎయిడెడు జూనియరు కళాశాలలు | 192 | 16.46 |
| ప్రయివేటు ఎయిడెడు డిగ్రీ కళాశాలలు | 196 | 55.95 |

(ఇ) అవునండీ.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ప్రభుత్వం యీ విద్యా సంస్థలన్నీ బాగా 9.00 పనిచేయాలని విద్యార్థులకు ఉపయోగపడాలని ప్రభుత్వం గ్రాంటు యిన్ ఏడ్ ఇస్తున్నది. ఉ. ప్రభుత్వ గ్రాంటు ఇన్ ఏడ్ పొందుతున్న యీ కళాశాలలుగాని, ఇన్‌స్టిట్యూషన్స్‌గాని ప్రభుత్వ కళాశాలల్లో వున్న నిబంధనలు, అడ్మిషన్‌లు, రిజర్వేషన్లు, ఉద్యోగాలు యిచ్చినప్పుడు యివన్నీ పాటించడం లేదు. ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వులను కూడా కొన్ని

కళాశాలలు ఇంతకు ముందు పబ్లిక్ సర్వీసు కమీషన్, ఆంధ్రప్రదేశ్ కాలేజి సర్వీసు కమీషన్ యిచ్చిన ఉత్తర్వులను కూడా కొన్ని ప్రైవేటు యాజమాన్యం నెగ్లెక్టు చేసి ప్రభుత్వాన్ని ఖాతరు చేయడం లేదు. ప్రభుత్వం తాలూకు గైడ్‌లైన్సు పాటించకపోయి నట్టు మీ దృష్టికి వచ్చిందా? మీరు ఏమి చర్య తీసుకుంటున్నారు? ఇంతకు ముందు మీ దృష్టికి వచ్చిందా? గ్రాంటు యిన్ ఏడ్ అడ్మిట్ అయిన తరువాత ప్రభుత్వ ఇన్‌స్టిట్యూషన్స్ కింద లెక్క. మన నార్మ్సును పాటించాలి. అవి పాటించనప్పుడు ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందని మీ ద్వారా –.అడుగుతున్నాను.

డా. పి.వి. రంగారావు:– అధ్యక్షా, ప్రభుత్వం యొక్క ఆదేశాలనుగాని, ఆదేశిక సూత్రాలను గాని మేము జారీచేసినప్పుడు పాఠశాలగాని, కళాశాలగాని విద్యార్థుల ప్రవేశం విషయంలోగాని, ఉపాధ్యాయుల ఎంపికలోగాని ఎక్కడ అయినా అవకతవకలు జరుగుతూ ప్రభుత్వ దృష్టికి వస్తే వచ్చిన తక్షణమే తగిన చర్య ప్రభుత్వం తీసుకుంటుంది.

శ్రీ డి. శివరామరాజు:– అధ్యక్షా, ప్రైవేటు సెకండరీ పాఠశాలలు సహాయం కొరకు అనుమతించిన సంఖ్య 684 అన్నారు రాష్ట్రంలో. కాని, సహాయం పొందని అన్ ఏడెడ్ పాఠశాలలు ఎన్ని? ఏ కారణం చేత వాటికి ఏడ్ యివ్వడం లేదు. స్పెసిఫిక్‌గా చెప్పండి వాలు.

డా. పి.వి. రంగారావు:– అధ్యక్షా, 5 సంవత్సరాలు పాఠశాల పనిచేస్తే, దాని ఎలిజిబిలిటీని బట్టి గ్రాంటు యిన్ ఏడ్ యివ్వబడుతుంది. Those schools which have completed working for a period of five years, before 1985 according to the decision taken by the previous Government, are eligible to get grant-in-aid. ప్రతి సంవత్సరం కొన్ని వందల పాఠశాలలు ప్రభుత్వ అనుమతి కోసం వస్తాయి. వాటి లిస్టు – ఫిగర్సు నా దగ్గర లేదు; రాజుగారికి ఆ సమాచారం తరువాత అందచేస్తాను.

Mr. Speaker:- Question 81 postponed at the request of the Minister.

శ్రీ కె. రాములు (ఇబ్రహీంపట్నం):– అధ్యక్షా, ఐ.సి.బి. మొదటి సెట్టు కింద ఆరు ప్యాకేజీలను, రెండవ సెట్టు కింద రెండు ప్యాకేజీలను షెడ్యూలు ప్రకారం చేపట్టడం జరిగిందని గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పారు. వీటికి కేటాయించిన డబ్బు ఎంత? రెండవ ప్రశ్న – ప్రపంచ బ్యాంకు అనుమతి యివ్వకపోవడానికి గల కారణాలు ఏమిటి? శ్రీరామసాగర్ ప్రాజెక్టు రెండవ దశ ఎప్పటిలోగా ప్రారంభించి ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ కె. ప్రభాకరరావు:– అధ్యక్షా, ఫస్టు సెట్‌కు టోటల్ కాస్టు ఆఫ్‌ది వర్కు మనకు 48 కోట్ల రూపాయల పనులు ఎంట్రస్టు చేయడం జరిగింది. కాని కాంట్రాక్టర్సు చేసిన పని 16 కోట్ల 30 లక్షలు మాత్రమే. 1 నుండి 6 ప్యాకేజెస్ మాత్రమే చేయడం

జరిగింది. అలాగే బ్యాలెన్సు వర్కు చేయవలసి వున్నది. 32 కోట్ల 2 లక్షల రూపాయలు వున్నాయి. ఈ వర్కు ఎప్పుడు జరుగుతుంది అన్నారు. 7వ ప్యాకేజీకి సంబంధించి ఒక కాంట్రాక్టరు కోర్టుకు వెళ్ళారు. కోర్టు రిట్‌ను జూన్ నెలలో కొట్టి వేయడం జరిగింది. ఈ లోపల ప్రపంచ బ్యాంకు వారు కొన్ని కండీషన్స్ పెట్టారు. అవి ఏమిటంటే, మీ వాటి ఏవిధంగా మీరు సరిపెట్టగలుగుతారని మరియు కొన్ని కొన్ని టెక్నికల్ విషయాల గురించి అడిగారు. ఆ వివరాలన్నీ కూడా వారికి పంపించడం జరుగుతుంది. వారి దగ్గర నుంచి క్లియరెన్సు వచ్చిన తరువాత మిగతా వర్కును కూడా సమగ్రంగా టేకప్ చేయడం జరుగుతుంది.

## EXECUTION OF SRIRAMSAGAR PROJECT PHASE - I

87-

*7457-(X)-Q.- Sarvasri B. Venkateswara Rao, N. Raghava Reddy, K. Ramulu, K. Bojji (Bhadrachalam) and P. Ramaiah:- Will the Chief Minister be pleased to state:

(a) whether the World Bank funded works of Sreeramsagar Project - I Phase has been executed as per the schedule and if not, the reasons therefor;

(b) what steps have been taken by the Government to ensure the works as per the schedule; and

(c) what is the progress made to execute the II Phase of Sreeramsagar Project and when the Project is likely to be grounded?

Sri K. Prabhakara Rao:- (a) (i) Six packages under first set of I.C.B. packages and two packages under second set are taken up as per schedule.

(ii) Package No. W2-07 programmed under first set could not be taken up due to stay obtained from the Court by one of the Contractors.

(iii) The package No. W5-08 could not be grounded as there was no response to tender.

(iv) Now these two packages (i.e. W2-07 & W5-08) under new areas requiring clearence from the World Bank could not be taken up, as the Bank is not giving clearance to new areas until demonstration of availability of water for the new areas is shown.

(v) Seven L.C.B. packages for remodelling of distributory system upto Manair Dam scheduled to be taken up during 1992-93, is now to be taken up during 1993-94, due to abnormally high bids quoted by the lowest bidders for 3 out of 7 packages tendered, for which the Government have sought World Bank consent, for taking up these works under post qualification criteria. Bank's reply is awaited.

(b) In respect of first set of packages contractors were expelled, due to non-completion of works, as per scheduled programme. The balance works have to be taken up separately with new agencies, subject to clearance from the Bank. The Second set of packages are in progress.

(c) The works could not be taken up in Second Phase of Srirarsagar Project fro want of clearance by Government of India. Central Water Commission has recently finalised the hydrology and wanted the Project to be planned accordingly. Clearance on other aspects is being pursued. On receipt of overall clearance, the works on the project can be takenup.

9·10 శ్రీ పి· రామయ్య:– ఈ ప్రాజెక్టు బహుళ ప్రయోజనాలు కలిగిన ప్రాజెక్టు· ఇది
ని· ప్రభుత్వం గుర్తించింది· కానీ సమాధానం చూసినట్లయితే ఈ ప్రాజెక్టు త్వరలో పూర్తి కావాలనే శ్రద్ధ కానీ, లక్ష్యం కానీ ఏ మాత్రం ప్రభుత్వానికి వున్నట్లు కనిపించడం లేదు· ఎందుకంటే స్టే తెచ్చుకున్నారు· ఆ స్టే ఎప్పుడు తెచ్చుకున్నారు? ఎప్పుడు వెకేట్ చేయించగలరు? ఈ మధ్య కాలంలో ఏమి చర్యలు తీసుకున్నారు? ప్రపంచ బ్యాంక్ కొంత రుణ సహాయం చేస్తామన్న దానిని కూడా సకాలంలో సద్వినియోగం చేసుకోలేని దుర్దశలో ప్రభుత్వం వున్నది· మొదటి దశలో మిగిలిన పనులన్నీ పూర్తి చేయడానికి ఎంత మొత్తం కావలసి వున్నది? అందులో కొంత ఖర్చు చేశామని చెబుతున్నారు· మరి మిగతా డబ్బుతో మీరు అనుకున్న అంచనాల ప్రకారం ఆ పనులు పూర్తి అవుతాయా? పూర్తి కానప్పుడు మిగతా డబ్బును ఏ రూపంలో సమకూర్చుతారు? ఈ మొదటి దశ పనులు పూర్తి కావడానికి ఎంత కాలం పడుతుంది? రెండవ దశ మొత్తం సమగ్రమైన ఆమోదం పొందడానికి ఎంత కాలం పడుతుంది? తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ కె. ప్రభాకరరావు:– ప్రభుత్వం శ్రద్ధ వహించలేదనే మాట వాస్తవం కాదు. ఇది ఒక కంటిన్యూయస్ ప్రాసెస్. గతంలో కూడా ఎన్నో ప్రభుత్వాలు మారాయి. ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికి కూడా వాస్తవ పరిస్థితులు అందరికి తెలుసు. మనకు వున్న బడ్జెట్ రిసోర్సెస్ తక్కువ. బడ్జెట్ ఈజ్ ఎ ఓపన్ సీక్రెట్. ఏ పద్దులో కట్ చేసి ఈ పద్దులోకి తీసుకువచ్చి పెట్టాలో వారు సెలవిస్తే బాగుంటుంది. ఏ పరిస్థితులలోనూ మనం ఇగ్నోర్ చేస్తున్నామనే మాట వాస్తవం కాదు. తరువాత ఏదో స్టేకు వెళ్లి స్టే స్టెప్స్ తీసుకున్నామన్నారు. ఆయన రిట్ పిటీషన్ వేసి హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. రిట్ పిటీషన్ 1992వ సంవత్సరం జూన్ మాసంలో డిస్పోజ్ అయింది. డిస్పోజ్ అయిన తదుపరి మనం చెప్పే లోపలే డ్యూస్ పే చేయడం లేదని ప్రపంచ బ్యాంక్ ఆపు చేయడం జరిగింది. సమయానికి మన ముఖ్యమంత్రి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ప్రధానమంత్రి దృష్టికి తీసుకురావడంతో ప్రధానమంత్రిగారు ఇంటర్వీన్ అయి మొన్న డిసెంబర్ నెలలో దానిని పునరుద్ధరించడానికి ప్రపంచ బ్యాంక్ ఒప్పుకున్నది. ఒప్పుకున్న తరువాత మరల కొన్ని కండీషన్స్ పెట్టింది. మనకు వున్న వాటర్ రిసోర్సెస్ ఎంతని, ఎంతవరకు ఉపయోగిస్తున్నామని, ఆల్‌రడీ డెవలప్ అయిన ఆయకట్టుకు ఏ విధంగా నీరు సప్లయ్ చేయగలుగుతున్నామనే వివరాలన్నీ ప్రపంచ బ్యాంక్‌కు తెలియజేస్తే తప్ప ఫర్దర్ కోర్స్ ఆఫ లోన్ రిలీజ్ చేయడం జరగదని చెప్పిన మీదట ప్రపంచ బ్యాంక్‌కు మొత్తం సమాచారం పంపించడం జరిగింది. వారి దగ్గర నుంచి మరల గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే మిగతా వాటికి టెండర్స్ కాల్‌ఫర్ చేయడం, ఇక మిగతా వ్యవహారం అంతా టేకప్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య:– ప్రపంచ బ్యాంక్ కొన్ని మొత్తాలను రీ ఎంబర్స్ చేయడానికి నిరాకరించిందని చెప్పారు. దానికి కారణాలు ఏమిటి?

శ్రీ కె. ప్రభాకరరావు:– ఆ వర్క్‌కు వాళ్ళు తృప్తి చెందలేదు. సాధారణంగా 1992వ సంవత్సరం డిసెంబర్ నాటికి పనులన్నీ పూర్తి చేయవలసి వున్నది. కానీ కేవలం 30 శాతం పనులు మాత్రమే పూర్తి చేశారు. వారికి మొబిలైజేషన్ గ్రౌండ్స్ అని మనం ఇచ్చాము. వాళ్ళు స్పెషల్ టైప్ ఆఫ్ మిషన్స్ పెట్టాలి. వాళ్లకు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చాం. కానీ వాళ్ళు యావరేజ్ 30 శాతం కన్నా పని చేయలేదు. దానిపైన ప్రపంచ బ్యాంక్ వారు అసంతృప్తి వ్యక్తం చేసిన తరువాత మన రాష్ట్ర ప్రభుత్వం ఆ కంట్రాక్ట్స్ అన్నీ కాన్సిల్ చేయడం జరిగింది. అందుచేత మరల ఫర్దర్‌గా స్టెప్స్ తీసుకుని క్రొత్తగా కాంట్రాక్టర్స్‌ను పిలవడమో, ఏమి చేయాలనే సమయంలో ప్రపంచ బ్యాంక్ వారు మరల కొన్ని క్రొత్త కండీషన్స్‌ను కోట్ చేయడం జరిగింది. ఈ కండీషన్స్‌కు మీరు శాటిస్‌ఫై కాకపోతే మేము మీకు సహకారం చేయలేమని చెప్పడం జరిగింది. అందుచేత వారు అడిగిన ప్రశ్నలన్నిటికీ కూడ మనం సమాధానం పంపించడం జరిగింది. మొట్టమొదట ప్రపంచ బ్యాంక్ వారు మనకు అగ్రిమెంట్ ఇస్తామని ముందుకు వచ్చేసరికే 1988వ సంవత్సరం అయిపోయింది. దాదాపు మూడు సంవత్సరాలు గ్యాప్ వచ్చింది. మన ఒక్కరిదే ఆలస్యం కాదు. ప్రపంచ బ్యాంక్ వారిది కూడా కొంత వరకు ఆలస్యం వున్నది.

శ్రీ పి. రామయ్య:- ఎస్టిమేషన్ అంచనాలు కూడా మారుతాయి. మరి ఇప్పుడు ఆ ఎస్టిమేషన్‌కు వాళ్ళు అంగీకరించారా?

శ్రీ కె. ప్రభాకరరావు:- ఎస్టిమేషన్ అంచనాలు మారినప్పటికి కూడా వారు ఇస్తారు. ఎస్కలేషన్ వారు భరిస్తారు.

శ్రీ డి. శివరామరాజు:- కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించవలసి వున్నందున శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశ పనులను చేపట్టడం జరగలేదు అన్నారు. అన్ని విషయాలకు సమగ్ర ఆమోదం లభించిన పిదప ప్రాజెక్టుకు సంబంధించిన పనులన్నీ చేపట్టడానికి వీలవుతుందని సెలవిచ్చారు. ఎన్ని పనులకు ఆమోదం వచ్చిన తరువాత మొదలు పెట్టారు మహాశయా? మనం చేపట్టిన ప్రాజెక్టులన్నీ ఆమోదం పొందిన తరువాతనే మొదలుపెట్టి చేస్తున్నామా? చిత్తశుద్ధి గల జవాబు చెప్పాలి. ఒక దానికి డబ్బు లేదంటారు, మరొక దానికి ఆమోదం లేదంటారు. ఈ రెండు విధాలుగా జవాబు చెప్పి తప్పించుకోడానికి ప్రయత్నం చేయవద్దు. రెండవ దశ కూడా ఎప్పుడు మొదలుపెడతారు? ఆమోదం లేకుండా చాలా ప్రాజెక్టులు మొదలుపెట్టాము. కొనసాగుతున్నాయి. ఆమోదాలు రావు. ప్రభుత్వం ప్రయత్నం చేయదు. అసలు విషయం ఏమిటో తేల్చి చెప్పాలి.

శ్రీ కె. ప్రభాకరరావు:- మిస్టర్ రాజుగారు చిత్తశుద్ధి అని అన్నారు. అందు గురించే నిన్న రోశయ్యగారు ఒక మాట చెప్పారు. 'నువ్వు ఎదుటి వారిని చూపుడు వేలుతో చూపెట్టి, మూడు వేళ్ళు నీ వైపు చూపెట్టుకుని నువ్వు ఏమి చేశావు నాయనా' అని అన్నారు. అందుచేత ఆ మాటే విడమర్చి మరల అనడం లేదు. ఎందుకంటే వారు చాలా సంవత్సరాల నుంచి అసెంబ్లీ సభ్యులుగా వున్నారు. కాబట్టి విడమర్చి ఆ విషయం గురించి చెప్పదలచుకోలేదు. మేము ఏమి ప్రయత్నం చేస్తున్నామనేది చెప్పదలచుకోలేదు. కానీ వారు అడిగారు కాబట్టి వివరాలు చెబుతున్నాను. ఇప్పుడు ప్రాబ్లమ్స్ మన సైడ్ నుంచి కాదు. ప్రపంచ బ్యాంక్ వారు కండీషన్స్ ఇంపోజ్ చేశారు. మేము ప్రాబ్లమ్స్‌ను అర్థం చేసుకున్నాం. ప్రపంచ బ్యాంక్ వారు 1983వ సంవత్సరం జూన్ నెలలో – Letter from the World Bank threatening suspension of disbursement failing to furnishing of certain information for SRBC and SRSP works is received. In SRSP it required about likely frame work for diversion of water, revised water plans and revised project scope. On 4.8.1992 C.M's meeting with public representatives regarding the conversion from Wet to ID. ప్రపంచ బ్యాంక్ వారు అడిగిన కండీషన్స్ సాటిస్‌ఫై అవడం కోసం, On 4.8.92 C.M's meeting with public representatives. The A.P. Government addressed a letter to the Secretary, Ministry of Water Resources regarding SRSP about its willingness for conversion of Wet to ID in respect of 5,000 hectares in three years. తరువాత ప్రధానమంత్రిని మనం రిక్వస్ట్ చేయడం జరిగింది. The Prime Minister wrote a letter to the

President of the World Bank on November 12th. On December 16th, letter from the World Bank to continue their full support to the Delhi Office. ఢిల్లీ ఆఫీసు వారికి వెళ్ళి ఇంటిమేట్ చేయడం జరిగింది. అలాగే ప్రపంచ బ్యాంక్ వారు పెట్టిన కండీషన్స్ On December 30th the World Bank has laid down the following conditions. Technical studies is a pre-condition for future disbursement. SRSP finalising the system with conjective use. Demonstration of water savings. Re-finalising of command size. The Government of Andhra Pradesh on February 24th furnished the report to the World Bank. On March first and second discussion with the World Bank Officials. Discussions with the World Bank Officials at Delhi by the Government of Andhra Pradesh Officers awaiting response and visit of the World Bank Officials to Hyderabad.This is the chronological order of events that took place, Sir.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- అధ్యక్షా, మంత్రిగారు జవాబు చెబుతూ, 'The Package No. W5-08 could not be grounded as there was no response to tender' అని అన్నారు. రెస్పాన్స్ లేకపోవడానికి గల కారణాలు ఏమిటి?

శ్రీ కె. ప్రభాకరరావు:- కారణాలు ఏమిటో వారికి తెలుసు. రెస్పాన్స్ లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఎందుకు లేదు?

శ్రీ కె. ప్రభాకరరావు:- ఎందుకు లేదంటే నా దగ్గర సమాధానం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- శ్రీరాంసాగర్ ప్రాజక్టు మొదటి దశ మరియు రివైజ్డ్ ఫస్ట్ ఫేజ్ ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయడానికి సిద్ధంగా లేదనే సమాధానాన్ని త్రిప్పి, త్రిప్పి మంత్రిగారు సభ ముందు వుంచారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రపంచ బ్యాంక్‌తో అగ్రిమెంట్ ఎంటర్ అయినప్పుడు ఈ బడ్జెట్ విషయం అందరికీ తెలుసు. డబ్బులు లేవని మాట్లాడారు. ఇది వాస్తవ విరుద్ధం. ప్రపంచ బ్యాంక్‌తో ఎంటర్ అయినప్పుడు ఇంత డబ్బు ఖర్చు పెడతామని ఒప్పుకున్న మాట వాస్తవమేనా? నిర్దిష్ట సమయంలో ఈ ప్రాజెక్టు పూర్తి కావాలని ప్రపంచ బ్యాంక్‌తో ప్రభుత్వం అగ్రిమెంట్ అయిన విషయం వాస్తవమేనా? కేవలం ప్రతి సంవత్సరం చేయవలసిన ఎలకేషన్ చేయకపోవడం వలన ప్రభుత్వం కేటాయించిన డబ్బులు కేవలం జీత భత్యాలకే సరిపోతున్నవి. కాబట్టి ప్రాజెక్టు పూర్తి చేయడంలో విఫలం అయిన మాట వాస్తవమేనా? ప్రపంచ బ్యాంక్‌తో అగ్రిమెంట్‌లో చూపించినట్లు రాష్ట్రంలోని ఇతర

ప్రాజెక్టులకు కేటాయించిన డబ్బుకు భిన్నంగా ప్రభుత్వం కేటాయిస్తున్న మాట వాస్తవ మేనా?

1.20 శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, అగ్రిమెంట్ ప్రకారం 1996వ సంవత్సరం
ని. లోపల ఈ పనులు పూర్తి చేయవలసిన మాట వాస్తవం. బడ్జెట్ ఎలకేషన్ అంటే రిసోర్సెస్ అవేలబిలిటీని బట్టి అని నేను పదే, పదే చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రిసోర్సెస్ అవేలబిలిటీ అని ప్రపంచ బ్యాంక్ అగ్రిమెంట్‌లో ఇచ్చిందా?

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, విద్యాసాగరరావుగారు ఉద్రేకపడితే నేను ఏమీ చెప్పలేను. వున్న విషయం చెప్పాను. కంటిన్యూయస్ ప్రాసెస్ ఇది. ఇవాళ ఈ గవర్నమెంట్ వచ్చిందని కాదు. గతంలో 1985వ సంవత్సరం నుంచీ వారు కూడా శాసనసభ్యులుగా వున్నారు. ఆనాటి నుంచీ కంటిన్యూయస్‌గా జరుగుతున్నది. 1989వ సంవత్సరంలో జరిగింది. 1990-91వ సంవత్సరంలో జరిగింది. నేను ఒక్కరినే విమర్శ చేయాలని కాదు. వారు వున్నా, ఎవరు వున్నా కూడా అందరికీ ఒకే ప్రాబ్లమ్స్ వుంటాయి. ఎవ్వరయినా సరే ప్రయారిటీ ఫిక్సప్ చేసుకోవాలి. ఇప్పుడు ఏదయినా ఎమర్జన్సీ వచ్చి డబ్బులు అవసరం అయితే ఇంకో డిపార్ట్‌మెంట్ నుంచి తీసుకుని ఖర్చు పెడుతున్నాం. మరల ఏదో రీ ఎంబర్స్ మెంట్ చేసుకుని తంటాలు పడుతున్నాం. వారు చిత్తశుద్ధి లేదని విమర్శ చేసినంత మాత్రాన ప్రతిసారీ సమాధానం ఏమి చెప్పాలి? చిత్తశుద్ధి లేక కాదు.

(Interruptions)

Please hear me. I always stand for constructive criticism. I am never for distinctive criticism. Mr. Vidyasagara Rao, I have narrated the chronological events.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు నా రెస్క్యూకు రావాలి సర్. మంత్రిగారు ప్రశ్నను అర్థం చేసుకోలేకపోతున్నారు.

శ్రీ కె. ప్రభాకరరావు:- అర్థం చేసుకోలేకపోవడం కాదు. Sir, I am also on par with Vidyasagara Rao. I am also an advocate. I got my Degree much earlier than him. It is not a question of understanding Mr. Vidyasagara Rao. I have narrated the sequence of events.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారితో సవినయంగా మనవిచేస్తున్నాను. ఇద్దరము అడ్వకేట్స్‌ము అయినా కూడా ఒక అంశం మీద మేము రాజీ కాము. That is the tendency of an advocate. అడ్వకేట్స్‌గా కాక ప్రజా ప్రతినిధులుగా వాస్తవం

మాట్లాడుతున్నాం. ప్రపంచ బ్యాంక్‌తో అగ్రిమెంట్ అయినప్పుడు నిధులను అనుసరించి, మన ఆర్థిక అవసరాలను బట్టి కేటాయిస్తామని అగ్రిమెంట్ అవుతాము కానీ కంటిన్యుయస్ అగ్రిమెంట్ కాదు. ఇది స్పెసిఫిక్ అగ్రిమెంట్. లిమిటెడ్ పీరియడ్ అని స్పెసిఫిక్‌గా ప్రపంచ బ్యాంక్‌తో అగ్రిమెంట్ చేసుకుని ఈ పీరియడ్ లోపల డబ్బు ఖర్చు పెట్టినట్లయితే రీ ఎంబర్స్ చేస్తామన్న మంత్రిగారి సమాధానం మేము ఒప్పుకున్నాం. డబ్బులు లేవన్న సంగతి మనందరికీ తెలుసు. లిమిటెడ్ పీరియడ్ లోపు ప్రాజెక్టు పూర్తి చేసుకుందామని, అంత లోపున పూర్తి చేస్తే ఇంత డబ్బు రీ ఎంబర్స్ చేస్తామని కానీ, అవసరాలను బట్టి, రాష్ట్ర పరిస్థితులను బట్టి కేటాయిస్తామని అగ్రిమెంట్‌లో వున్నదా? ప్రాజెక్టులు సర్వ నాశనం చేస్తామనే వాస్తవ విరుద్ధం అయిన సమాధానం మంత్రిగారు చెబుతూ వుంటే ఇది జవాబు ఎలా అవుతుంది? నిర్దిష్టమైన సమయంలో పూర్తి చేస్తారా? చేయకపోతే దానికి గల కారణాలు ఏమిటి?

శ్రీ కె. ప్రభాకరరావు:– విద్యాసాగరరావుగారికి మనవిచేస్తున్నాను. క్రోనలాజికల్ 9.3. ఈవెంట్స్‌ను మనవిచేశాను. ఇది రాష్ట్ర ప్రభుత్వం ఫాల్ట్ కాదు. కాంట్రాక్టర్లకు ఓ. ఇచ్చాము. వారు చెయ్యవలసిన వర్క్‌లో కేవలం 30 శాతం మాత్రమే చేశారు. వాస్తవానికి 1992 నాటికి ప్రాజెక్టు పూర్తి కావాలి. 1992కు చేయవలసిన 6 ప్యాకేజీలను చెయ్య కుండా, 30 శాతం మాత్రమే చేశారు. దాంతో ప్రపంచ బ్యాంకు అసంతృప్తి చెందారు. దాంతో ఆ కాంట్రాక్టును రద్దు చేశాము. ఫర్దర్ స్టెప్స్ తీసుకునేలోగా ప్రపంచ బ్యాంకు స్ట్రింజెట్‌గా కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. వాటన్నిటికీ ఇప్పుడు సమాధానం ఇచ్చాము. ప్రస్తుతం ఇప్పుడు ఒక స్టేజీకి వచ్చింది. వర్క్స్ టేకప్ చేస్తాము. ప్రభుత్వానికి అశ్రద్ధ లేదు. ఇప్పుడున్న పరిస్థితులలో ప్రాజెక్టును 1996కు పూర్తి చేసే అవకాశం ఉంది. ప్రపంచ బ్యాంకు 3 సంవత్సరాలకు ఎక్స్‌టెండ్ చెయ్యడానికి అంగీకరిస్తుంది.

శ్రీ ఎం. నరసింహులు (ఆలేరు):– ప్రభుత్వము కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పనులు జరగలేదంటే అయిపోతుందా? కాంట్రాక్టర్లను పని చేసేట్లు చూసి, పూర్తి చేస్తే, ప్రభుత్వం తన విధిని నిర్వహించినట్లు అవుతుంది. మంత్రిగారు ఉన్నది ఉన్నట్లుగా చెబు తున్నారు. సంతోషమే. కానీ ఎవరి మీద బాధ్యత పెట్టాలి అన్నది కూడా ఆలోచించాలి. ప్యాకేజి నెం. 7కు ప్రపంచ బ్యాంకు, ప్రభుత్వమే టెండర్ పిలిచి, ఫైనలైజ్ చెయ్యమన్న . రూ. 66 లక్షలతో చెయ్యవలసిన పనికి టెండర్ పిలిచి ఆనాడు రిజెక్ట్ చేశారు. ఆ తరువాత మళ్లీ టెండర్ పిలిస్తే ఎస్టిమేటెడ్ కాస్ట్ రూ. 88 లక్షలు అయింది. దీనివల్ల ప్రభుత్వానికి ఎంత నష్టం వస్తుంది? ఎందుకు ఒకసారి రిజెక్ట్ చేశారు? రిజెక్ట్ చెయ్యడం వల్ల రూ. 88 లక్షలయింది. దీనిపైన ప్రభుత్వం ఆలోచించాలి.

శ్రీ కె. ప్రభాకరరావు:– ఆయన కోర్టుకు వెళ్లారు. హైకోర్టులో రిట్ ఫైల్ చేశారు.

శ్రీ ఎం. నరసింహులు:– ప్యాకేజి నెం. 7కు సంబంధించి ప్రపంచ బ్యాంకు ప్రభు త్వమే టెండర్ పిలవడానికి అనుమతించింది. మొదట రూ. 66 లక్షలకు పిలిచింది, రిజెక్ట్

చేసి, తరువాత తిరిగి టెండర్ పిలవడంవల్ల రూ.88 లక్షలు అయింది. ప్రజలసొమ్ము ఎందుకు ఈవిధంగా వృధా చెయ్యబడింది? మంత్రిగారు చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:- ప్యాకేజి నెం. 7 రు. 66 లక్షలకు ఎస్టిమేట్ అయింది. టెండర్ రు. 64 లక్షలు. దానిని రిజెక్ట్ చేశారు. ప్రపంచ బ్యాంకుకు పోతే డిపార్ట్‌మెంట్ తీసుకో వచ్చని వ్రాశారు. తిరిగి మళ్ళీ టెండర్ పిలిస్తే రు. 88 లక్షలయింది. ఒక్క సంవత్సరం లోనే 144 శాతం ఎక్కువయింది. దీనివల్ల ప్రభుత్వానికి నష్టం వచ్చినట్లు కాదా? మొదటే ఎందుకు ఒప్పుకోలేదు?

శ్రీ కె. ప్రభాకరరావు:- ఒరిజినల్ కాస్ట్ రు. 9 ల క్షలు, ప్రెజెంట్ ఎస్.ఎస్.ఆర్. ప్రకారం రు. 16లక్షలు అవుతుంది.

శ్రీ ఎం. నరసింహులు:- నేను అడిగింది. ప్రపంచ బ్యాంకు ప్రభుత్వానికి టెండర్ పిలిచేందుకు అనుమతిచ్చింది. అప్పుడున్న ఎస్టిమేషన్ ప్రకారం రు. 66 లక్షలు అయితే దానికి పిలిచింది రిజెక్ట్ చేశారు. తిరిగి టెండర్ పిలవడం వల్ల రు. 88 లక్షలు అయింది. దీనివల్ల, ప్రభుత్వ అనాలోచిత చర్యవల్ల ప్రజల సొమ్ము ఏవిధంగా దుర్వినియోగం అయిం దనేది తెలుస్తోంది.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, వారు లక్షలలో చెబుతున్నారు. కోర్స్ మీద ఉంటుంది. లక్షలంటే ఆ ఏరియా ఆయకట్ రోడ్స్‌కు కావచ్చు.

శ్రీ ఎం. నరసింహులు:- మొదట ఎస్టిమేటెడ్ కాస్ట్ కంటే రెండవసారి టెండర్ పిలవడంవల్ల ఎస్టిమేటెడ్ కాస్ట్ పెరిగిన మాట వాస్తవం అవునా, కాదా? ఒకసారి రిజెక్ట్ చేసి, తిరిగి పిలిచారా, లేదా?

శ్రీ కె. ప్రభాకరరావు:- అతను కోర్టుకు వెళ్ళారు. రిట్ ఫైల్ చేశారు. డిస్‌పోజల్ అయింది. రోడ్స్‌కు సంబంధించిన సమాచారం నా వద్ద లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నరసింహులుగారు అడిగింది, రోడ్స్‌కు సంబంధించి కాదు, ప్యాకేజిది.

శ్రీ ఎం. నరసింహులు:- నాకున్న సమాచారం ప్రకారం మొదట ప్రపంచ బ్యాంకు గవర్నమెంటునే టెండర్ పిలవమని చెప్పింది. ఆ ప్రకారంగా ఎస్టిమేటెడ్ కాస్ట్ కొంత మంది. అప్పుడు రిజెక్ట్ చేశారు. తిరిగి టెండర్ పిలవడం వల్ల కాస్ట్ మొదటి అంచనా కంటే పెరిగింది. దీనివల్ల ప్రభుత్వానికి నష్టం కాదా? ఎందుకు మొదటి టెండర్ రిజెక్ట్ చేశారు? ఎందుకు మళ్ళీ పిలిచారు?

శ్రీ కె. ప్రభాకరరావు:- సమాచారం నావద్ద లేదు. నేను వారికి సమాచారం అందిస్తాను.

## విద్యాసంస్థలకు సహాయము మానివేయుట

88-

*7259-సర్వశ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్), జి. ముకుందరెడ్డి(పెద్దపల్లి), జె. రత్నాకరరావు (బుగ్గారం):- ప్రాధమిక, సెకండరీ విద్యాశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విద్యను ప్రయివేటీకరించుటకు దోహదపడు విధముగా విద్యాసంస్థలకు సహాయమును మానివేయుటకై ఏదైనా ప్రతిపాదన కలదా;

(ఆ) ప్రభుత్వం ప్రాధమిక విద్యపై కంటే ఉన్నతవిద్యపై చాలా ఎక్కువ ఖర్చు చేస్తూ, నిరక్షరాస్యతను కొనసాగించుచూ, ఆద్యోగ నియామకమునకు విలుకాని పట్టభద్రులను తయారుచేయుచున్న విషయం కూడ వాస్తవమేనా?

(ఇ) అయినచో, తన కృషిని వృత్తి విద్యాపై కేంద్రీకరించి తక్కిన దానిని ప్రయివేటు కృషికి వదలివేయుటకు ప్రభుత్వం ప్రతిపాదించుచున్నదా?

డా. పి.వి. రంగారావు:- (అ) (ఆ) (ఇ) లేదండీ.

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవదశకు ఋణ సహాయాన్ని నిలిపివేయుట.

*7417-సర్వశ్రీ ఎ. నరేంద్ర (హిమయత్‌నగర్) బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) సిహెచ్. విద్యాసాగరరావు, టి. వెంకటేశ్వరరావు (మధిర) ఎన్. రాఘవరెడ్డి, పి. రామయ్య డి. రాజగోపాల్:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రపంచబ్యాంకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవదశకు తదుపరి ఋణసహాయాన్ని నిలిపివేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఇందుకు సంబంధించి ప్రపంచబ్యాంకు నుండి నిర్దిష్టమైన లేఖ ఏదైనా అందినదా?

ముఖ్యమంత్రి తరఫున (శ్రీ కె. ప్రభాకరరావు):- (అ) (ఆ):- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, 2వ దశను సహాయంకోసం ప్రపంచబ్యాంకుకు పంపలేదు. కాబట్టి, శ్రీరాం సాగర్ ప్రాజెక్టు, 2వ దశకు ఋణసహాయాన్ని నిలిపివేసే ప్రశ్నకు తావులేదు.

అయితే మనదేశంలోని ప్రపంచబ్యాంకు రెసిడెంటు మిషను నుంచి 18-6-1992 తేదీనాటి ఒక లేఖ అందింది. ఆంధ్రప్రదేశ్ రెండవ సాగునీటి ప్రాజెక్టులో శ్రీరాంసాగరు ప్రాజెక్టు 1వ దశ చేరింది. ఈ సాగునీటి ప్రాజెక్టు క్రింద ప్రాజెక్టు పనులకోసం

రిఇంబర్సుమెంటుకు క్లెయిములను సమర్పించరాదని రాష్ట్రప్రభుత్వాన్ని ప్రపంచబ్యాంకు ఆ లేఖలో కోరింది. అయితే, కేటాయింపు సూత్రాలు జలాలపంపిణా కోసం సహా సంబంధమైన న్యాయవిధానం, సవరించిన నీటినిల్వ, సహకరించిన ప్రాజెక్టు అవకాశం, డిజైను, నిర్మాణ కార్యక్రమం వంటి అంశాలపై శ్రీరాంసాగరు ప్రాజక్టు విషయంలో తీసుకున్న నిర్ణయాలు, చర్యలపై ప్రపంచబ్యాంకు సలహా ఇచ్చేంతవరకు ఈ క్లెయిములు చేయరాదని బ్యాంకు కోరింది. ప్రపంచబ్యాంకు ప్రస్తావించిన అంశాలను గురించి కొత్త ఢిల్లీ కేంద్ర ప్రభుత్వంలోని కేంద్ర జల వనరుల మంత్రిత్వ శాఖతోను, ప్రపంచబ్యాంకు అధికార్లతోను 11.12.1992 తేదీన జరిపిన సమావేశాలలో చర్చించడమయింది. పై చర్చల ఆధారంగా, ప్రస్తుతమున్న నీటి కేటాయింపుల క్రింద నీటి లభ్యత, ఈ ప్రాజెక్టు క్రింద పారుదల ప్రాంతాల పరిమితుల లోపల జలాల పంపిణీ విధానాన్ని పరిశీలించడంతో సహా ఆంధ్రప్రదేశ్ 2వ సాగునీటి ప్రాజెక్టును కొనసాగించడానికి తమ పూర్తి మద్దతును ప్రపంచబ్యాంకు 17.12.1992 తేదీనాటి తమ లేఖలో తెలియపరచింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మంత్రిగారు కొన్ని వివరాలు ఇచ్చారు. ప్రపంచబ్యాంకుతో జరిపిన చర్చల గురించి చెప్పారు. ఈ విషయాలు మంత్రిగారికి అర్థం అయి ఉంటాయి కానీ నాకు మాత్రం ఈ వివరణ అర్థంకాలేదు. మంత్రిగారికి ఒకటే మనవి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును రివైజ్ చేశారు. రెండవ దశలో కొంత భాగాన్ని రివైజ్ చేసి ఆ నీటిని వర్ధన్నపేట – వరంగల్ జిల్లానుండి ఆలేరు ప్రాంతానికి తీసుకుని వెళ్ళాలి. ఒకటవ ఫేజ్‌లో రెండవ ఫేజ్ కూడా అంతకు ముందు కలసి ఉండేది. రెండవ ఫేజ్ క్రింద, రివైజ్డ్ ఫస్ట్ ఫేజ్ గురించి కొంత కన్‌ఫ్యూజ్ ఉంది. ప్రపంచ బ్యాంకు సహాయంతో ఆలేరు వరకు ప్రయత్నం చేస్తున్నారు. అయితే నిధులు కేటాయించని కారణంగా ప్రపంచ బ్యాంకు అభ్యంతరం చెబుతున్నది. శ్రీరాంసాగర్ నీటిని నల్గొండ జిల్లాకు తీసుకువెళ్ళి, మూసీలో కలిపే ప్రతిపాదన ఉందా; ఉంటే ఏ ఫేజ్‌లో తీసుకుంటారు? దీని గురించి రాష్ట్ర ప్రభుత్వం ఏమయినా ఆలోచించిందా?

శ్రీ కె. ప్రభాకరరావు:– Sir, the Sriram Sagar Project Stage-II consists of the following components; i.e., Kakatiya Canal from 284 K.M. to 344 K.M. to irrigate an area of 4,90,000 acres with 36.80 TMC Second is Kadam Canal from 00 to 77 KM. to stabilise an ayacut of 27.50 i.e., 68,000 acres with 9.991 TMC. Third point is Saraswathi Canal. It will reach from 77 Km. to 144 Km. to irrigate an area of 32, i.e., 79,000 acres with 6.382 T.M.C. Sir, The Sriram Sagar Project Stage-II is with estimated cost of Rs.450 crores.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నా ప్రశ్న చాలా సింపుల్.

మిస్టర్ స్పీకర్:– వారిని పూర్తిచెయ్యనివ్వండి.

Sri Ch. Vidyasagar Rao:- Whether this Government is planning to take water to Nalgonda District or not?

Sri K. Prabhakara Rao:- Water can be taken to Musi during II stage.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- ఈ రోజుకి, ప్రభుత్వం వద్ద శ్రీరాంసాగర్ నీటిని నల్గొండజిల్లాకు తీసుకుపోయే ప్రతిపాదన ఉందా, లేదా?

శ్రీ కె· ప్రభాకరరావు:- సెకండ్ స్టేజికి రీకాస్ట్ ఎస్టిమేట్స్‌ను సెంట్రల్ వాటర్ కమిషన్‌కు పంపాము· ప్రస్తుతం ఉన్న దశ అది·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- కోఆపరేట్ చెయ్యండి· చెప్పనివ్వండి వారిని· కూర్చోండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- సమాధానం రాకపోతే ఎట్లా? సమాధానం ఇప్పించమంటే మీరు మమ్మల్ని దబాయించి, కూర్చోబెడితే ఎట్లా? సింపుల్ ప్రశ్న అడిగాము·

మిస్టర్ స్పీకర్:- ఇంకా వారు సమాధానం పూర్తి చెయ్యలేదు కదా?

శ్రీ కె· ప్రభాకరరావు:- సెకండ్ స్టేజిలో మూసీకి తీసుకోబోతున్నాము· రీకాస్ట్ ఎస్టిమేట్స్ సెంట్రల్ వాటర్ కమిషన్‌కు ఫర్నిష్ చేశాము· ప్రస్తుతం ఉన్న దశ ఇది·

**గుంటూరు ఇ·ఇ· (ఆర్· అండ్ బి·) పై ఎ·సి·బి· దాడి·**

70-

*8066-శ్రీ అంబటి రాంబాబు(రేపల్లె):- రోడ్లు, భవనముల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరులో, రోడ్లు, భవనములశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ జి·వి· రాఘవరెడ్డిపై వచ్చిన అవినీతి ఆరోపణల ఆధారంగా, ఎ·సి·బి· మరియు నిఘా అధికారులు అతని యింటిపై దాడిచేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అతనిపై విచారణ జరుగుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అతను కీలకస్థానంలో పనిచేస్తున్నందువలన విచారణ సక్రమంగా జరగదనే ఉద్దేశ్యంతో అతనిని గుంటూరు నుండి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన విషయం వాస్తవమేనా;

(శ్రీ జి·సి· దివాకరరెడ్డి) రోడ్లు, భవనాల శాఖామంత్రి:- (అ) లేదండీ·

(ఆ) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డివిజనల్ అక్కౌంట్స్ అధికారిపైన శాఖీయ విచారణకు ఉత్తరువు చేయడం జరిగింది·

(ఇ), (ఈ) ఆరోపణలను ఆధారంగా చేసుకొని ఆయనను బదిలీ చేయలేదు· అయితే, పరిపాలనాపరమైన కారణాలచేత ఆయన బదిలీ ఉత్తరువులను రద్దుచేయడమైంది·

شری جے سی دیواکر ریڈی: - پہلے آپ کو اس سال اتوار کے دن اسمبلی چلانے کیلئے مبارکباد پیش کرتا ہوں۔ اس اجلاس میں اس سوال کا جواب ایک میٹھی زبان میں دینے کیلئے آپ کی اجازت چاہتا ہوں۔

مسٹر اسپیکر: - آپ صدر الولن کہتے ہیں یا اور کچھ کہتے ہیں۔

شری جے سی دیواکر ریڈی: - (الف) نہیں صاحب، ایکزیکیٹو انجنیر اور ڈیویژنل اکونٹ آفیسر کے خلاف انکوائری کیلئے احکامات جاری کئے گئے ہیں۔ (سی اور ڈی) اس کا جواب ........

9·40 శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులకూ, మంత్రులకూ
ఉ· విచిత్రమైన కోరికలు కలుగుతున్నాయి· ఈ మంత్రిగారికి ఉర్దూలో మాట్లాడాలనే కోరిక కలిగింది· ఈ విధంగా వారు తీర్చుకున్నారు·

మిస్టర్ స్పీకర్:– ఉర్దూలో మాట్లాడడం సరదా వారికి· ఉర్దూను ప్రోత్సహించాలి·

శ్రీ కె· రోశయ్య:– కోరికలు పుట్టడం అన్నది ఒక వయస్సువరకు ఉంటాయి· అరవయ్యోపడి వరకు కాదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– కోరికలు రంగారావులో వుంటాయని నేననుకోను·

మిస్టర్ స్పీకర్:– మొత్తానికి ఈ రోజు సభలో కొంత హ్యూమర్ నడిపారు·

శ్రీ ఎ· రాంబాబు:– అధ్యక్షా, మంత్రిగారు ఉర్దూలో చెప్పారు· మాకు అర్థం కాలేదు· తెలుగులో చెప్పమనండి·

శ్రీ జె·సి·దివాకరరెడ్డి:– అధ్యక్షా, దీనికి మొదటి ప్రశ్నకు సమాధానం లేదండి· ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎకౌంట్స్ అధికారిపైన శాఖీయ విచారణకు ఉత్తర్వు చేయడం జరిగింది· అయితే వారిని ఆరోపణల ఆధారంగా బదిలీ చేయలేదు· కొన్ని పరిపాలనా పరమైన కారణాలచేత ట్రాన్స్‌ఫర్‌ను రద్దుచేయడం జరిగింది· యిక్కడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు, అకౌంట్స్ ఆఫీసరుకూ ఎంక్వైరీ వేయడం జరిగింది·

శ్రీ ఎ· రాంబాబు:– అధ్యక్షా, దీంట్లో డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ అన్నారు· అయితే ఈ ఎంక్వైరీ జరుగుతున్నప్పుడు కొన్ని ఆరోపణలమీద అతనిని ట్రాన్స్‌ఫరుచేయడం సమంజసమేనా? అలాచేస్తే డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీలో అన్యాయం జరిగే అవకాశం వుదా? అందుకని ఆ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును బదిలీ చేసే అవకాశం వుందా?

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు, డివిజినల్ అకౌంట్స్ అధికారికి మధ్య బేధాభిప్రాయాలు వచ్చినందువల్ల వారిని ట్రాన్స్‌ఫర్ చేశారు·

అంతేకాకుండా కొన్ని ఆరోపణలపైన ఇ.ఇ.గారు అక్కౌంట్స్ ఆఫీసరుపైనా ఎంక్వయిరీ చేశారు అందులో క్లియర్‌గా వ్రాతపూర్వకంగా వారి తప్పిదం చేసని ప్రభుత్వానికి రిపోర్టు చేశారు. అందువల్ల ఆ విషయంలో ట్రాన్స్‌ఫర్ జరగలేదు. అందరూ అతను వర్కు బాగా చేస్తాడని చెప్పారు. అందువల్ల యిది పూర్తిగా అడ్మినిస్ట్రేటివ్ మాటర్. కనుక అతని బదిలీని ఆపుచేయడం జరిగింది.

## ఆర్మూరు - నందిపేటల మధ్య రోడ్డును అభివృద్ధిపరచుట

141-

*7889-శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి (బాలకొండ):- రోడ్లు, భవనముల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆర్మూరు నుండి నందిపేట వరకు గల రోడ్డు, నిజామాబాద్, కరీంనగర్ లను మహారాష్ట్రతో కలుపు ప్రధానమైన అంతరాష్ట్ర రోడ్డు అను విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ముఖ్యమైన ఈ రోడ్డుపై వర్షాకాలంలో మోటారు వాహనములను నడుపుటకు వీలుకాదను విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ముఖ్యమైన ఈ అనుసంధాన రోడ్డును అభివృద్ధిపరచుటకు మరియు నిర్వహణకు తీసుకున్న చర్యలేవి?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- (అ) అవునండి.

(ఆ) ఆర్మూరు నుండి నందిపేట వరకు గల ఈ రోడ్డు మొత్తం పొడవు 29.5 కిలోమీటర్లు. అందులో 0/0 కిలోమీటర్ల నుండి 15/0 కిలోమీటర్ల వరకు గల రోడ్డు భాగాన్ని రోడ్లు, భవనాల శాఖ నియంత్రణ క్రిందకి తీసుకురావడమయింది. ఈ భాగం వర్షాకాలంలో కూడా వాహనాలు నడపడానికి అనువుగా వుంది. మిగిలిన రోడ్డు భాగం జిల్లాపరిషత్తు నియంత్రణ క్రింద ఉంది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

Sri K.R. Suresh Reddy:- Speaker, Sir, The Hon'ble Minister has agreed to the fact that this road is a major and important inter-state road. I am sure that the Hon'ble Minister also is aware of the fact that daily there are about 75 to 100 R.T.C. buses plying on this Road. From all sides, it is connected to National Highways and State High Ways. What I would like to know through you from The Hon'ble Minister is, what is the quantum of funds being spent on this road as on today and the remaining part of the balance road of 15 Kms. which is with the Zilla Praja Parishad. Proposals have been sent to the Government to take over this missing link. Is the Government considering to take over this missing link of 15 Kms. also?

Sri J.C. Divakara Reddy:- 0/0 to 2/2 B.T. road was done in 1991-92. 2/2 to 7/6 metalling of B.T. Surface dressing work is in progress. From 7/6 to 8/6 B.T. renewal is in progress. From 8/6 to 15/2 two layers of W.B.C. was done and

black topping also will be done in 1993-94 and as the Hon'ble Member says this is an important inter-state road. Definitely be will consider to take over this road, Sir.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు.

### NON-FUNCTIONING OF MOBILE LIBRARY, ELURU.

128-

3268-Q-Sri Mohd. Virasat Rasool Khan:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government Mobile Library, Eluru in West Godavari District which was serving 120 villages has not been functioning for the past four years, if so, the reasons therefor;

(b) whether it is also a fact that an amount of Rs.4.00 lakhs was spent during the last 4 years towards staff salaries without any work; and

(c) if so, the action taken so far to get the library functioned?

A-(a) Yes, Sir. It was not functioning due to major repairs required to the van attached to the Government Mobile Library, Eluru.

(b) Though the vehicle was under repairs and the post of van driver was vacant due to his retirement and ban on fresh recruitment for the last 4 years the existing staff attended to their duties regularly and catered to the Library Services of the people of surrounding villages of Eluru who visited the Library.

(c) The vehicle was repaired and Government Mobile Library, Eluru is functioning regularly with effect from 19.1.1991 i.e., from the date of appointment of a Driver for the Mobile van. It is now serving 120 villages in the District.

### INCLUSION OF CERTAIN COMMUNITIES IN S.T. LIST

129-

8121-Q-Sri M. Raghuma Reddy:- Will the Minister for Tribal Welfare be pleased to state:

(a) whether there is any proposal to include Balasanthu/ Bahurupi Communities in the list of Scheduled Tribes; and

(b) if so the action proposed to be taken in this regard?

A-(a) The issue relating to the inclusion of Balasanthu/ Bahurupi in the list of Scheduled Tribes has already been examined among others and this community has not been recommended to Government of India for inclusion in the list of Scheduled Tribes as it does not possess the criteria prescribed by Government of India.

(b) Does not arise.

**EXPENDITURE BY ROADS AND BUILDINGS DEPARTMENT TOWARDS CONGRESS PLENARY SESSION**

130-

6950(C)-Q-Sarvasri B. Venkateswara Rao, N. Raghava Reddy, P. Ramaiah and D. Rajagopal:- Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) the expenditure incurred by Roads and Buildings Department in connection with the Congress-I Plenary Sessions held at Tirupathi in April, 1992; and

(b) whether any payments were made by the organisers in this regard, if so the details thereof?

6950(C)-A-(a) No expenditure was incurred by Roads and Buildigns Department.

(b) No, Sir.

**TRAVELLORS BUNGALOW AT PODALAKURU**

131-

8125-Q-Sri N. Venkata Ratnam Naidu:- Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether any representation has been received from the Rapur M.L.A., to reconstruct the Travellors Bungalow belonging to the Roads and Buildings Department at Podalakuru; and

(b) if so, the action taken thereon?

A-(a) Yes, Sir.

(b) The proposal was not cleared by P and PAC during 1992-93. It is proposed to place the proposal before P and PAC during 1993-94 for consideration.

**GENERATOR TO E.S.I. HOSPITAL, KAGAZNAGAR**

132-

8155-Q-Sri P. Purushotham Rao:- Will the Minister for Labour, Employment and Housing be pleased to state:

(a) whether there is any proposal to provide a generator for the Employees State Insurance Hospital at Kagaznagar; and

(b) if so when?

A-(a) Yes, Sir.

(b) The estimates for sanction of two 50 KVA Diesel Generator sets were submitted to the Employees' State Insurance Corporation, New Delhi by Regional Director, Employees State Insurance Corporation, Hyderabad. But, the Employees' State Insurance Corporation, New Delhi has opined that Single Generator set of 62.5 KVA Diesel generator is enough for the bed strength of the hospital and requested to send the revised proposals. The Executive Engineer (R and B), Mancherial has sent the estimates for 63 KVA Diesel Generator set costing about Rs. 6.50 lakhs. The Regional Director Employees' State Insurance Corporation, Hyderabad has forwarded the estimate to Employees' State Insurance Corporation Headquarters, New Delhi on 9.9.1992 and the matter is being pursued by the Regional Director, Employees' State Insurance Corporation, Hyderabad.

**DEMOLITION OF BHULAXMI TEMPLE**

133-

6740-Q-Sri Baddam Bal Reddy:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that Bhulaxmi Temple near rambhadra Junior College in Himayatnagar Division was demolished on 15.2.1992; and

(b) if so, the reasons therefor?

A-(a) No, Sir.

(b) Does not arise.

**RAILWAY OVERBRIDGES AT KUKATPALLY AND KHAIRATABAD**

134-

7464(M)-Q-Sri M. Omkar:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is fact that two prestigious Railway over Bridges at Kukatpally and Khairatabad in Hyderabad City are looking very ugly with full of rags and corners covered with sand bins;

(b) if so, the Agency that is responsible for keeping them neat and tidy; and

(c) whether the Government issue suitable instructions to the concerned to keep the said bridges clean?

A-(a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise.

**INCREASE OF LAND TAX**

135-

7834-Q-Sarvasri Chikkala Ramchandra Rao, N. Chandrababu Naidu, S. Venkateswara Rao, M. V. Krishna Rao and G. Appala Suryanarayana:- Will the Minister for Revenue be pleased to state:

(a) whether there is any proposal to increase the land tax; and

(b) if so, the details thereof?

A-(a) No, Sir.
(b) Does not arise.

**FLOODS IN SOME DISTRICTS**

136-

7901-Q-Sri K.R. Suresh Reddy:- Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that some Districts are severely affected by floods in the month of November, 1992; and

(b) if so, the details of the flood relief operations taken up to rescue the people?

A-(a) Yes, Sir.

(b) In the flood affected districts the respective District Administrations took all precautionery measures tc rescue people from marooned villages by deploying vehicles, army boats and Helicopters. Medical and para medical teams were pressed into service with required medicines to prevent outbreak of epidemics in the flood affected Districts. Government has also sanctioned Rs. 531.54 lakhs for undertaking immediate repairs and restoration of public utilities damaged during the flood.

**FAILURE OF SINGLE PHASE TRANSFORMERS IN ADILABAD**

137-

7727-Q-Sri P. Purushothama Rao:-Will the Minister for Finance and Power be pleased to state:

(a) whether it is a fact that the single phase transformers are burntout immediately after they are installed in Adilabad District; and

(b) the steps taken to provide electricity through three phase transformers instead of single phase transformer?

A-(a) Out of 270 Single phase transformers installed in Adilabad District, sixty four have failed.

(b) It is not financially feasible to replace the Single Phase Transformers by Three Phase Transformers as it involves investment of an amount of Rs.2.5 Crores. It is also very difficult for the Agriculturists, who are beneficiaries of Integrated Tribal Development Agency and Community Irrigated Wells to replace their Single Phase Motors by Three Phase Motors. In addition, the benefit of changeover from Three Phase to single plhase contemplated earlier will be defeated.

## DRINKING WATER SCARCITY IN MADDIKERA

138-

7044-Q-Sri P. Sesha Reddy:- Will the Minister for Rural Development and Rural Water Supply be pleased to state:

(a) whether it is a fact that there is acute scarcity of drinking water in Maddikera, a major Panchayat of Pattikonda Taluq due to discontinuance of water supply from Cheepuram Scheme;

(b) whether there is any proposal to supply drinking water to the said village through a pipeline from the Bugga situated at a distance of 3 K.M. from Maddikera;

(c) whether any amount allotted for this Scheme; and

(d) the time by which it will be completed?

A-(a) Yes, Sir. There is acute scarcity of drinking water in Maddikera (Major Panchayat) in summer only due to discontinuity of water supply from Bapuram scheme.

(b) Yes, Sir. Government of India have approved a protected Water Supply Scheme to Maddikera Village at a cost of Rs.18.00 Lakhs. A borewell is proposed as source near Bugga.

(c) The Government of India have released 50% of the cost of the scheme.

(d) It is expected to be completed during 1993-94.

## P.W.S. SCHEME TO SALEMPALEM

139-

7616-Q-Sri Simhadri Satyanarayana Rao:- Will the Minister for Rural Development, Handlooms, Textiles and Sericulture be pleased to state:

(a) whether it is a fact that the scheme for supply of drinking water from Gaba to Salempalem and Venugopalapuram in Koduru Mandal in Krishna District was sanctioned and entrusted to a contractor long back;

(b) whether it is a fact that it was not yet completed so far; and

(c) if so, the steps taken to complete the same?

A-(a) Yes,Sir. A protected water supply scheme to Salempalem and hamlets for Rs.4.00 lakhs was sanctioned and the same was entrusted to Sri M. Maruthi Rao, Contractor, Avanigadda through agreement No. 4/90-91, dated 6.4.1990.

One M.P.W.S. Scheme to Venugopalapuram was sanctioned for Rs. 2.00 lakhs and the same was entrusted to Sri K. Krishna Murthy, Secretary, V.L.C., Salempalem.

The above two schemes are in execution by fixing a source (i.e., borewell) at Gaba Village and the water will be supplied to the above 2 schemes.

Ground water is available in Gaba Village for drinking purpose. There are private open wells and borewells in the village. No scheme is sanctioned to the village.

(b) Yes, Sir. Inter connections are to be given for the above two water supply schemes (Salempalem and Venugopalapuram).

(c) The works will be completed by March, 1993 and instructions have been issued to Superintending Engineer (Panchayati Raj) and Executive Engineer (Panchayati Raj) to stick up to the date of completion.

## P.W.S. SCHEME TO MANUGURU

140-

7687-Q-Sri Kunja Biksham:- Will the Minister for Rural Development and Rural Water Supply be pleased to state:

(b) whetehr the Government have sanction a Protected Water Supply scheme to Manuguru in Manuguru Mandal of Khammam District; and

A-(a) Yes, Sir. A comprehensive water supply scheme costing Rs.31.50 lakhs (i.e., P.W.S. Scheme of Manuguru estimated cost Rs.17 .50 Lakhs, Protected Water Supply Scheme at Bandarugudem estimated cost Rs.6.00 Lakhs and Protected Water Supply Scheme at Samithi Singaram with estimated cost Rs.8.00 lakhs) was sanctioned for Manuguru Mandal of Khammam District. The Protected Water Supply Schemes to Manuguru and Bandarugudem were sanctioned under Accelerated Rural Water Supply during the year 1989-90. The Protected Water Supply Scheme to Samithi Singaram was sanctioned under Accelerated Rural Water Supply (S.T.)during the year 1987-88.

(b) 4 Nos. 6½" borewells were drilled at Samithi Singaram but unsuccessful, one borewell at Manuguru and one at Bandarugudem were also drilled but are having less yield; as such an assumed source for the scheme could not be located; hence the delay in executing the scheme.

As an alternative, estimates were prepared for the above schemes presuming Singareni Collieries Company Limited. Manuguru will provide 4.00 Lakhs gallons of water to the comprehensive scheme of Manuguru.

The scheme will be taken up no sooner the Singareni Collieries authorities accord permission for drawing water from their source. The District Collector has been requested to contact Singareni Collieries Company authorities.

## LINING OF IRRIGATION CHANNEL IN EESGAM VILLAGE

141-

7747-Q-Sri P. Purushotham Rao:- Will the Minister for Rural Development and Rural Water supply be pleased to state:

(a) whetehr it is a fact that an amount of Rs.36.00 Lakhs has been sanctioned through District Rural Development Agency and S.C. Corporation for carrying out cement lining work of the channels of Upper Dam and Lower Dam at Eesgam Village of Kagaznagar Mandal;

(b) whether any complaints have been received about the irregularities committed by officers and contractors while carrying out these works; and

(c) if so, the action taken against the erring officials

A-(a) Yes, Sir. It is a fact than an amount of Rs.38.80 Lakhs was utilised for the work relating to lining of irrigation channel on the left and right sides of both Upper Dam and Lower Dam, Eesgam Village of Kagajnagar Mandal with the following pattern:

| | | (Rs. in lakhs) |
|---|---|---|
| (a) | 50% subsidy under IRDP from DRDA, Adilabad .. | 19-40 |
| (b) | 20% Margin money from S.C. Corporation. .. | 7.76 |
| (c) | 30% Bank Loan from Sri Saraswathi Grameena .. Bank, Kagajnagar. | 11.64 |
| | Total Rs. | 38.80 |

The work mentioned above has been completed.

(b) No complaints have been received. No contractors were involved in this work. The beneficiaries themselves carried out the entire work under technical guidance and supervision of the Engineers of Irrigation Department.

(c) Does not arise.

## DRINKING WATER SCARCITY IN CERTAIN VILLAGES IN NELLORE DISTRICT

142-

8091-Q-Sri N. Venkataratnam Naidu:- Will the Minister for Rural Development, Handlooms, Textiles and Sericulture be pleased to state:

(a) whether it is a fact that there is a scarcity of drinking water in the villages of Kolanukuduru, Kattuvapalli, Baddyvolu, Pallayapalem, Peedurupalem, Venkannapalem, Pedduru, Laxminarasapuram, Manubolu and Yachavaram of Manubolu Mandal in Nellore District;

(b) whether any representation has been received from the local Legislator to sanction a master scheme for supplying drinking water to all the said villages; and

(c) if so, the action taken thereon?

A-(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) A project contemplating a Comprehensive Protected Water Supply Scheme to cover all the villages has been prepared at an estimated cost of Rs.5.00 Crores. It will be posted to any bilaterial agency for funding, since funds position under Minimum Needs Programme and Accelerated Rural Water Supply is not satisfactory.

## P.W.S. SCHEMES IN RAPUR CONSTITUENCY

143-

8098-Q-Sri N. Venkataratnam Naidu:- Will the Minister forRural Development, Handlooms, Textiles and Sericulture be pleased to state:

(a) whether any representation has been received by the Chief Engineer from the local Legislator regarding the expansion of Protected Water Supply in the Villages of Podalakuru, Penchalakona, Sethumopuru, Mulumudi and Venkatachalam in Rapur Constituency of Nellore District; and

(b) if so, the action taken thereon?

A-(a) Yes, Sir. Representation have been received by Superintending Engineer (Panchayati Raj) Nellore.

(b) Estimates have been prepared to all the above schemes as follows:

| | | |
|---|---|---|
| Podalakuru | .. | Rs. 5.00 Lakhs |
| Penchalakona | .. | Rs. 0.35 Lakhs |
| Sethumopuru | .. | Rs. 2.00 Lakhs |
| Mulumudi | .. | Rs. 2.80 Lakhs |
| Venkatachalam | .. | Rs. 2.00 Lakhs |

Due to heavy workload and commitment under Minimum Needs Programme and Accelerated Rural Water Supply, the above schemes will be taken up, as and when funds position permits.

## ENHANCEMENT OF SPORTS ALLOWANCE TO STUDENTS PARTICIPATING IN SPORTS

144-

8122-Q-Smt. D. Nagavali:- Will the Minister for Tourism, Culture and Sports be pleased to state:

(a) whether it is a fact that the Government is paying Rs.12/- per day towards expenses to the students who participate in the Sports Competitions; and

(b) whether there is any proposal to enhance the said amount from Rs. 12/- to Rs. 20/- per day?

A-(a) Yes, Sir. The rates have been enhanced.

(b) Yes, Sir. D.A. rates have been enhanced with effect from 05.08.92.

Details: D.A. per day Rs.20/- For Women and Rural Coaching Camps.

D.A. per day Rs. 20/- for National Sports talent contest-State level meet.

D.A. per day Rs. 25/- Rural and Women Sports competitions at State level.

D.A. per day Rs. 30/- Rural Nationals Level.

D.A. per day Rs. 35/- Women Sports Nationals.

## సభా కార్యక్రమము.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు).

శ్రీ ఎస్.కె. రామకృష్ణారెడ్డి(పుంగనూరు):- అధ్యక్షా, నేను యిప్పుడు ప్రస్తావించే విషయం గ్రామీణాభివృద్ధిశాఖ, పట్టుపరిశ్రమల శాఖామంత్రిగారినుంచి సమాధానం కోరుతున్నాను. యిది రూరల్ డెవలప్‌మెంటుకు సంబంధించినది. ఈ పట్టు పరిశ్రమ రైతులు చిన్న, సన్నకారు రైతులు. వీరు పెద్ద భూస్వాములుకాదు. దిగువ వున్న, చిన్న సన్నకారు రైతులు చేసే వ్యవసాయం ఈ పట్టుపరిశ్రమ. ఈ రైతులకు గ్రామీణ అభివృద్ధికి కూడా ఆర్థిక సహాయం అందించడం జరుగుతూ వుంది. పట్టు మొక్కలు నాటడానికి, అలాగే రేరింగ్ షెడ్స్ వేయడానికి ఆర్థిక సహాయం చేయడం, సబ్సిడీ యివ్వడం అదే 12 వేల రూపాయలు యివ్వడం జరుగుతూ వుంది. వీరు ఉత్పత్తి చేసే పట్టు ధర పూర్తిగా పడిపోయింది.

ఛైర్మన్:- వారిని మాట్లాడనివ్వండి.

డా. పి.వి. రంగారావు:- అధ్యక్షా, ఆరోపణలు చేస్తే అభ్యంతర పెట్టాలి. కానీ నవ్వితే వ్యాఖ్యలు చేయడం ఎందుకు. దానికి అభ్యంతరం ఏమిటి. వారిని వ్యాఖ్య వేయ నీయండి.

శ్రీ ఎస్.కె. రామకృష్ణారెడ్డి:- అధ్యక్షా, ఈ పట్టు పండించే రైతుల పరిస్థితి చాలా విషాదకరంగా వుంది. ధరలు పడిపోయాయి. గత సంవత్సరం 220 రూపాయలు కేజి అమ్మితే యిప్పుడు 60, 70 రూపాయలకు కూడా అమ్ముడుపోవడం లేదు. దీనికి కారణం కేంద్రప్రభుత్వం తీసుకున్నటువంటి దిగుమతి చర్యలు, ఆర్థిక విధానమూను. యిప్పుడు మన దేశానికి పట్టు దిగుమతి చేసుకోవడం ఎందుకు? రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నప్పుడు, యిలా చేయడంతో మనం ఉత్పత్తి చేసే పట్టుకు మన రైతులకు గిట్టుబాటు ధర రాకుండా వుంది. వారు అష్టకష్టాలు పడవలసి వస్తున్నది. యిందుకు ప్రపంచ బ్యాంకు 120 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం పొందాం. అప్పు కూడా మనం వారికి చెల్లించాలి. ఓ వైపు సన్న, చిన్నకారు రైతులను దారిద్ర్యరేఖ నుంచిపైకి తేవాలని చూస్తూ ఈ విధంగా దిగుమతులు చేయడం న్యాయమా? ఈ మద్య విలాస

వస్తువుల్నైన, టి.వి.లు, ఫ్రిడ్జిలు కార్లు, వెండి, బంగారాలు కూడా దిగుమతి చేసు కుంటున్నారు.

ఛైర్మన్:- మీరు సమస్యను మెన్షన్ చేయండి.

శ్రీ ఎస్.కె. రామకృష్ణారెడ్డి:- అధ్యక్షా, ఈ దిగుమతుల వల్ల సన్న, చిన్నకారు రైతులు ప్రత్యేకంగా ఈ పట్టు పండించే రైతులు, ప్రత్యేకంగా చిత్తూరు, అనంతపూరు జిల్లాలలో నష్టపోతున్నారు. వారికి గిట్టుబాటు ధర రావడం లేదు. వారు అష్టకష్టాలు పడుతున్నారు. కనుక దిగుమతులను రద్దుచేసి స్థానిక రైతులకు సహాయ సహకారా లందించడానికి కేంద్రప్రభుత్వం కృషిచేయాలనీ, తద్వారా గ్రామీణాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను. అందుకు తగు చర్యలు చేపట్టాలి. శ్రీ దివాకరరెడ్డిగారు రైతు కుటుంబా లను ఆదుకుంటామని 14 సీట్ల కోసం బేరాలు పలికారు, మరి 14 వేల రైతుల కుటుంబా లను ఆదుకోవడానికి యిప్పుడు ఎటువంటి ప్రయత్నం చేయడం లేదు. ఈ శాఖను వారికి కేటాయించారు. ఈ శాఖ వారికి, రైతులకు జరుగుతున్న నష్టాన్ని వారు పూర్తిగా విస్మరించారు. అసలు ప్రభుత్వం వారి అభివృద్ధికి ఏమి చర్యలు తీసుకుంటున్నదని నేనడుగుతున్నాను. చిత్తూరు, అనంతపురం జిల్లాల రైతులు యిచ్చిన రిప్రజెంటేషన్లు నావద్ద ఉన్నాయి. నేను మీద్వారా పంపిస్తున్నాను. వారికి న్యాయం చేయండి.

9.50 ఉ. శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా, మీద్వారా గౌరవసభ్యులు మెమోరాండమ్ ఇచ్చారు. దానిని పరిశీలించి, తగు చర్య తీసుకొంటాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, హోంమంత్రిగారు సభలో లేరు. నేను చెప్పబోయేది వారికి సంబంధించిన విషయం. గౌరవమంత్రులు నోట్ చేసుకొంటారని, దానికి స్పందిస్తారన్న నమ్మకం రోజు రోజుకి పోతున్నది. కాబట్టి దయచేసి మీరే ఒక రూలింగ్ ఇవ్వవలసిందిగా కోరుకొంటున్నాను.

నిన్న విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి పరిషత్ కార్యకర్తలు లౌకికవాదం మీద ఒక సదస్సును నిర్వహించారు. ఆ సదస్సులో మా పార్టీ అధ్యక్షుడు వెంకయ్యనాయుడుగారు, పార్టీ ఉపాధ్యక్షులు పి.వి.చలపతిరావుగారు, విశాఖ పట్నం మహిళా అధ్యక్షురాలు అరుణజ్యోతి ఆమెతోబాటు ఇంకా ఇతర మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. అయితే దాదాపు 300 మంది గుండాలు, మిగతా కొంతమంది కుహనా లౌకికవాదులందరూ చేరి ఆసభను భగ్నంచేయడమే కాకుండా, 11 సంవత్సరాలపాటు లెజిస్లేటివ్ కౌన్సిల్లో సభ్యుడుగావున్న చలపతిరావుగారిని పోలీసుల సమక్షంలోనే దుండగులుకొట్టడం, కాలుతోతన్నడం, బయటకులాగడం చేసారు. అంతేకాకుండా మహిళా కార్యకర్తలను రేప్ చేస్తామని కూడ బెదిరించారు. అధ్యక్షా, నిన్న సమావేశం ఉంటే మొన్ననే అక్కడ ఒక పోలీసు వ్యాన్ కూడ పెట్టారు. అయినా ఉన్నతాధికారులు అక్కడ ఉండగానే వారు ఏమి చేయలేని పరిస్థితిలో ఉండిపోయారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. కాబట్టి మీద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమిటంటే, లౌకికవాదంపై వికటించిన కుహనా వాదుల యొక్క ఆలోచనలు, మరి లౌకిక వాదోన్మదాన్ని నిన్న విశాఖపట్టణంలో అందరం చూడడం జరిగింది. కాబట్టి ఈ దారుణ సంఘటనను అందరూ తీవ్రంగా ఖండించాలి. వెంటనే సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని మీద్వారా కోరుతున్నాను. ఈ దారుణానికి

పాల్పడిన వారందరినీ అరెస్టు చేయాలని మీద్వారా కోరుతున్నాను. సార్! పోలీసువారికి ఇన్‌ఫార్మ్‌చేసి యూనివర్సిటీలో సమావేశానికి హాజరవుతుంటే, అతని మీద విచక్షణరహితంగా దాడి చేయడం సమంజసమేనా?......

ఛైర్మన్:- మీరు కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు చెప్పండి సార్. మేము కూర్చుంటాము. I request the Hon'ble Chair to give a direction so that culprits could be punished. మీరు రూలింగు ఇవ్వండి సార్. సంబంధిత అధికారులను మీరు సస్పెండ్ చేయించండి, దారుణానికి పాల్పడిన వారిని అరెస్టు చేయించండి.

శ్రీ డి. శ్రీనివాస్:- గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రిగారికి పాస్ ఆన్ చేస్తాను అధ్యక్షా.

సిహెచ్. విద్యాసాగరరావు:- సార్...సార్...ఈరోజు మీరు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వండి.

ఛైర్మన్:- చూడండి విద్యాసాగరరావుగారూ మీరు జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తారు. మినిస్టర్ వారికి (హోంమినిస్టర్‌గారికి) తెలియచేస్తానని చెప్పారు. మీరు ఈ విషయానికి ప్రాధాన్యత ఉన్నదనుకొన్నప్పుడు వేరే ఫార్మ్‌లో రండి. చర్చించండి. జీరో అవర్‌లో మాత్రము మనం కంపెల్ చేయడం ఎంతవరకు సమంజసమో మీరు చెప్పండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్ ఒక ప్రధానమైన వ్యక్తి, ఒక ఎక్స్ లెజిస్లేటర్‌కు అన్యాయం జరిగింది కాబట్టి సభ ముగిసేలోపు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వండి.

ఛైర్మన్:- నారాయణరావుగారూ మీరు మాట్లాడండి. -

శ్రీ వి. నారాయణరావు:- అధ్యక్షా,....అధ్యక్షా,....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- యూనివర్సిటీల్లో జరిగే అత్యాచారాలను ఎవరు సార్ కాపాడేది?

ఛైర్మన్:- బాల్‌రెడ్డిగారూ మీరు కూర్చోండి. విద్యాసాగరరావుగారు మాట్లాడుతున్నారు... జీరో అవర్‌లో ఇద్దరు మాట్లాడుతారా? ఇదేనా సాంప్రదాయం? అన్ని ఫ్యాక్ట్స్ చెప్పారు. కూర్చోండి. నారాయణరావుగారు మాట్లాడండి.

శ్రీ వి. నారాయణరావు:- అధ్యక్షా,....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మేము కూర్చోం సార్. మాకు సమాధానం కావాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్ మీరొక స్టేట్‌మెంట్ ఇవ్వండి.

ఛైర్మన్:— మినిస్టర్‌గారు చెప్పారు· మీరు వేరే ఫార్మ్‌లో నోటీసు ఇవ్వండి· దాని మీద హోంమినిస్టరుగారు పరిశీలించడం జరుగుతుంది·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— హోంమినిస్టరును పిలవండి సార్·

ఛైర్మన్:— హోంమినిస్టరుగారిని ఎప్పుడంటే అప్పుడు పిలవడానికి ఆయనకు కూడ కార్యక్రమాలుంటాయి కదండీ· మీరు ఇది అడుగుతారని వారు ఎక్స్‌పెక్టు చేస్తారా?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:— సార్ మొన్న మదనపల్లి కాలేజీలో ఏ·బి·వి·పి·కి చెందిన ఒక నాయకుడిని కాల్చి చంపారు· మనమందరం పేపర్లో చూశాం· నిన్న విశాఖ పట్టణంలో జరిగింది· ఇవన్నీ ఒక పథకం ప్రకారం జరుగుతున్నాయి· ఈ రాష్ట్రంలో కేవలం ఒక ప్రతిపక్ష పార్టీని గాని, లేదా కుహనా లౌకిక వాదంపై బట్టబయలుగా మాట్లాడుతున్న వారిపై కాని దాడి జరుగుతున్నది· శ్రీనివాస్‌గారు నోట్ చేసుకొన్నారు సరే, కాని వెంటనే ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకొని సభకు తెలియచేయండి·

శ్రీ డి· శ్రీనివాస్:— గౌరవసభ్యులు చెప్పడం జరిగింది· ఈ ప్రభుత్వం మాత్రం ఏ పార్టీకి చెందిన వారైనా, ఏ సంఘటన అయినా వారిపై చర్య తీసుకోకతప్పదు· వారు ప్రాపర్ నోటీస్ క్రింద వస్తే మంత్రిగారు జవాబు ఇస్తారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:— అధ్యక్షా, మీరు తెప్పించుకోండి ·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— మదనపల్లిలో జరిగి 20 రోజులైంది· ఇంతవరకు ఏ చర్య తీసుకోలేదు· వారు చేసే పని ఏమిటి?

ఛైర్మన్:— రాజ్యాంగరీత్యా ఇప్పుడు ఇక్కడ ఏర్పడిన ప్రభుత్వాలు ఉన్నాయి· వారు చెప్పారు కదా మీరు నోటీస్ ఇవ్వండి· నా పరిధిలో నేను నా తరువాతి కార్యక్రమం తీసు కొంటాను· ఈ లోపల వారు చర్యలు తీసుకొంటామని వారు చెప్పారు కదా!

శ్రీ వి· నారాయణరావు(మునుగోడు):— అధ్యక్షా, నల్గొండ జిల్లాలోని అనేక గ్రామాలలో మంచినీటిలో అధికశాతం ఫ్లోరిన్ ఉండటం వల్ల, డీ–ఫ్లోరిడేషన్ చేసేందుకు గాను ప్రభుత్వం మూడు, నాలుగు సంవత్సరాల క్రిందట ప్రతి గ్రామంలోను రెండు, మూడు బోర్లను డీ–ఫ్లోరిడేషన్ చేసేందుకు గాను, ఒక్కొక్క దానికి 50 వేల రూ·ల ఖర్చు అయ్యే పరికరాలను తెచ్చి వేశారు కాని, వాటిని ఇంతవరకు బిగించలేదు· ముఖ్యంగా నా నియోజకవర్గమైన మునుగోడులో దాదాపు 160 గ్రామాలలో ఇటువంటి పరికరాలు తెచ్చి పెట్టారు· కాని, వాటిని బిగించనందున అవి తుప్పు పట్టి చెడిపోతున్నాయి· దానివల్ల కోట్లాది రూపాయల సామగ్రి పాడైపోతున్నది· మంచికార్యక్రమానికి వెచ్చించిన ధనం దుర్వినియోగం అవుతున్నది· కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు ఈ విషయాన్ని నోట్ చేసుకొని, వెంటనే సామగ్రిని బిగించే ఏర్పాట్లు చేసి, నీటిలో ఉన్న ఫ్లోరిన్ తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను·

Sri Mohd. Virasat Rasool Khan(Charminar):- Mr. Chairman, 10·00 Sir, The financial position of Andhra Pradesh Government is going from bad to worse. Number of Departments have stopped sanctioning work for want of funds. Employees working in various Government and semi-Government Departments are not receiving their salaries regularly and on time.

Employees, especially, working in the Municipal Corporation of Hyderabad are paid their salaries only after 12th or 15th of every month. Employees in Minority Finance Corporation are not getting their salaries before 20th. In Setwin the employees have not received their salaries for the last 2-3 months.

Apart from this two big festivals, namely, Ugadi and Ramzan Idd, fall in this month. Several employees have applied for Festival Advance. Till this day no employee has been sanctioned any festival loan. Particularly, the employees of Police Department are not able to get any loan, particularly this festival loan. Employees have asked for advance payment of salaries in view of the said two festivals. This may be considered favourably. Unfortunately, the Finance Minister (Sri Rosaiah) is not here. I request that some other Minister may pass on this request to him, so that the Government could pass immediate orders and release necessary funds.

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య (సిరిసిల్ల):- నేను అడిగే ప్రశ్న రెవెన్యూ శాఖకు సంబంధించింది· స్టాంపులు, రిజిస్ట్రేషను శాఖలో ఉన్నతాధికారి అయిన గోపాలరెడ్డిగారిని··

ఛైర్మన్:- ఇది ఇంతకుముందే సభలో ప్రస్తావనకు వచ్చింది·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య:- నేను వ్యక్తిగతంగా అడగటం లేదు· స్టాంపులు రిజిస్ట్రేషను ఇన్‌స్పెక్టరు జనరల్‌ను 1985వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో··

ఛైర్మన్:- ఇది పరిపాలనకు సంబంధించిన వ్యక్తిగత సమస్య· జీరో అవర్‌లో అత్యవసర ప్రాధాన్యత కలిగినవి ప్రస్తావించండి·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య:- 1985వ సంవత్సరంలో కొన్ని ఆరోపణల కారణంగా తెలుగుదేశం ప్రభుత్వం వారు ఆయనను ట్రాన్స్‌ఫర్ చేసి ఎంక్వయిరీ చేసిన మాట వాస్తవమేనా? తర్వాత కాంగ్రెసు పార్టీ వచ్చిన తర్వాత వారిని యథాస్థానానికి తిసుకువచ్చారు· దానికి కారణాలు ఏమిటి?

ఛైర్మన్:- మీరు అడిగేది ప్రశ్న రూపంలో వస్తే జవాబు వస్తుంది.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- మూడు సంవత్సరాల నుంచి నేను 750 ప్రశ్నలు వేస్తే ఒక్క ప్రశ్నకు కూడ జవాబు రాలేదు.

శ్రీ కె. రాములు:- ఇది రెవెన్యూ మినిస్టరుగారికి సంబంధించింది. రాష్ట్రంలో సర్వేయర్ల కొరతవల్ల సర్టిఫికెట్లు యిచ్చిన భూములకు సర్వే చేయలేక పొసెషను యివ్వలేని పరిస్థితి కలుగుతోంది. ఇదివరకు జీరో అవర్లో రెండుసార్లు మెన్షన్ చేశాను. అయినప్పటికీ సర్వేయర్ల కొలతలు చేయలేక లబ్ధిదారులకు పొసెషను యివ్వడం లేదు. నా నియోజకవర్గం ఇబ్రహీంపట్నంలో సర్టిఫికెట్లు యిచ్చారు. కాని భూములు మాత్రం పేదలకు యిప్పించలేదు. దయచేసి రెవెన్యూ మినిస్టరుగారు శ్రద్ధ వహించి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు యివ్వవలసిందిగా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం.రత్నబోస్(గన్నవరం):- క్లారిఫికేషను సార్. జీరో అవర్లో గౌరవసభ్యులు రకరకాల సమస్యలమీద అంశాలు సభ దృష్టికి తీసుకువచ్చి, ఆ సమస్యల పరిష్కారం కోసం అడుగుతారు. జవాబు చెప్పడానికి వారికి అప్పటికప్పుడు అవకాశం వుండదు. తర్వాత చెబుతామంటారు. మేము జీరో అవర్లో అడిగినదానికి స్పందించి సభ దృష్టికి తీసుకురాకపోతే సభ్యులకు రిటెన్‌గా యివ్వడం గతంలో సంప్రదాయం వుండేది. సభద్వారా సర్నైన సమాచారం తర్వాతి రోజున్నైనాగాని, లేక 3/4 రోజులలో గాని సభ్యులకు అందిస్తారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి. నరసింహారెడ్డి (జహీరాబాద్):- ఇది షుగర్ ఇంటస్ట్రీస్ మినిస్టరుగారికి సంబంధించింది. నా నియోజకవర్గంలో మధునగర్‌లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఉంది. ఫ్యాక్టరీ క్రష్‌చేసే కెపాసిటీ 2,500 టన్నుల చెరుకు. అయితే అది కంప్లీట్‌గా రిపేర్సులో వుండి, కనస్ట్రక్షను కాకపోయినందువల్ల 1000 టన్నులకు పడిపోయింది. చెరుకు వేరే ప్రాంతాలకు డ్రైవర్టు చేస్తుంటే పోలీసులు లాఠీ చార్జి చేశారు. అందువల్ల రైతులకు యిబ్బంది కలుగుతోంది. చెరుకును వేరే ప్రాంతాలలో కటింగు చేసి ఉపయోగపరిచే విధంగా సహకరించాలని మంత్రిగారిని కోరుతున్నాను. అధికారికంగా ఆర్డర్సు పాస్ చేయాలని షుగర్ మినిస్టరుగారిని ప్రార్థిస్తున్నాను. రైతులు 12 మాసాలుగా పండించిన పంట ఈ రోజు నీళ్ళు లేక ఎండిపోతోంది. బావులలో నీళ్ళు లేక రైతులు నష్టపోతున్నారు. రైతులను ఆదుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారిని, మంత్రి జానీగారిని మీద్వారా ప్రార్థిస్తున్నాను. దయచేసి జవాబు చెబుతారని ఆశిస్తున్నాను.

శ్రీ మహ్మద్ జానీ:- నోట్ చేసుకున్నాను. సంపూర్ణమైన విచారణ చేసి తగిన చర్య తీసుకుంటాం.

శ్రీ ఎం. రత్నబోస్:- రూలింగు యివ్వండి సార్. ఇన్ని రోజులలో యివ్వాలని రూలింగివ్వాలి.

ఛైర్మన్:- జీరో అవర్లో శాసనసభలో స్టేట్‌మెంట్స్ మీద సమాధానం యివ్వరు. అత్యవసరమైన ప్రాధాన్యత గల విషయాలను ప్రభుత్వ దృష్టికి తేవడానికే ఈ జీరో అవర్.

శ్రీ ఎం. రత్నబోస్:- ప్రభుత్వ స్పందన మాకు తెలియాలని అడుగుతున్నాం. వారు స్పందించింది మాకు తెలియకపోతే ఈ జీరో అవర్ ప్రాధాన్యత ఏమిటి? రెండు మూడు రోజుల తర్వాత వారం రోజుల్లోనో చెబుతామని వారు చెప్పాలి.

శ్రీ మహ్మద్ జానీ:- అధ్యక్షా, చాలా సంత్సరాల నుంచి మీరు, నేను కూడ ఈ సభలో వున్నాం. ప్రభుత్వ దృష్టికి జీరో అవర్లో తెచ్చిన దానికి యాక్షను తీసుకుంటామనే చెబుతాం. రిప్లై సభలో యిచ్చే సంప్రదాయం లేదు. తమరు నిర్ణయం తీసుకుని డైరెక్షను యిస్తే అది వేరు. ఇంతవరకు శాసనసభలో ఆ సాంప్రదాయం లేదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- పార్లమెంట్లో జీరో అవర్లో మెన్షన్ చేసిన విషయాల యొక్క సబ్జక్టు ఇంపార్టెన్సును బట్టి వారంరోజులలోనో లేకపోతే పది రోజుల లోనో జవాబు పంపే ఆనవాయితీ ఉంది. నేను ఇక్కడకు వచ్చి మూడు సంవత్సరాలు అయింది. ఇప్పటివరకు నేను జీరోఅవర్లో కనీసం 10 సార్లయినా రైజ్ చేశాను. ఒక్క రిప్లయి కూడా రాలేదు. దయచేసి రిప్లయి యిచ్చే కార్యక్రమాన్ని మంత్రులకు రూలింగ్ ద్వారా యిస్తే, కనీసం ప్రయివేట్గా ఇవ్వమనండి. ఈ పద్ధతి మంచిదని నా అభిప్రాయం. 10.1

శ్రీ డి. శ్రీనివాస్:- రఘుమారెడ్డిగారి సూచన చాలా బాగుంది. కానీ రూల్ ప్రకారం జీరో అవర్లో లేవదీయవలసిన అంశాలను రైజ్ చేయడం లేదు. అత్యధిక ప్రజాప్రాధాన్యం కలిగిన విషయాలు ఏమన్నా ఉంటే రైజ్ చేయాలని రూల్ ఉంది. on a matter of public importance which has occurred in the last 24 hours. అటువంటిది జరిగితే, దానిని ప్రభుత్వదృష్టికి తెస్తే బాగుంటుంది. 10 సంవత్సరాల నాడు జరిగిన విషయాలు తెస్తే ఎట్లా? ఎల్.ఏ.క్యు.లలో అడగాల్సిన ప్రశ్నలు జీరో అవర్లో అడిగితే ఎట్లా? ఇది ఎక్కడి సంప్రదాయం? సంప్రదాయం ప్రకారం అడిగితే బాగుంటుంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఈ రాష్ట్రంలో రు. 436 కోట్ల రూపాయలు మైనర్ ఇరిగేషన్ క్రింద ఖర్చుపెట్టాలని నిర్ణయించినట్లుగా మైనర్ ఇరిగేషన్ మంత్రి చెప్పారు. అయితే రిగ్వోనర్ ఒక కండిషన్ పెట్టి కూర్చున్నారు. వారు రావడం లేదు. మరి రైతులకు మార్చినెల లోపల ఖర్చు కావలసింది ఆగిపోయింది. ఐ.డి.సి. వాళ్ళు నామ్స్ లేకుండా కూర్చున్నారు కాబట్టి రైతులకు ఇబ్బంది జరుగుతోంది. ఐ.డి.సి. వాళ్ళను కన్విన్స్ చేసి తొందరగా బోర్లు మార్చినెల లోపల వేసి, ఆ డబ్బు ఖర్చుచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్):- అధ్యక్షా, నిన్నటిరోజున ఎడిషనల్ డైరెక్టర్ మీద కొన్ని ఆరోపణలు చేశాము. సమాధానం రాలేదు. కనీసం 304 నిబంధన ప్రకారం మేము నోటీసు ఇచ్చాము కాబట్టి దానినయినా చేశారో లేదో చెప్పవలసిన అవసరం ఉంది.

ఛైర్మన్:- ఇప్పుడు 304 గురించి ప్రస్తావించవలసిన సమయం కాదు.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- ఇంతపెద్ద కుంభకోణం జరిగితే, ఇన్నికోట్ల రూపాయలు వృధా అయితే....

ఛైర్మన్:- 304కు మెన్షన్ చేసినా సరే ఇది రికార్డుకు పోదు. దయచేసి అర్థం చేసుకోండి. ఇంకేదన్నా ఉంటే జీరో అవర్లో మెన్షన్ చేయండి. 304లో మీరు మెన్షన్ చేసినవి ఇప్పుడు ప్రస్తావించడం ఎంతవరకు సమంజసమో ఆలోచించండి.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- ఇది మేజర్ ఇరిగేషన్ శాఖకు సంబంధించింది. అడియస్ ప్రాజెక్టు ఇది ఇంటర్ స్టేట్ ప్రాజెక్టు. ఇది కర్నాటకలో ఉంది. ఈ కాలువ ఆలంపూర్, గద్వాలల మీదుగా మహబూబ్‌నగర్ జిల్లాకు 85, 700 ఎకరాలకు నీరు ఇవ్వాల్సి ఉంది. 1956 సంవత్సరంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. నీరు ఇవ్వడం జరిగింది. న్యాయంగా 15.9 టి.ఎం.సి. నీరు రావలసి ఉంటే 8 టి.ఎం.సి. కూడా వాటర్ రావడంలేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణం అయిన తరువాత సువేజ్ వెళ్ళకుండా ఉంచారు. దీనికి కె.సి. కెనాల్‌కు ఆల్‌రెడీ ఏర్పాటుచేసి ఈ రిక్విజిషన్ తుంగభద్ర ప్రాజెక్టు ద్వారానే కె.సి. కెనాల్ అడియస్‌కు రిక్విజిషన్ చేస్తూ ఉంది. దీని షట్టర్స్‌ను మూడు సంవత్సరాల క్రితం కొంతమంది దుండగులు, రాజకీయవేత్తలు పగులగొట్టడం జరిగింది. అందువలన నీరు కె.సి. కెనాల్లోకి వెళ్ళిపోతోంది. దాదాపు 85వేల ఎకరాలకు నీరు ఇవ్వాల్సిన ప్రాజెక్టు 30వేల ఎకరాలకు దిగజారిపోయింది. ఈ పరిస్థితిలో గత ప్రభుత్వంలో జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా ఒక లెజిస్లేచర్ కమిటీవేసి రాయలసీమ ఎమ్.ఎల్.ఏ.లను 5 మందిని, తెలంగాణా ప్రాంతానికి చెందిన ఎం.ఎల్.ఏ.లు 3ని వేస్తే, నేను, నర్సిరెడ్డిగారు, చిన్నారెడ్డిగారు మేము కూర్చొని డిస్కస్ చేశాము. గార్డెడ్ షట్టర్స్‌గా ఐరన్ షట్టర్స్ పెట్టాలని తీర్మానించాము. దానిని గవర్నమెంట్‌కు రాశాము. ఇంతవరకు దానిమీద ఎటువంటి చర్య తీసుకోలేదు. ఈ నీరు కె.సి.కెనాల్‌కు వెళ్ళిపోతున్నందున మహబూబ్‌నగర్ రైతాంగం చాలా నష్టపోతోంది. గద్వాల్, ఆలంపూర్ ప్రజలు నష్టపోతున్నారు. దీనివలన ప్రాంతీయ విభేదాలు ఏర్పడే పరిస్థితి వుంది. రాయలసీమ బిగ్‌బాస్‌ల ఆలోచనతో, దౌర్జన్యంతో, తెలంగాణా ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతుందనే ఫీలింగ్ ఏర్పడింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి గార్డెడ్ షట్టర్స్ వేయించవలసిన అవసరం ఎంతయినా ఉంది. వెంటనే ఈ చర్య తీసుకుంటారా లేదా? మినిస్టరుగారు చెప్పాలి.

ఛైర్మన్:- ఇది 304 నిబంధన క్రిందే వస్తుంది.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- కాదుసార్. జీరో అవర్లో ప్రస్తావించాను.

శ్రీ కె. ప్రభాకరరావు:- క్వశ్చన్‌గా కానీ, 304 క్రిందకు గానీ వస్తుంది.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- 304లో లేదు సార్ ఇది.

Chairman:- I am not allowing.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- 304 డా. రాజేశ్వరరావు ప్రారంభించారు. 304కు ముందు నేను ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ 304 క్రింద రైజ్ చేస్తున్నాను. దీంట్లో మరొక రూలింగ్ ఇవ్వాలని మనవి చేస్తున్నాను. పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటంటే, మనరాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి సక్రమంగా లేదు కాబట్టి వాళ్ళ లీడర్‌ను ఎన్నుకోలేకపోయారు

కాబట్టి A leader was selected from Delhi and he is the Chief Minister of Andhra Pradesh.

Sri K. Prabhakara Rao:- I would like to appeal to Mr.Vidyasagara Rao is that any person can be nominated and elected as Chief Minister. Within six months he has to get himself elected. That is there. Why do you go into criticism against the party?

Sri Ch. Vidyasagara Rao:- I am only telling the facts, Sir.

Chairman:- Leave it there.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- విజయభాస్కరరెడ్డిగారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తరువాత, మీకు ప్రజలు 5 సంవత్సరాల వరకు అవకాశం యిచ్చారు కాబట్టి వారి పరిపాలన సక్రమంగా జరగాలనే ఆశిస్తున్నాము.

Sri K. Lakshminarayana:- Is it zero hour, Sir?

Chairman:- It is not a zero hour. It is a point of order.

Sri Ch. Vidyasagara Rao:- Hon'ble Chairman has allowed me to raise this. If it is not correct, he may reject it. I have a right to say on my point of order.

(అంతరాయం)

ఛైర్మన్:- ముందు పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పండి. అది చెబితే తెలుస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కే వస్తున్నాను. కానిస్టిట్యూషన్‌లో ఆర్టికల్ 164 ప్రకారం గవర్నర్‌గారు ముఖ్యమంత్రిగారిని గాని, మంత్రులను కాని ప్రమాణ స్వీకారం చేయించినారు. అందులో ఆర్టికల్ 164 లో, sub-clause 3 'Before a Minister enters upon his office, the Governor shall administer the oath of office and secrecy according to the forms set out for the purpose in Third Schedule. సబ్ క్లాజ్ 4 లో కూడా A Minister who for any period of six consecutive months is not a member of the Legislature of the State shall at the expiration of that period cease to be a Minister. Anybody can become అన్నది మంత్రిగారు చెబుతున్నారు. నేను మీతో మనవిచేసేది, శాసనసభ సమావేశాలు నడుస్తున్నాయి. శాసనసభ లీడర్‌గా గౌరవనీయులు రోశయ్యగారు ఉన్నారు. ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు ఉన్నారు. శాసనసభ నడుస్తున్నప్పుడు, రాష్ట్రానికి

సంబంధించిన సమస్యలకు ముఖ్యమంత్రిగారు స్పందించవలసి ఉంటుంది. కాని ముఖ్యమంత్రిగారిని విప్ జారీచేసి ఢిల్లీలో...

(Interruptions)

I am coming to my Point of Order, Sir...

Chairman:- That will not come under this.

Sri Ch. Vidyasagara Rao:- I am reading from Kaul and Shakdhar. మీరు జస్ట్ వినండి. మీరు ఏద్కైనా నిర్ణయం తీసుకోండి. రూల్సు ప్రకారమే పోదాము. కాకపోతే మీరు చెప్పండి. నేను కూర్చుంటాను.

శ్రీ మహ్మద్ జానీ:- మనకు ఉన్న రూల్సులో ఏది అప్లికబుల్ అవుతుందో చెప్పమనండి. డిస్కషన్ పార్లమెంట్‌కు సంబంధించింది. The subject was discussed in Parliament also. You have no right at all to discuss in Assembly.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- 1963లో...

(అంతరాయం)

కౌల్ అండ్ షక్దర్ చదివి వినిపిస్తున్నాను.

Sri K. Prabhakara Rao:- Nothing shall go on record, Sir. అవర్ అయిపోయిన తరువాత, ఎజెండా ప్రకారం As per agenda you have to go for the next item.

(అంతరాయం)

ఛైర్మన్:- వారిని పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పనివ్వండి. నేను ఉన్నాను కదా.

Sri Ch.Vidyasagara Rao:- If the Hon'ble Minister is having any case,he can rebut my argument later. How can you say it should not go on record.సర్, ఈ విషయంలో, గౌరవనీయులు ముఖ్యమంత్రిగారిని పార్లమెంట్‌కు సమ్మన్ ఎందుకు చేసినారంటే వోటింగులో పాల్గొనడానికి. for that specific purpose he was called to Delhi. అధ్యక్షులవారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపవలసిన తీర్మానంలో ఓటింగు చాలా జాగ్రత్తగా చేయాల్సి ఉంటుంది. కాబట్టి అక్కడ పరిస్థితులు సక్రమంగా లేవు కాబట్టి వారిని ఆదుకోవడానికి వెళ్ళారు.

(అంతరాయం)

Sir, you may see Kaul and Shakdhar book on 'The practice and

procedure of Parliament. He quoted that the Speaker of the Lok Sabha in 1963, Mr. Hukumsingh had ruled that a Member of the House who is inducted as a Minister in a State, but continued to be an M.P. for six months, "if he come to the House he is not entitled to participate in the proceedings of the House or to vote. However, as a matter of propriety he should not attend the House on his holding the office of a Minister in a State. So this is very clear. This is a ruling given by the then Hon'ble Speaker Mr. Hukum Singh. అధ్యక్షా 1963 లో అప్పటి లోక్‌సభ స్పీకర్ ఇలా ఓటింగులో పాల్గొనడానికి వీలు లేదన్నారు· మార్చి 15, 1988లో ఇదే సమస్య వచ్చింది· అద్వానీగారు దీనిని పార్లమెంట్‌లో లేపారు· వెంకటార్రామన్‌గారు చెబుతూ, జాకీర్ హుస్సేన్‌గారు చెప్పిన రూలింగ్ ఉటంకిస్తూ, The Chairman, Mr. R. Venkat Raman, then simply read the ruling given by an earlier Chairman Zakir Hussain, it stated that till the Member become a Member of the Legislative Assembly, "Legally and constitutionally, his membership of this House will continue." He did observe that it seemd odd that a person functioning as a Minister in a State should be attending the Rajya Sabha and taking part in the proceedings. Mr. Venkat Raman's final comment was that he would like to leave it to 'The good sense of the Member" ఇది మార్చి 15, 1988లో ఇచ్చిన రూలింగు· అంతకు ముందు, 1963లో ఇచ్చిన రూలింగులో కూడా సభ్యులమీద బాధ్యత ఉన్నది· ఎందుకంటే, పార్లమెంట్ ప్రొసీజర్‌లో·····

(అంతరాయం)

మన హక్కుల గురించి చెబుతున్నాను· మన హక్కులు మనకు ఉన్నాయి· ఫెడరల్ వ్యవస్థలో మన హక్కులు మనం పరిరక్షించుకోవాలి· అక్కడ సమావేశం జరుగుతోంది కాబట్టి, ఎప్పుడైతే రెండు జడ్జిమెంట్లలో, 1988లో, 1963లో రెండుసార్లు సభ్యులమీద ఒదిలిపెట్టినప్పుడు గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు చెబితే సరిపోతుంది· He has to clear it to the entire nation.

ఛైర్మన్:- మీ సమయం అయిపోయింది· కూర్చోండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- ఇది నా రిక్వెస్ట్ సర్· నేను ఏదో వ్యక్తిగతంగా ఆపాదించాలని కాదు· రాజ్యాంగ పరంగా భారతదేశంలో ఈ అంశం వచ్చినప్పుడు 1963లో, 1988లో రెండుసార్లు అప్పటి లోక్‌సభ స్పీకర్లు రెండు రూలింగ్స్ ఇచ్చారు· ఆ వ్యక్తి మీదనే, ఆ సభ్యునిమీదనే ఒదిలిపెట్టేసారు· ఇది పార్లమెంటులో మళ్ళీ వచ్చింది· మనహక్కులు హరించేవిధంగా, ఇక్కడ శాసనసభ జరుగుతున్నప్పుడు, అక్కడ పార్లమెంట్‌లో వారు చర్చించడానికి వీలులేదు· కాబట్టి మన ముఖ్యమంత్రిగారే, ఇది క్లియర్ చేసేస్తే, మొత్తం భారతదేశంలో ఈ అంశం క్లియర్ అయిపోతుందని మీద్వారా ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవి చేసుకుంటున్నాను·

ముఖ్యమంత్రి (శ్రీ కె. విజయభాస్కర రెడ్డి):- అధ్యక్షా, ఆయనకు అనుభవం ఎక్కువఅయిందేమో గాని, అటువంటి వక్రమైన ఇంటర్‌ప్రిటేషన్స్ ఇచ్చుకుపోతే దానివల్ల ఏమీ ప్రయోజనం ఉండదు. ఎప్పుడో 1963లో ఇచ్చిన రూలింగు గురించి చెప్పారు. ఆ తరువాత జరిగిన రూలింగ్స్ ఆయనకు తెలియవు. మొన్న స్పీకర్‌గారు ఇచ్చిన రూలింగ్స్ కూడా తెలియవు. ఆయన ఏమన్నారు? పార్లమెంటులో ఉండగా, అతని విధి నిర్వహణలో అడ్డురానని అన్నారు. నేను అక్కడ ఉన్నప్పుడు. అంతకుముందు నాకంటేముందు ఓటు వేసినవారు లేరా? నేను ఓటు వేయలేదు అనుకోండి. మళ్లీ ఇంకేదో చెప్పారు. అది సీరియస్‌గా అన్నదేనని అనుకోను. నన్ను గౌరవించి మాట్లాడిన మాటలే. మీ నాయకుడు ఏమన్నారు నా గురించి....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను కూడా గౌరవిస్తాను., నేను మిమ్మల్ని గౌరవించను అనే సమస్యే లేదు. విజయభాస్కరరెడ్డిగారు రాష్ట్రానికి వచ్చారు. ఆయన చాలా పెద్దమనిషి. చక్కటి పరిపాలన ఇస్తారని మేము ఆశించాము. వుయ్ హోప్ గాట్ ఆల్ రెస్పెక్ట్ టు ది చీఫ్ మినిస్టర్.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- సీరియస్‌గా కాదు. నన్ను ఏదో ఒకవిధంగా అన్నారు కాని, అటువంటిది ఏమైనా స్పీకర్ నోటీసుకు పోతే, రూలింగు వారే ఇస్తారు. స్పీకరు రూలింగ్ ఇచ్చే లోపలే మనం చేయగలిగేది ఏముంది? నేను పార్లమెంటుకు వెళ్లిన మాట నిజమే. పార్లమెంటు సభ్యుడినే. నేను రిజైన్ చేసేదాకా పార్లమెంట్ సభ్యుడినే. నాకు వెళ్లే హక్కు ఉంది. పరిస్థితుల్ని బట్టి పార్టీ పరిస్థితులను బట్టి ఒక్కోసారి చేయాల్సి వస్తుంది. ఇంతకుముందు చేసినవారు నాకంటే ముందు చాలా మంది ఉన్నారు. మొన్న నేను ఓటింగ్ చేయలేదు. కాకపోతే, లోక్‌సభ స్పీకర్‌గారు దానిని చూస్తున్నారు. ఇంక మీరు దానిని గురించి దయచేసి చెప్పకండి.

Chiarman:- He is a Member of the Lok Sabha. That matter is pending before Lok Sabha. The matter is closed.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మాకు ఇస్తామని చెప్పి మళ్లీ ఎవరికో ఇస్తున్నారు;

ఛైర్మన్:- మీరు మాట్లాడేది రికార్డులలోకి పోదు. మీకు ఇదివరలో ఎన్నోసార్లు అవకాశం ఇచ్చామండి. మా నోరు నొక్కుతున్నారు అంటారు. మీరు ఎప్పుడు అడిగితే అప్పుడు యివ్వాలా? మీరు అడిగినప్పుడు ఇస్తే ఫెయిర్ మంచిది. లేకపోతే మంచిది కాదా? అటువంటి ఆరోపణలు చేయడం మంచిది కాదు.

**రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము. - వరంగల్ జిల్లా కాకతీయ కాల్వ డి.బి.ఎం. 40, డి.బి.ఎం. 48ల క్రింద సాగులోనికి తెచ్చు అదనపు ఆయకట్టును గూర్చి.**

శ్రీ టి. రాజేశ్వరరావు(వర్ధన్నపేట):- అధ్యక్షా, మన గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు నీటిపారుదల మీద వివరణ ఇస్తూ, ఈ సంవత్సరం కేటాయించిన

నిధులవల్ల రాష్ట్రంలో 1993–94లో సుమారుగా 34·71వేల హెక్టార్ల ఆయకట్టు కొత్తగా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పివారి వివరణాత్మకమైన నివేదికలో చెప్పడం జరిగింది· నేను గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను· ఇప్పుడు ఇచ్చే ఈ సూచనవల్ల ఈ రాష్ట్రంలో అదనంగా ఇంకొక 50వేల హెక్టార్లు అంటే, 1,25,000 ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉందనిచెప్పి, స్వయంగా ముఖ్యమంత్రిగారే ఈ విషయం గురించి తప్పకుండా పరిశీలించాలని వారితో మనవిచేస్తున్నాను· శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఫేజ్ వన్ విషయంలో కొన్నిపనులు అంతకుముందు పూర్తి చేసుకున్నాము· కొన్ని పనులు మనం ప్రపంచబ్యాంకు ద్వారా రుణం పొంది పూర్తి చేసుకుంటామని చెప్పడం జరిగింది· ఆ విధంగా ప్రపంచబ్యాంకు నిధులతో కొన్ని ప్యాకేజీలు రూపొందించుకున్నాము· ఆ ప్యాకేజీలలో మొదటి ప్యాకేజీ 1 నుంచి 7, ఆ తరువాత 8, మొత్తం 8 ప్యాకేజీలు ఫస్ట్ సెట్‌గాను, 9, 10 సెకండ్ సెట్‌గాను రూపొందించుకున్నాము· ఫస్ట్ సెట్ ఆఫ్ ప్యాకేజీల విషయమై, టెండర్లు కూడా అయిపోయాయి· ఏజెన్సీలకు కూడా అప్పగించడం జరిగింది· ఏజన్సీలకు అప్పగించిన తరువాత, ఏదైతే నియమాలు ఉన్నాయో, ఆ నియమాలమేరకు వారు చేయలేమని చెప్పి కాంట్రాక్టులో కేవలం 30 శాతం మాత్రమే వారు ఎచీవ్ చేయడం జరిగింది· ఇంకా 70 శాతం ఎచీఫ్ చేయకుండా అదేవిధంగా మిగిలిపోయాయి· ఇవి అన్నీ కూడా 1987, 88, 89లో జరిగాయి· అంతకుముందు వరంగల్లు జిల్లా మొత్తం ప్రధాన కాలువ పూర్తిగా 234 కి·మీ· ఉంటే, కి·మీ· 284 వరకు కూడా పూర్తిగా త్రవ్వకం పూర్తి అయిపోయింది· 1984–85 వరకు ఆ పనులు పూర్తయ్యాయి· 1985 నుంచి 1988 వరకు వరంగల్లు జిల్లాలో ఏరకమైన పనికూడా ప్రారంభించ బడలేదు· ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారికి మీద్వారా ఒక నోట్ కూడా సమర్పిస్తున్నాను· ముఖ్యమంత్రిగారికి మీద్వారా నోట్ సమర్పిస్తున్నాను· ప్రధానంగా వరంగల్‌లో సుమారుగా 10·
4 లక్షల ఎకరాల పైచిలుకు సాగుబడికి అవకాశం ఉన్నప్పటికీ కేవలం ఇప్పటివరకూ 15వేల ఉ·
ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చింది· దీనికి మంత్రిగారు ప్రపంచబ్యాంక్ ఇచ్చిన నిధులు వినియోగించడంలో కొంతవరకూ విఫలమయ్యారు· అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం చొరవ తీసుకోని కారణంగా ఇది చెప్పవచ్చు· ఎన్నో టెండర్స్ అయినప్పటికీ, కాంట్రాక్టర్స్ పని చేయనప్పటికీ దానిమీద సరయిన చర్య తీసుకోలేదు· అదేవిధంగా ప్యాకేజ్ నెంబర్ 7 ప్రధాన కాలువ పని పూర్తి అవడానికి అవసరమయిన చర్యలు తీసుకోని కారణాలవల్ల అది కోర్టులో పెండింగ్ ఉంది· ఒకటి, రెండూ సంత్సరాలు కాదు, 3 సంవత్సరాలు కోర్టులో పెండింగ్ ఉంది· ఇప్పటికి క్లియర్ అయింది· జూన్ 92లో క్లియర్ అయింది· అంటే సుమారు 10 నెలల క్రితం· ఇప్పటివరకూ దానిపై చర్యలు తీసుకోలేదు· ప్యాకేజ్ ఒకటి నుంచి ఆరులో ఏరకమయిన కాంట్రాక్టర్స్ అడ్వాన్స్ తీసుకున్నా దానిపై చర్య తీసుకోలేదు· అదేవిధంగా ప్యాకేజ్ నంబర్ 7 కోర్టులో ఉంది· ఇంతకాలంగా అసెంబ్లీలో ప్రస్తావించినా అది సబ్–జ్యుడిస్, దానిని ప్రస్తావించడానికి వీలులేదు· దానిగురించి నోరు మెదపడానికి వీలు లేదు· అన్నారు· అదేవిధంగా ప్యాకేజ్ నంబర్ 8 అక్కడ ఉండే కారణాలు గౌరవమంత్రిగారు ఇంతకు ముందు చెప్పిన కారణాలు తెలేదు అన్నారు· నేను మన మంత్రిగారి నాలెడ్జ్‌కి

తెస్తున్నారు. అక్కడ ఉన్న తీవ్రవాద సమస్యవల్ల అయితేనేమి, శాంతిభద్రతల సమస్యవల్ల అయితేనేమి, కాంట్రాక్టర్స్ ఎవరూ రాకుండా ఆ పని పెండింగ్‌లో పడిపోయింది. రెండు సెట్ల ప్యాకేజ్ 9ఏ, 10 ఉన్నాయి. అది ఏజెన్సీకి అప్పజెప్పడం జరిగింది. రెండు సంవత్సరాలు అయింది. ఆ పనులు గవర్నమెంట్ ఆదేశించిన మేరకు త్వరితగతిన పూర్తి అవుతోంది. ఈ రోజు వచ్చిన పరిస్థితి అంటే సుమారుగా 1,20,000 ఎకరాల సాగుకొరకు ఆ పని పూర్తయి ఫీల్డ్ ఛానల్ పని పూర్తి అయ్యాయి. ప్రధాన కాలువ పని పూర్తి అయింది. ఫీల్డ్ ఛానల్స్ పని పూర్తి అయింది. డిస్ట్రిబ్యూటరీస్ నంబర్ 40 అంటే డిస్ట్రిబ్యూటరీ బియాండ్ మానేరు నంబర్ 40 మరియు 48. ఇది వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట, మహబూబాబాద్, డోర్నకల్, నర్సంపేట ఈ నియోజకవర్గాలలో సుమారు 10 మండలాలలో ఒక 120 గ్రామాలలో 1,20,000 ఎకరాల భూమి సాగుకోసం మొత్తం అంతా ఫీల్డ్ ఛానల్స్ పూర్తి అయ్యాయి. చివరకు ప్రధానకాలువ త్రవ్వడానికి కానివ్వండి. ఉపకాలువ త్రవ్వడానికి కానివ్వండి. ఫీల్డ్ ఛానల్స్ త్రవ్వడానికి చివరకు సుమారుగా 120 కోట్ల రూపాయలు మనము వెచ్చించాము. రాష్ట్రప్రభుత్వం నిధులు అనుకోండి. ప్రపంచ బ్యాంక్ నిధులు అనుకోండి. ప్రధాన కాలువ పనులు పూర్తి అయ్యాయి. కానీ ఒక బాటిల్‌నెక్ ఏమంటే, ప్యాకేజ్ నెంబర్ 4 అది ప్రధాన కాలువలో మిగిలిపోయిన గ్యాప్స్ సూపర్ ప్యాకేజెస్. బ్రిడ్జెస్ కానివ్వండి. ఇవి కట్టనందువల్ల, అదేవిధంగా ప్యాకేజ్ నంబర్ 7 ఈ ప్రధాన కాలువ పని కూడా కోర్టులో ఇంతకాలం పెండింగ్‌లో ఉండి సంవత్సరం క్రితం క్లియర్ అయినా, ఇప్పటి వరకూ ఏ చర్యా తీసుకోనందున ప్రధాన కాలువల పనులన్నీ మిగిలిపోయాయి. కేవలం ఇంతవరకూ అంటే 4.75 వేల 820 స్క్వేర్ మీటర్స్ లైనింగ్ ఒకటి, అదేవిధంగా 5,72,000 ఈ రెండూ లైనింగ్స్ మినహాయిస్తే, మిగిలిన పనులు మొత్తం కేవలం 8, 9 కోట్ల రూపాయలతో అవుతుంది. మిగిలిన పని అక్కడక్కడా గ్యాప్స్ త్రవ్వడం అదే విధంగా లైనింగ్ అనేది ప్రధానంగా తీసుకున్నట్లయితే, మొత్తం పని కూడా వాయిదాపడే అవకాశం ఉంది. 1966కు ఈ పనులయొక్క ఫలితాన్ని పొందే అవకాశం ఉంటుంది. లైనింగ్ అనేది ప్రధానంగా తీసుకోవాలి. గోదావరి, కృష్ణా ఈ రెండు నదుల మధ్య ఉండే రిడ్జ్ డీప్‌కట్ ఉంది. సుమారుగా 100, 110 అడుగుల డీప్‌కట్ ఉంది అంటే మొత్తం రాకీ సాయిల్ ఉంది. కేవలం లైనింగ్ అనేది ప్రధాన అంశంగా గాక మిగిలిపోయిన గ్యాప్స్ త్రవ్వడం ఈ రెండు పనులు పూర్తిచేస్తే 8 కోట్ల రూపాయలతో పని పూర్తి అవ్వడం గాకుండా 1,20,000 ఎకరాలు సాగులోకి వస్తుంది అని చెబుతున్నాను. ప్రపంచ బ్యాంకు నీటి లభ్యం గురించి అడుగుతున్నారు. వాటర్ అవైలబిలిటీ గురించి ప్రపంచబ్యాంక్ కొన్ని డౌట్స్ ఎక్స్‌ప్రెస్ చేస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 200 టి.ఎం.సి. నీరు అవైలబిలిటీ ఉందని నిపుణుల అంచనా. సుమారుగా 16 లక్షల ఎకరాలకు శ్రీరాంసాగర్ ఫస్ట్ ఫేజ్ గానీ, రెండవ ఫేజ్ గానీ ఈ రెండు దశలూ పూర్తి అయితే 16 లక్షల ఎకరాలు సేద్యానికి వస్తే అప్పుడు 200 టి.ఎం.సి. నీరు వినియోగానికి వస్తుంది. ఇప్పుడు 6 లక్షల ఎకరాలు మాత్రం సేద్యానికి వచ్చింది. ఇప్పటివరకూ 85, 90 టి.ఎం.సి.ల నీరు వాడు కుంటున్నాము. ఇప్పటివరకూ మనం అక్కడి నీటిని పూర్తిగా వినియోగించుకోవడం లేదు.

నాకు ఏమని అనిపిస్తుందంటే, మనం వరల్డ్ బ్యాంక్‌ని ఇంప్రెస్ చేయడంలో ఫెయిల్ అవుతున్నామా? మనకు 200 టి.ఎం.సి. నీరు ఉపయోగానికి వచ్చినప్పుడు వచ్చే డౌట్స్ ఇప్పుడే వరల్డ్ బ్యాంక్ టీమ్‌కి ఎందుకు వస్తున్నది. 65, 70 టి.ఎం.సి. నీరు వాడాము. కాబట్టి రెండవ ఫేజ్ క్లియరెన్స్ రాలేదు. దీనిలో సుమారుగా 50 టి.ఎం.సి. నీరు పెండింగ్‌లో ఉంది. 150 టి.ఎం.సి. ఫస్ట్ ఫేజ్ కొరకు వుంది. 80 టి.ఎం.సి. నీరు మనం వాడుతున్నాము. ఇంకో 70, 80 టి.ఎం.సి. వాడుకోడానికి అవకాశం ఉంది. వినియోగించుకోవడం లేదు. కాబట్టి వరల్డ్ బ్యాంక్ ఈ విషయంలో అభ్యంతరం పెట్టె అవసరం లేదు. ఈ విషయం వరల్డ్ బ్యాంక్‌కి చెప్పాల్సిన అవసరం ఉంది. ఇది కోర్ట్‌లో పెండింగ్‌లో ఉంది. క్లియర్ అయ్యింది. తరువాత కాంట్రాక్టర్స్ పనిలేనివారిని టర్మినేట్ చేశారు. ఇదంతా సుమారుగా ఒక సంవత్సరం అయింది. పనిచేయని కాంట్రాక్టర్స్‌ని రద్దు చేయడ- - - కోర్ట్ క్లియరెన్స్ అయింది. గత సంవత్సరం ఈ ప్రభుత్వం కొత్త ప్యాకేజ్ రూపొందించడానికి ఏమీ చేయలేదు. ఎందుకంటే, వరల్డ్ బ్యాంక్ కొన్ని డౌట్స్ ఎక్స్‌ప్రెస్ చేస్తూ అడ్డుపడింది. అందుకని ఏ చర్య ఇప్పటివరకూ తీసుకోలేదని అంటున్నారు. 120 కోట్లు, 130 కోట్ల రూపాయలు వెచ్చించిన తరువాత మనం చేసిన పనులు వృథా కావలసినదేనా? ఒకవేళ రు. 8 కోట్లు, 9 కోట్ల రూపాయలు రాష్ట్ర బడ్జెట్ నుంచి రీఇంబర్స్ చేసి అక్కడ పనులు పూర్తిచేస్తే ప్రతి సంవత్సరం రు. 70 కోట్లు, 80 కోట్లు పంట పండేది. 1,20,000 ఎకరాల భూమి సాగులోకి వస్తే, ఎకరానికి అధమపక్షాన రు. 6,000, 7,000 పండే పంటను అంటే కనీసం మనం రు. 70, 80 కోట్లు పంట పోతోంది. దీనివల్ల ఎంత నష్టమో చూడండి. ప్రపంచబ్యాంక్‌కు దాదాపు 120కోట్ల రూపాయల వడ్డీ కట్టడమే కాకుండా ప్రతి సంవత్సరం We are losing by, Are we failing to impress the World Bank? ఇప్పుడే గౌరవనీయులు కె. ప్రభాకర రావుగారు 1996 వరకూ ఈ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేస్తామనివారు చెప్పడం జరిగింది. క్రింది పనులను వచ్చే సంవత్సరం జూన్‌లోగా పూర్తిచేసే అవకాశం ఉంది. 1994 మే వరకూ మొత్తం పనులు పూర్తిచేస్తామని, ప్యాకేజ్ నెం. 9, 10 లో ఉండే డిస్ట్రిబ్యూటరీస్ 40, 48లో ఉండే పనులన్నీ 1994 వరకూ పూర్తి చేస్తామని అన్నారు. అంతకుముందు ఉన్న పనులు 1996కి చేస్తామని అన్నారు. మొదలు ఉన్న పనులను పూర్తి చేయాలనే ఆలోచన లేనందువల్ల, దూరదృష్టి ప్రభుత్వానికి లేనందువల్ల క్రింది పనులన్నీ అంటే ఉపకాలువలన్నీ పూర్తయ్యాయి. ప్రధాన కాలువలు పెండింగ్‌లో ఉన్నాయి.

ప్రధాన కాల్వ పని పెండింగ్‌లో ఉన్నప్పుడు ఉపకాల్వలు పనిచేసి ప్రయోజనం ఏమిటి? 10.40
ఉపకాలువలను మూసివేయాలనేది నా అభిప్రాయం కాదు. ప్రధానకాల్వ యొక్క మిగిలి ఉ.
పోయిన పనులను చేయడానికి ప్రభుత్వం ఏ వైఖరిని అవలంభిస్తోంది? ప్రభుత్వ ఆలోచనా విధానం ఏమిటి? మరలా టెండర్స్‌ను రూపకల్పన చేయడం, ప్రపంచబ్యాంకుకు పంపడం, ప్రపంచబ్యాంక్ క్లియరెన్స్ కావలసి వుండడం, ఈ రకమైన ప్రొసీజర్ వుంటుంది. ప్రపంచబ్యాంక్ క్లియరెన్స్ వచ్చేదాకా ఈ పనులను చేపట్టడము అనే వైఖరి. ఆలోచన

ప్రభుత్వానికి వున్నట్లయితే, ఈ చేసిందంతా వృధా. కాబట్టి ఈ విషయంలో అవసరమైతే ప్రభుత్వంవారు ప్రతిపక్షాలను, అధికారులను సంప్రదించి, ప్రపంచబ్యాంక్ నిధులను తెప్పించడం, టెరమ్స్ అండ్ కండిషన్స్ కాకుండా, రాష్ట్రప్రభుత్వం ఈ పనులకు రూ.50 కోట్లయినా కేటాయించి, సత్వరమే చేయవలసిందిగా కోరుతున్నాను. అత్యవసర ప్రాతిపదిక మీద వెంటనే రూ.8 కోట్లు కేటాయించి, ఆ పనులను చేసినట్లయితే వరంగల్ జిల్లాలో లక్షా 20 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది.

భూసంస్కరణల సమస్య విషయంలో, గతంలో 25, 30 సంవత్సరాల క్రితం పేద హరిజన, గిరిజన, బలహీనవర్గాల వారికి పట్టాలు యిస్తే, వాటిని మరలా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న పక్షంలో నష్టపరిహారం యిచ్చేవారు. 1985 వరకు ప్రభుత్వంలో ఈ విధానం ఉంది. తదుపరి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వారికి ఎందుకు ఆలోచన వచ్చిందో కానీ ఆ విధానాన్ని మార్చివేయడం జరిగింది. హరిజన,. గిరిజనులకు పట్టా యిచ్చిన భూములను ప్రభుత్వం తీసుకుంటే అందుకు నష్టపరిహారం యివ్వవలసిన అవసరం లేదని జీవో యివ్వడం జరిగింది. ఆ జీవోను ఉపసంహరించవలసిన అవసరం ఉన్నది. 200, 300 ఎకరాల భూమిని హరిజన, గిరిజన, బలహీనవర్గాల వారినుండి తీసుకొని, నష్ట పరిహారం యివ్వకుండా, వారు అడ్డుపడడం వల్ల పనులు ఆపివేశారు. వారికి నష్ట పరిహారం యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఛైర్మన్:– మీరు యువకులు. అన్నీ తెలిసిన వారు. 304 నిబంధన క్రింద సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి. డిబేట్ మాట్లాడకూడదు. ముఖ్యమైన సూచన లను చేయండి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయంలో ఈ శాసనసభలో అనేక రూపాల్లో చర్చకు వచ్చింది.

శ్రీ టి. రాజేశ్వరరావు:– బలహీనవర్గాల వారికి యిచ్చిన ప్రభుత్వ భూముల విషయంలో, వాటిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకునే పక్షంలో వారికి నష్టపరిహారం యిప్పించాలి. లేనట్లయితే తీవ్రవాదులు వారిని రెచ్చగొట్టి వారి చేతుల్లోకి తీసుకునే అవకాశం వుంది. భూములను స్వాధీనం చేసుకున్నప్పుడు నష్టపరిహారం చెల్లించని పక్షంలో ఆల్టర్‌నేటివ్‌గా వేరే భూములను యివ్వాలి. కన్‌సెంట్ అవార్డు పేరుమీద చర్చలకు పిలిచి బెదిరింపులు చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఈ యొక్క ప్రధాన కాల్వక్రింద మిగిలిపోయిన పేకేజ్ నం. 4, పేకేజ్ నం. 7. వీటి విషయంలో మరలా ఎస్టిమేట్స్ వేయడం, మరలా టెండర్స్ పిలవడం, వరల్డ్ బ్యాంక్ అనుమతి, వీటన్నింటి జోలికి పోకుండా అత్యంత ప్రాధాన్యతా క్రమంలో ఎన్ని రోజులలో పూర్తి చేయించి వరంగల్ జిల్లాలోని 150 గ్రామాలకు మంచినీటి సౌకర్యాం లక్షా 20వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం ఎప్పటిలోగా సమకూరుస్తారు? ఈ విషయాలను గురించి సవివరంగా తెలుపవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ రెండింటి విషయంలో సోషల్ యాస్పెక్టు కూడా వుంది. రూల్స్, నిబంధనలను ప్రక్కకు పెట్టి అయినాసరే, అక్కడి

సాంఘిక పరిస్థితులు, కరువు పరిస్థితులను దృష్టిలో వుంచుకొని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయంలో జరిగిన జాప్యాన్ని దృష్టిలో వుంచుకొని, వాటర్ ఎవ్వైలబిలిటీ వుంది కాబట్టి వరంగల్ జిల్లాను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం స్పష్టమైన సమాధానం యివ్వాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలను సమర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టును ఏ ముహూర్తంలో మొదలు పెట్టారోగాని, ఆ ప్రాజెక్టుకు అన్నీ ఆటంకాలే కలుగుతున్నాయి. మొదటినుంచి యిప్పటివరకు ఫేజ్ 1, ఫేజ్ 2 ఐనవోలు, మూడు జిల్లాలకు నీరు ఏదీ రాలేదు. ఈ ప్రాజెక్టు నానా యిబ్బందులు పడుతోంది. శ్రీరాముడు వనవాసం పోయినట్లు యిది వనవాసం పోతున్నదా? అనేక ఆటంకాలు కలుగుతూ టైమ్‌కు పూర్తి కావడం లేదు.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, 304 క్రింద మాట్లాడేటప్పుడు పర్టినెంట్ పాయింట్స్ మాట్లాడితే బాగుంటుంది. Like a lecturer in the class he has touched so many important points. He has given a very valuable suggestion without going into unnecessary criticism. You confine yourself to the point, because you are a seasoned parliamentarian.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఆ ప్రాజెక్టు కుంటుపడిందని చెప్పడానికిగాను నేను కొంత ఉపోద్ఘాతంగా చెప్పాను. ఈ ప్యాకేజెస్ విషయంలో చాలా కాలం కోర్టులో వుంది. కోర్టునుండి 1992 జూన్‌లో గవర్నమెంట్ లెవెల్‌లో డెసిషన్ వచ్చింది. ఇప్పటికి 9 నెలలు దాటిపోయింది. రోజురోజుకు ఎస్కలేషన్ ఆఫ్ కాస్ట్ పెరుగుతోంది. అంచనా వ్యయం పెరుగుతోంది. శ్రీ రాజేశ్వరరావు చెప్పినట్లు ప్యాకేజెస్ 4 మరియు 7 వెంటనే చేయండి. వాటిని పూర్తిచేయకుండా ఎన్ని కాలువలు త్రవ్వినా ప్రయోజనం లేదు. నీరు రావడానికి యిబ్బందులు వుంటాయి. ఎంత త్వరగా వీలవుతే అంత త్వరగా రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను ప్రక్కకు పెట్టి అయినా త్వరగా చేయవలసిన అవసరం వుంది. హరిజనుల భూముల విషయంలో ఫ్రీ ఆఫ్ కాస్ట్ వారికి యిచ్చినప్పుడు, తిరిగి ఎస్సయిన్ చేస్తున్నప్పుడు కాంపెన్సేషన్ ఎందుకు యివ్వాలనే వ్యూ అప్పటి ప్రభుత్వం తీసుకుంది. ఒకసారి పట్టా యిచ్చి ఓనర్‌షిప్ యిచ్చినప్పుడు అతడు ఓనర్ అవుతాడు. అందువల్ల పూర్తి నష్టపరిహారం, లేదా కొంత అయినా నష్టపరిహారం యివ్వడం మంచిదే. 9, 10 ప్యాకేజెస్ చేసిన దానికంటే ఉధృతంగా పెండింగ్‌లో వున్న 1:3 మరియు 4, 7 ప్యాకేజెస్‌ను చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కాంట్రాక్టర్లను తీసివేయడంలో మాకేమీ అభ్యంతరం లేదు. వారు కోర్టుకు వెళ్లారు. టైమ్ ప్రకారం పనిచేయకుండా యిబ్బందులు పెట్టిన మాట వాస్తవమే. కాంట్రాక్టర్లను గురించి ఎందుకు చెబుతున్నానంటే వారిచేతనే పని చేయించాలా లేక ఎవరిచేతనయినా చేయించాలా అనే మీమాంసలోనే రెండు సంవత్సరాలు గడచిపోయాయి.

చాలా టైమ్ ల్యాప్స్ అయింది. అందువలన ఇప్పటికైనా సాధ్యమైనంత త్వరగా ఈ రెండు ప్యాకేజెస్‌ను పూర్తిచేసి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుయొక్క 40, 48 డిబియం పనికూడా పూర్తి చేసి ఆ ప్రాంత ప్రజలకు లక్షా 20 వేల ఎకరాలకు నీరు యిచ్చే కార్యక్రమం చేయవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా ఫేజ్ రెండు కూడా త్వరగా టేకప్ చేస్తే మంచిదని, చేయవలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను. హోల్‌సేల్ కెనాల్ విషయంలో రూ.20 లక్షలే యిచ్చారు. మీటింగ్ పెడతామని అన్నారు. అన్ని విషయాలను సమగ్రంగా చర్చించి చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రాజెక్టుకు కావలసినంత నీరు వుండి, డబ్బు వుండి కూడా చేయలేకపోయిన పరిస్థితి ఉంది. ఇప్పటికైనా చేస్తే మా జిల్లా లాభపడుతుంది. ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొని మా నల్గొండ జిల్లాకు కూడా నీరు యిప్పించే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద కాకతీయ కాలువ వరంగల్ జిల్లాకు చాలా ముఖ్యమైనటువంటిది. పూర్తి అవుతే దాదాపు మూడు లక్షల ఎకరాల భూమిదాకా సాగునీరు యిచ్చే అవకాశం ఉంది. రైతాంగానికి ఎన్నో ఆశలు కల్పించాము. ఆఖరుకు ఎండమావులుగా చేయడానికి ప్రభుత్వం పూనుకుంటోంది అనేది స్పష్టం అవుతోంది. ప్యాకేజ్ నాలుగుచూడండి. డిబియం 40 కి నీరు చేరాలంటే ప్యాకేజీ 4 పూర్తి చేయవలసిన అవసరం ఉంది. ప్యాకేజ్ 4 పూర్తికాకుండా కాంట్రాక్టర్ తారుమారు చేసిన పరిస్థితి ప్రభుత్వానికి తెలుసు. పనికి కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చర్ యివ్వడమే కాకుండా రూ.20 లక్షలు అడ్వాన్సు కూడా యిచ్చారు. అతను పని చేయకుండా పారిపోయారు. ప్యాకేజ్ 7 పూర్తి అవుతే డిబియం 48కి నీరు చేరుతుంది. ఆ కాంట్రాక్టర్ కోర్టుకు వెళ్ళారు. ఎందుకు పోయాడో తెలియదు. ట్యాంపరింగ్ ఆఫ్ టెండర్స్ కూడా చేశారు. ఈ విధంగా చేసిన కాంట్రాక్టర్ల మీద చర్యలు తీసుకోకుండా, ఫ్రీ హ్యాండ్ యిచ్చి పనులు చేయండంటే ఆ పనులు ఎలా జరుగుతాయి? కాకతీయ కాల్వ పరిపూర్తి కావాలంటే ప్యాకేజ్ 4 మరియు ప్యాకేజ్ 7 పూర్తి చేయవలసిన అవసరం వుంది. ఆ కాంట్రాక్టర్ల విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? ఆ ప్రాకేజెస్‌ను పూర్తి చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటోంది? అంచనా వ్యయం ఈ మూడు సంవత్సరాల కాలంలోనే విపరీతంగా పెరిగింది. డబ్బును ఏ రకంగా సమకూరుస్తారు? ఎప్పటికి పూర్తి చేస్తారో మంత్రిగారు చెప్పాలి.

ముఖ్యమంత్రి తరఫున (శ్రీ కె. ప్రభాకరరావు):- (1) వరంగల్లు జిల్లాలో ప్రపంచబ్యాంకు సహాయంతో చేపడుతున్న డి.బి.ఎం. 40 పంపిణీ కాలువ క్రింద 34,000 ఎకరాలు, డి.బి.ఎం. 48 పంపిణీ కాలువ క్రింద 64,000 ఎకరాల ఆయకట్టు ఉంది.

(2) కాకతీయ కాలువ 249.40 కి.మీ వద్దనుండి డి.బి.ఎం. 40 పంపిణీ కాలువ ప్రారంభమవుతుంది. దీనిని రెండవ సెట్టు ప్యాకేజీల క్రింద రూ. 29.44 కోట్ల వ్యయంతో ఐ.సి.బి. ప్యాకేజి నెం. 9 క్రింద చేపట్టడమవుతుంది. 234.00 కి.మీ నుండి

250.00(ప్యాకేజి - 4) కాకతీయ కాలువ కాంట్రాక్టు పనిని 1989లో చేపట్టారు. అయితే పనిని నెమ్మదిగా చేస్తున్నందున, లైనింగు యంత్రాలను సేకరించనందుకుగాను 1992, జనవరిలో కంట్రాక్టరును తొలగించడమయింది.

(3) డి.బి.ఎం. 40 పనిని 1994, జూన్ నాటికి పూర్తిచేయాలని నిర్దేశించడమయింది. పని కొనసాగుతున్నది. రూ. 29.44 కోట్లలో 1993, జనవరి చివరి నాటికి రూ. 12 కోట్ల వ్యయం అయ్యే పని పూర్తయింది. పంట కాలువలు మినహా దాదాపు 13,000 ఎకరాలకు సంబంధించిన ప్రాంతంలో పనిని చేపట్టడమయింది. 234.00 కి.మీ. నుండి 250.00 కి.మీ. వరకు కాకతీయ ప్రధాన కాలువపై మిగిలిపోయిన పనులను కొత్త ఏజెన్సీకి అప్పగించవలసి ఉంది. దీనిని 1996, నవంబరు నాటికి పూర్తిచేయడానికి కృషి జరుగుతున్నది. మిగిలిపోయిన పనుల విలువ రూ.9 కోట్లు. వీటిలో 1,27,736 ఘనపు మీటర్ల మట్టిపని, 6 నెంబర్ల నిర్మాణాలు, 4,75,820 చదరపు మీటర్ల లైనింగు పని చేరి ఉన్నాయి. ప్యాకేజి నెం. 4 లోని మిగిలిపోయిన పనిని పూర్తి చేయనిదే డి.బి.ఎం. 40 కి నీరు చేరుకోదు.

(4) అదేవిధంగా కాకతీయ కాలువ 268.273 కి.మీ. వద్ద నుండి డి.బి.ఎం.48 పంపిణీ కాలువ ప్రారంభమవుతుంది. దీనిని ప్యాకేజి నెం. 10 క్రింద చేపట్టడమవుతున్నది. 1989లో కాంట్రాక్టర్లలో ఒకరు హైకోర్టుకు వెళ్లినందున 250.00 కి.మీ. నుండి 268.00 కి.మీ వరకు కాకతీయ కాలువ (ప్యాకేజి. 7) పనిని కాంట్రాక్టుకు ఇవ్వడం సాధ్యపడలేదు. ఈ కేసు 1992, జూన్‌లో ప్రభుత్వ పక్షాన పరిష్కారమయింది. ప్రపంచ బ్యాంకు మార్గదర్శక సూత్రాలననుసరించి ఈ పనిని కొత్త ఏజెన్సీకి అప్పగించవలసి ఉంది. 1996, నవంబరు నాటికి పనిని పూర్తిచేయడానికి కృషి జరుగుతున్నది. ఈ పనికి రూ18 కోట్లు ఖర్చవుతుంది. దీనిక్రింద 8,13,000 ఘనపుమీటర్ల మట్టి పని, 18 నెంబర్ల నిర్మాణాలు, 5,72,000 చదరపు మీటర్ల లైనింగు పని చేరి ఉన్నాయి.

డి.బి.ఎం. 48 పని కొనసాగుతున్నది. రూ.39.00 కోట్ల పనికిగాను 1993, జనవరి చివరినాటికి రూ.11 కోట్లు వ్యయం అయ్యేపని పూర్తయింది. పంట కాలువలు మినహా, రీచ్‌లో దాదాపు 10,000 ఎకరాల ప్రాంతానికి వర్తించే పనిని చేపట్టడమయింది. కాకతీయ కాలువపై మిగిలిపోయిన పనులను 1996, నవంబరు నాటికి పూర్తిచేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతున్నది. ప్యాకేజి 7 పూర్తయిన తరువాత డి.బి.ఎం. 48 కి, నీరు చేరుకుంటుంది. అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ టి.రాజేశ్వరరావుగారిని నేను 10. మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. చాలా చక్కగా వారు ప్రెజెంట్ చేయవలసిన సబ్జక్టుని ఉ. చాలా చక్కగా ఫోకస్ చేశారు. పర్టినెంట్ పాయింట్స్, ఇంపార్టెంటు పాయింట్స్ సభ దృష్టికి తెచ్చారు. వారు తెచ్చిన పాయింట్స్ ఇంపార్టెంటు పాయింట్స్. అది 4 రీచ్. 7 రీచ్ గ్యాప్స్ ఉండిపోయాయి. దానిమీద యాక్షన్ తీసుకోవాలని అంటున్నారు. యాక్షన్ తీసుకోక పోవడం కాదు. ఉన్నటువంటి వాస్తవ పరిస్థితి ఏమంటే 1992 డిసెంబరు నాటికి ఈ కార్యక్రమం పూర్తి కావలసి ఉంది. కానీ కాంట్రాక్టర్లు కాలయాపన చేయడంవల్ల

వరల్డ్ బ్యాంక్‌వారు అసంతృప్తి తెలియచేయడంవల్ల మనం ఆ కంట్రాక్టర్లను తొలగించడం జరిగింది. 1 నుంచి 6 వరకూ కంట్రాక్టర్లను తొలగించడం జరిగింది. ఆ కంట్రాక్టర్లు కోర్టుకు వెళ్లారు. కోర్టుది 1992 జూన్‌లో అయిపోయింది. మళ్లీ మనం తిరిగి కార్యక్రమాలు చేపట్టే ట్రైంకి ఇమీడియెట్‌గా. It is rather a strange co-incidence. వరల్డ్ బ్యాంకువారు కొన్ని కండిషన్స్ పెట్టారు. ఈ కండిషన్సుకు సరయిన సమాధానం ఇస్తే తప్ప ఫర్దర్ రీ ఇంబర్సుమెంట్ చేయడం జరగదని ఫర్దర్‌గా ప్రొసీడ్ కావద్దని చెప్పారు. వాళ్లు ఇచ్చిన కొర్రీస్ మనం ఆన్సర్ తయారుచేసి వారికి పంపించడం జరిగింది. వారి దగ్గరనుంచి సమాధానం వచ్చిన తరువాత మిగతా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. తమరు చెప్పిన మాట వాస్తవం. సుమారుగా లక్షా 25 వేల ఎకరాలకు సంబంధించిన కాలువలు అన్ని ఈ డిస్ట్రిబ్యూటరీస్ అన్నీ కూడా రెడీ చేశారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెడీ అయింది. మెయిన్ కాలువ 4, 7 రీచెస్ పని కాకపోతే నీళ్లు డిస్ట్రిబ్యూటరీకి వచ్చే అవకాశం లేదు. కరక్టే. ఈ విషయంలో తమకు మనవి చేస్తాను. యాక్చ్యుయల్‌గా ఈ ప్యాకేజ్ 4 సుమారు విత్ ల్రైన్ రు.9.15 కోట్లు విత్ ప్యాకేజ్, విథౌట్ ప్యాకేజ్ ఇటీజ్ ఓన్లీ కమ్ టు రు. 1.7 కోట్లు. తమరు చెప్పారు. ప్రాబబ్లీ సేవేజ్ ఉండకపోవచ్చు. కాబట్టి ల్రైనింగ్ నాట్‌నెససరీ అన్నారు. ఇటీజ్ ఏ వాలిడ్ పాయింట్. ప్యాకేజ్ రు.17.24 కోట్లు విత్ ల్రైనింగ్. విథౌట్ ల్రైనింగ్ రు.8.22 కోట్లు అంటే విథౌట్ ల్రైనింగ్ మనం తీసుకుంటే సమ్‌థింగ్ రు. 15 కోట్లు దాకా సేవింగ్‌కు అవకాశం ఉంది. ఈ విషయం ప్రభుత్వ ఆలోచనలో ఉంది. It is under active consideration of the Government. That will be taken care of as early as possible. ఇంకొకటి తమరు చెప్పారు. ల్యాండ్ ఎక్విజిషన్. ల్యాండ్ ఎక్విజిషన్ సుమారు 355 ఎకరాలు ఉంది. 15, 20 సంవత్సరాలయిపోయింది వీకర్ సెక్షన్స్‌కు పంచడానికి. అది మనం కనుక 15 శాతం కాంపెన్సేషన్ ఇచ్చినట్లయితే సుమారుగా రు. 50 లక్షలవుతుంది. ఇటీజ్ ఆల్సో అండర్ ది కన్సిడరేషన్ ఆఫ్ ది గవర్నమెంట్. ఈ విషయంలో ఎటువంటి జాప్యం లేదు. రఘుమారెడ్డిగారు చెప్పారు. వారు చెప్పినవి నోట్ చేసుకున్నాము. నేను చెప్పినవన్నీ నో ఫార్ కవర్ అయ్యాయనుకుంటాను. 9 అండ్ 10 సుమారుగా ఆల్‌మోస్ట్ ఆల్ పాయింట్స్ టచ్ చేశాను.

శ్రీ టి. రాజేశ్వరరావు:- మొత్తం క్లారిఫై చేశారు. మీద్వారా మంత్రిగారికి ధన్య వాదాలు తెలియజేస్తున్నాను. త్వరగా అయ్యేట్లు చూడండి.

శ్రీ కె. ప్రభాకరరావు:- నేను చెప్పగలిగింది ఏమంటే ప్రభుత్వ దృష్టిలో ఉంది; పరిశీలనలో ఉంది. టు దట్ ఎక్స్‌టెంట్ ఐ కెన్.

శ్రీ ఎం. దామోదరరెడ్డి:- అధ్యక్షా, ఇంతకు ముందు షార్ట్‌నోటీసు క్వశ్చన్‌లో కూడా శ్రీరామసాగర్‌పై వచ్చినప్పుడు సభలో స్పష్టమయిన సమాధానం ఇవ్వలేదు. ఇంతకు ముందు చెబుతూ ప్యాకేజ్ 4 సంబంధించి కంట్రాక్టర్స్ వర్క్స్ ప్రోగ్రెసివ్‌లో లేదు కనుక

క్యాన్సిల్ చేశారన్నారు· 1992లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకి సంబంధించి ఎవరయితే శాసన సభ్యులున్నారో వాళ్ళందరూ కూడా అప్పటి ముఖ్యమంత్రి జనార్థనరెడ్డిగారిని కలిసి ఈ ప్యాకేజీలకు సంబంధించి కంట్రాక్టరెవరయితే ఉన్నారో వారికి రివైజ్డ్ ఎస్·ఎస్·ఆర్ రేట్లకు మధ్య తగాదా వచ్చింది కాబట్టి దీనిని సెటిల్ చేయండి· రివైజ్డ్ ఎస్·ఎస్·ఆర్· రేట్లకు ఒప్పుకుంటే వారు కంట్రాక్టర్లు చేస్తారని అన్నాము· కనుక వరల్డ్ బ్యాంక్ నుంచి ఏదయితే లోన్ వచ్చిందో 1993-94 సంవత్సరంలో పనులు చేయాలి కనుక ల్యాప్స్ అవుతాయి కాబట్టి వీటిని పూర్తి చేయండి· కంట్రాక్టర్లతో ఏదో ఒక ఒప్పందానికి రావడం అవసరం అని డిస్కషన్‌కు సభలో ఎలా చేశారు· గతంలో జనార్థనరెడ్డిగారు ఉన్నప్పుడు శాసనసభలో తీసుకురావడం జరిగింది· పనులు ప్రోగ్రెసివ్‌గా లేకపోవడం వల్ల క్యాన్సిల్ చేశారన్నారు·· 1996 లోపల ఇవన్నీ కూడా పూర్తి చేస్తామంటున్నారు·1996 లోపల ఈ ప్యాకేజీలకు సంబంధించి ఎవరయితే కంట్రాక్టర్లు ప్యాకేజెస్పై కోర్టులో పెండింగులో ఉన్నారో తెలియచేసి ఈ క్యాన్సిల్ చేసినవి మళ్ళీ రీకాల్‌చేయడానికి ఏవిధంగా చేస్తారు? రివైజ్డ్ రేట్లతో చేస్తారా? చేస్తే ఎంత భారం ప్రభుత్వంపైన పడుతుంది? కోర్టులో ఉన్న కేసులు వివరాలు చెప్పగలరా?

శ్రీ కె· ప్రభాకరరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినటువంటి విషయం ఈ 4 రీచ్ కంట్రాక్టు క్యాన్సిల్ చేశారు· అది మళ్ళీ ఎప్పుడు చేస్తారు అంటున్నారు· అది చేయడానికి వరల్డు బ్యాంకు ఇంపోజ్ చేసిన కండిషన్సు, మనం వాళ్ళు అడిగినటువంటి ఈ కొర్రీస్‌కు ఆన్సర్ చేశాము· వాళ్ళ దగ్గర నుంచి వచ్చిన వెంటనే డెసిషన్ తీసుకోవలసి ఉంటుంది· గౌరవసభ్యులు చెప్పింది వాస్తవం· ఇప్పుడు కనుక ఎఫ్రెష్ కాంట్రాక్టు పిలచినట్లయితే దానికి సమ్ స్టాట్యుటరీ ఆబ్లిగేషన్సు టైమ్ ల్యాగింగు అవుతుంది· ఆ విధంగా చేయడమో, ఇంకో రకంగా కనీసం ప్రభుత్వానికి నష్టం లేకుండా పని తొందరగా అయ్యే దానికి ఆలోచన చేయాలనేటటువంటి విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉంది· మీరు లాస్టు టైమ్ శ్రీ జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఎవరెవరు వెళ్లారో తెలియదు· Some People's representatives

approached the Government also. మళ్లీ ఫ్రెష్ టెండర్లు పిలవకుండా ఇప్పుడు ఎవర్తైతే 9వ, 10వ రీచ్ కాంట్రాక్టర్లు ఉన్నారో వారికి ఇచ్చినట్లైతే వాళ్ళ రీజనబుల్ రేట్సుకు చేస్తారని రిప్రజెంటేషన్ చేయడం జరిగింది అంటున్నారు. ఇప్పుడు మళ్లీ ఫ్రెష్ టెండర్లు పిలిచినట్లైతే మనకు ఎక్స్‌ట్రా బర్డెన్ పడుతుంది. టైమ్ కన్‌జ్యూమ్ అవుతుంది. Since there are some statutory obligations. ఈ విషయం గురించి ప్రభుత్వం పరిశీలనతో ఉంది. 1996 లోపల చేయగల్గుతారా అంటున్నారు. 1996 లోపల చేయించాలనేదే మా ఆదుర్దా, ఆందోళన.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఆ రోజున అపోజిషన్ లీడర్లు విద్యాసాగరరావు గారు, ఇంకా చాలామంది వెళ్ళినాము. పాతవాళ్ళు ఇది చేస్తే ఎస్కలేషన్ తకువ అవుతుంది. అప్పుడు మేము ముఖ్యమంత్రిగారిని రిప్రజెంటేషన్ చేసిన మాట వాస్తవం. వారు ఇది నాకు వదిలిపెట్టండి. I will take a decision అని మాట చెప్పి వారు హామీ ఇచ్చారు. అయితే తరువాత ఏమి అయినది మాకు తెలియదు. కాని ఇప్పుడు వరల్డు బ్యాంకు వాళ్ళు ఆన్సర్ చెప్పేంతవరకు పని ఆపుతారా? లేక మధ్యలో రెండు ప్యాకేజెస్ ఉన్నాయి. ముందు స్టేటు బడ్జెటులో ఖర్చుపెట్టి తరువాత వరల్డు బ్యాంకు నుంచి వచ్చిన తరువాత రీఇంబర్సు చేసుకోడానికి అవకాశం ఉంటుంది. లేదా వరల్డు బ్యాంకు నుంచి వచ్చిన తరువాత స్టార్టు చేస్తామంటే బహుశ 1996 లోపల కాకపోవచ్చు, రోజు రోజుకు రేట్లు పెరుగుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రప్రభుత్వం ఇమ్మీడియట్‌గా ఈ రెండు ప్యాకేజెస్ కొరకు చేసి అక్కడ ప్రజలకు నీళ్ల కార్యక్రమం ఏమన్నా చేపడుతుందా, లేదా? వాళ్ళ ఉద్దేశ్యం చెప్పమని కోరుతున్నాను.

శ్రీ ఎం. దామోదరరెడ్డి:- అధ్యక్షా, మీకు తెలిసినంతవరకూ ఈ ప్యాకేజి పనికి సంబంధించి వరల్డు బ్యాంకు నిధులు వచ్చింది ఇది 1994 లోపల పూర్తి చేయాలని వాళ్ళు ఒక నిర్ణయం చేసినట్లుగా మాకు తెలుసు. మళ్లీ మేము ఎక్స్‌టెన్షన్ తీసుకొంటామని అప్పటి ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. ఎక్స్‌టెంషన్ లభించిందా? లేదా? ఈ రుణానికి వరల్డు బ్యాంకు నుంచి మళ్లీ 1996 వరకు పర్మిషన్ వచ్చిందా? లేదా?

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, రఘుమారెడ్డిగారు చెప్పినట్లు కొంతమంది లెజిస్లేటర్సు ముఖ్యమంత్రిగారిని కలసినట్లు చెప్పడం జరిగింది. ప్రభుత్వం కూడా ఆలోచన చేస్తుంది. ఏవిధంగా చేస్తే బాగుంటుంది అని. ఇది పరిశీలనతో ఉన్నది. మరి ఫ్రెష్ టెండర్సు కాల్‌ఫర్ చేసినట్లైతే అది పెరిగేటటువంటి పరిస్థితి లేటెస్టు ఎస్.ఎస్.ఆర్. ప్రకారం అయితే బాగా ఎస్కలేషన్‌కు అవకాశం ఉంటుంది. పాత కాంట్రాక్టర్లు అంటే 9వ, 10వ వాళ్లు అంటే ఏవిధంగా ఉంటుంది అనే విషయం యాక్టివ్ కన్సిడరేషన్‌లో ఉంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ఏమన్నా చర్యలు తీసుకొంటే తొందరగా అయ్యే అవకాశం ఉంటుంది.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, నేను అది ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు రావలసి ఉంటుంది. 1996 లోపల తప్పకుండా వారు టైమ్ ఎక్స్‌టెన్షన్ చేయడం జరుగుతుంది. మనం యాట్ వెల్‌యాజ్ పాజబుల్ చేయాలని ప్రైస్ ఎస్కలేషన్ లేకుండా సేవింగ్సు ఉండాలని చెప్పి The Government is very much particular.

## ప్రకటన

Chairman:- All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో వుంచిన పత్రములు

1. A copy in each of the following notifications with which certain Rules have been made as required under sub-section(2) of Section 92 of the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals Act, 1986:

1. G.O.Ms.No. 517, P.R. & R.D. (Mandal-I) Dept., dt.14.10.1981.

2. G.O.Ms.No. 369, P.R. & R.D. (Mandal-I) Dept., dt.16.7.1992,

3. G.O.Ms.No. 391, P.R. & R.D. (Mandal-I) Dept., dt. 1.8.1992, and

4. G.O.Ms.No. 72, P.R. & R.D. (Mandal-I) Dept., dt.9.2.1993.

2. Copies of notifications with which certain Rules have been issued in G.O.Ms.No. 23, PR & RD (Mmandal-I) Dept., dt.20.1.192 and G.O.Ms.No. 562, PR & RD (Mandal-I) Dept., dt.17.12.1992, as required under sub-section (5) of Section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964.

## 1993-94 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంటుల కొరకు అభ్యర్థన.

(1) అభ్యర్థన నెం. XIX - సాంకేతిక విద్య.
(2) అభ్యర్థన నెం. XVIII- సాధారణ విద్య, క్రీడలు, కళలు మరియు సంస్కృతి.

Minister for Higher Education (Sri P. Rajam):- Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.70,41,06,000/- under Demand No. XIX-Technical Education."

Chairman:- Demand moved.

Dr. P.V. Ranga Rao:- Sir, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1685,29,49,000/- under Demand No. XVIII-General Education, Sports, Art and Culture."

Chairman:- Demand moved. All cut motions are deemed to have been moved.

DEMAND No. II - GOVERNOR AND COUNCIL OF MINISTERS - Rs. 1,87,71,000/-

Sri D. China Mallaiah:- Sir, I beg to move :

To reduce the allotment of Rs.1,87,71,000/- for Governor and Council of Ministers by Rs. 100/-

మంత్రులకు శాసనసభ్యులు యిచ్చే అభివృద్ధి కార్యక్రమాల అప్లికేషణులకు తగు చర్య తీసుకోబడుట లేనందుకు కనీసం మీరు యిచ్చిన పత్రములు నాది పలాన చర్య తీసుకున్నామని కూడ తెల్పుట లేనందుకు నిరసనగా,

DEMAND No. IV - ELECTIONS - Rs. 2,59,43,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2,59,43,000/- for Elections by Rs. 100/-

మున్సిపాల్టీలు, పంచాయతీలు, మండల జిల్లా ప్రజాపరిషత్తుల ఎన్నికలు సాకాలం నిర్వహించని దానికి నిరసనగా,

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2,59,43,000/- for Elections by Rs. 100/-

పంచాయతీ మండలాల, జిల్లా ప్రజాపరిషత్తుల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు జరుపబడనందుకు నిరసనగా

Sri M.B. Chowhan:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2,59,43,000/- for Elections by Rs. 100/-

మే నెలలో పంచాయతీరాజ్ సంస్థల, మున్సిపాల్టీల ఎన్నికలు నిర్వహించుతామని చెప్పానే, నిధులు కేటాయించనందుకుదహరించనందుకు నిరసనగా,

DEMAND No. XI - SECRETARIAT AND OTHER MISCELLANEOUS ADMINISTRATIVE SERVICES - Rs.50,13,10,000/-

Sri B. Venkateswara Rao:- Sir, i beg to move:

To reduce the allotment of Rs.50,13,10,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by Rs. 100/-

సెక్రటేరియట్ ఫైలు నెలల తరబడి పరిష్కరించకుండా ఉంటున్నదానికి నిరసనగా

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.50,13,10,000/- for Secretariat and other Miscellaneous Administative Services by Rs. 100/-

సెక్రటేరియట్‌లో ఏ సెక్షన్‌లోనైన ఫైల్ నెలలతరబడి పెండింగ్‌లో యుంటున్నందులకు నిరసనగా.

DEMAND No. XLVII - TOURISM - Rs. 2,51,46,000/-

Sri K.Subba Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2,51,46,000/- for Tourism by Rs. 100/-

For failing to promote tourism as an flourishing industry in the State of Andhra Pradesh.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotmwnt of Rs.2,51,46,000/- for Tourism by Rs. 100/-

మన రాష్ట్రంలో ప్రధానంగా కరీంనగర్‌జిల్లాలో టూరిజం డెవలప్‌మెంట్ ఏమాత్రం వేయడంలేనందుకు నిరసనగా.

Sri M.B. Chowhan:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2,51,46,000/- for Tourism by Rs. 100/-

రాష్ట్రంలోని టూరిస్టు కేంద్రాల అభివృద్ధికి ఈ కేటాయింపు ఏమాత్రం సరిపోనందున, నాగార్జునసాగర్‌లాంటి టూరిస్టు కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి కేటాయించనందుకు నిరసనగా.

DEMAND No. XVIII - GENERAL EDUCATION, SPORTS, ART AND CULTURE - Rs. 1685,29,49,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

గుంటూరు జిల్లాలోని నాగార్జున విశ్వవిద్యాలయపు హాస్టళ్లలో గత 7 సంవత్సరాలుగా పనిచేస్తున్న 44 మంది వర్కర్లను కనీసవేతనాలు అమలు జరుపమని అడిగినందుకు వారిని పనినుండి తొలగించిన వైస్‌ఛాన్సలర్ చర్యకు నిరసనగా,

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest to the Orders of the D.E.O., Hyderabad Dist. vide Rc.No. 279/E6/90, dt. 28.11.91 Upgrading Smt. Hephzibah, SGT. Andhra U.P.S., Bagh Lingampally, Hyderabad, by transferring an Upgraded post sanctioned to Sri Bansilal Balika vid. H.S., after a lapse of 15 years and paying the arrears w.e.f. 1.1.1976 which resulted heavy burden on the Govt. Exchequer.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రాష్ట్రంలో పాఠశాలలలో ఉన్న ఖాళీలను నింపనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయులను ఇంతవరకు నింపనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest to the Non-payment of salaries for a period of 5 months in respect of Smt. R.M. Dayakumari, T. Kamala Bai Smt. A. Sivaraja Kumari, Smt. P.V. Subba Ratnam and Smt. Sesha Mani and Smt. Suguna Teachers who were transferred with post and provision to other Schools due to surplus at S.N.R. High School and Andhra Vani U.P.S.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest to the non-lifting of Budget Control on the Salaries of the aided School Staff Members.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest to the action of the Govt. Not extending the Automatic Advancement Scheme (10/15/22 years Scales) to the Non-Teaching Staff of Aided Schools in the State.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest to the action of the Govt. not awarding Advance inentive increments to those who aquired additional qualifications between 1.12.1982 to 30.06.1986.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest to the Non-Regularisation of Services of the 440 teachers appointed in Z.P.P. and Samithis during the period of 1975-81 in Prakasam District.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest to the Non-awarding of 15 years promotion Grade to certain Govt. Teachers in 1986 Pay Scales from the date of their appointment calculating entire incremental service in Khammam District.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest to the Non-Regularisation of Services of 21 language Pandits (15 T.Ps. & 6 H.Ps.) appointed in Z.P. in the year 1983 in Krishna Dist.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest to the Non-payment of Salaries of all the three teachers of Sri Ramanjaneya P.S., Malakpet, Hyderabad.

where a Special Officer was appointed long back suspending the management and the Special Officer has reported for merger of Schools in any near-by School.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest to the action of the Director of School Education, A.P. passing orders of approval of inter-Dist. transfers vide proceedings Rc.No. 599/D1-4/92, dt. 3.10.1992 made by the management of St. Thomas (SPG) Boys High School, Secunderabad against the interest of the Senior qualified S.G.B.T. teachers of the same School.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest to the action of the Director of School Education not passing orders of promotion to the post of School Asst. in respect of Smt. D. Vijayamma, S.G.T. St. Thomas (SPG) Boys High School, Secunderabad considering the appeal preferred by the incumbent.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

అధ్యాపకుల విద్యార్థుల రేషియో ప్రకారం పోస్టులు ఇవ్వకుండా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ఉన్నదానికి నిరసనగా,

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

వృత్తి విధాన ఉపాధ్యాయులకు కనీస కూలిరేటుకన్న తక్కువ వేతనంపై పనిచేయిస్తూ, నెలనెలా జీతం ఇవ్వనిదానికినిరసనగా.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

పాఠశాలల స్వీపర్లకు, శుద్ధముక్కలు, స్టేషనరీకై ఇచ్చు కంటిన్‌జెన్సీ గ్రాంటు పెంచని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

For feeling to take-over R.P.P. School, Chilkalguda, Secunderabad by the Government.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

For failing to get a higher level of assistance from the University Grants Commission to the 540 Degree Colleges in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest of allowing the private Institutions in Andhra Pradesh to have an discreationary management quota defeating both merit and Government Reservations.

Sri Y. Rama Krishnudu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

For failing to establish Engineering Colleges in the Districts of Adilabad, Karimnagar, Nizamabad, Mahaboobnagar, Medak, Nalgonda, Srikakulam and Vijayanagaram in Andhra Pradesh.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

For not being able to procure adequate grants from the University Grants Commission for the development of educational institutions in the State of Andhra Pradesh.

Sri G. Appala Suryanarayana:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

For allowing an un-realistic strength which grew from 88 to 110 students in a single Class in the Junior and Composits Degree Colleges which has resulted in an increased strain on the education facilities in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

For Failing to provide adequate vocational courses in the Junior Colleges in the State of Andhra Pradesh.

Sri N. Chandra Babu Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest of not utilising the funds available for bright students from the weeker sections and make avaailable to them the facility of studying in reputed institutions in Andhra Pradesh.

Sri N. Anjaneyulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

For failing to take adequate steps to remove illitracy from Andhra Pradesh.

Sri K. Appala Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest of increasing the price of text books which are used by students in Andhra Pradesh.

Sri A Sudarshan:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

For permitting private Medical and Dental Colleges to function in the State and according new such institutions with Governmental permission.

Sri K. Subba Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In failing to prevent the collapse of School Buildings in the State by attending to their repairs and maiantenance in time in Andhras Pradesh.

Sri V. Chandra Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685.29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

In protest of having the highest dropout rate from Schools in Andhra Pradesh in Comersion with other States in our country.

Sri A. Madhava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

For failing to increase the sporting infrastructure in the State of Andhra Pradesh.

Sri Dadi Veerabhadra Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

For failing to provide hostel accommodation adequately to the Backward Classes students in Andhra Pradesh.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం జూనియర్ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ పోస్టులను మంజూరు చేయనందుకు, విద్యార్థులకు అసౌకర్యము కలుగుచున్నందున నిరసనగా,

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గములోని హైస్కూల్స్‌లో ఉపాధ్యాయుల కొరత, ప్రాథమిక స్కూళ్లలో ఉపాధ్యాయుల కొరత తీర్చనందుకు నిరసనగా.

Sri M.B. Chowhan:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రాష్ట్రంలోని ఉపాధ్యాయ పోస్టుల ఖాళీల్ని, లెక్చరర్స్ పోస్టుల ఖాళీల్ని నింపేందుకు తగు నిధులు కేటాయించనందుకు నిరసనగా,

Sri D. China Mallaiah:- Sir, i beg to move:

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రాష్ట్రములో ప్రధానంగా కరీంనగరం జిల్లాలో విద్యార్థిని, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పడిపోవుచున్నందుకు నిరసనగా,

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

ప్రతిపల్లెకు పాఠశాల దానితో బిల్డింగ్, ఉపాధ్యాయుడు వుండవలసిన విధానాన్ని అమలు చేయకపోగా అనేక పెలెలలో పాఠశాలలు లేవు, పాఠశాలలున్నచోట గదులులేవు. ఉపాధ్యాయులు కూడలేని పాఠశాలలున్నవి. విద్యావిధానంలో ఇటువంటి విధానాన్ని లేకుండ చేయకపోవడానికి నిరసనగా,

To reduce the allotment of Rs.1685,29,49,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

మొగిలిపాలెం, రామవరం, కోహెడ, బస్వాపురం హైస్కూల్స్‌లలో ఉపాధ్యాయుల స్ట్రెంతు సంపూర్ణముగా యివ్వబడనందున, విద్యార్థుల విద్యావిధానం పడిపోవుచున్నందున నిరసనగా,

DEMAND No. XIX - TECHNICAL EDUCATION - Rs. 70,41,06,000/-

Sri B. Venkateswar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.70,41,06,000/- for Technical Education by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం పాలిటెక్నికల్ కాలేజీ కరస్పాండెంట్‌పై అవినీతి ఆరోపణలు రుజువయినప్పటికీ యింతవరకు చర్య తీసికోనందుకు నిరసనగా,

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.70,41,06,000/- for Technical Education by Rs. 100/-

For failing to provide additional seats to students in Chemical Engineering and Computer Engineering in the State of Andhra Pradesh.

Sri G. Muddu Krishnama Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.70,41,06,000/- for Technical Education by Rs. 100/-

In protest of demanding a no pregenancy certificate irrespective of maritial status as an precondition for admission into the Government upgraded District Institute of Education and Training in Srikakulam District.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.70,41,06,000/- for Technical Education by Rs. 100/-

హనుమకొండలో కాకతీయ యూనివర్సిటీ వైపున 2 డిగ్రీ సబ్జక్టులు నడుపుతున్నారు. మిగతా డిగ్రీ సబ్జక్టులు కూడ నడిపి, పూర్తి డిగ్రీ కళాశాలగా రూపొందించబడనందుకు నిరసనగా,

DEMAND No. III - ADMINISTRATION OF JUSTICE - Rs.49,40,54,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.49,40,54,000/- for Administration of Justice by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో సబ్‌కోర్టు ప్రారంభించుటకు యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs.49,40,54,000/- for Administration of Justice by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో అదనపు జిల్లా కోర్టు యింతవరకు ప్రారంభించనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs.49,40,54,000/- for Administration of Justify by Rs. 100/-

దీర్ఘకాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నా, కృష్ణాజిల్లా చల్లపల్లిలో మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టును ఏర్పాటు చేయనదుకు నిరసనగా,

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.49,40,54,000/- for Administration of Justice by Rs. 100/-

For failing to have an adequate number of Grade-I District Judges in the State thus affecting the quality of Judicial work.

Sri N. Yethiraja Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.49,40,54,000/- for Administration of Justice by Rs. 100/-

For failing to initiate adequate Legal action against the violators of the essential commodities act in Andhra Pradesh.

To reduce the allotment of Rs.49,40,54,000/- for Administration of Justice by Rs. 100/-

For winding up the Justice K.B.N. Singh Commission of enquiry which was to enquire into the in-famous Vijayaada riots.

Sri P. Chalapathi Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.49,40,54,000/- for Administration of Justice by Rs. 100/-

In protest of the failure of reducing the pendency of cases both criminal and civil in various courts in the State of Andhra Pradesh.

Smt. P. Aruna:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.49,40,54,000/- for Administration of Justice by Rs. 100/-

For failing to provide adequate funds to strengthen the districts consumer councils and thus depriving them of minimum effeciancy to serve the people of Andhra Pradesh better.

Sri V. Chander Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.49,40,54,000/- for Administration of Justice by Rs. 100/-

In protest for failing to provide adequate facilities to the courts in the state of Andhra Pradesh resulting in affecting the working of our courts.

Sri P. Narayana Swamy Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.49,40,54,000/- for Administration of Justice by Rs. 100/-

For reemploying in Government Service those who have been convicted by the Courts for curruption in the State of Andhra Pradesh.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.49,40,54,000/- for Administration of Justice by Rs. 100/-

మొత్తం రాష్ట్రంలో జడ్జిలలో వెనుకబడిన కులాల మరియు గిరిజన కులాలకు సంబధించిన జడ్జిల నియామకం చేయబడనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs.49,40,54,000/- for Administration of Justice by Rs. 100/-

హుస్నాబాద్ మున్సిఫ్ కోర్టు మంజూరి యివ్వగలమని గతంలో ఇరువురు న్యాయ శాఖామాత్యులు వాగ్దానం చేసియుండిరి. అనాటి నుండి నేటివరకు అట్టి వాగ్దానమును ప్రభుత్వము పూర్తి చేయనందుకు నిరసనగా,

DEMAND No. X - TREASURY, ACCOUNTS AND OTHER FISCAL SERVICES - Rs. 46,34,08,000

Sri B. Venkateswar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.46 34 08 000/ for Treasury Accounts and other Fiscal Services by Rs 100/-

రాష్ట్రంలో అన్ని వస్తువులపై పెంచిన ధరలను తగ్గించనందుకు నిరసనగా,

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.46,34 08,000/ for Treasury Accounts and other Fiscal Services by Rs 100/-

గ్రామీణ బ్యాంకులలో పేదవారికి రుణాలు సరిగా దొరుకుట లేనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs.46 34 08 000/ for Treasury Accounts and other Fiscal Services by Rs. 100/-

హుస్నాబాద్‌లోగల అపెక్సుబ్యాంకు ప్రభుత్వముద్వారా మంజూరైన డి.ఆర్. కే. ఐ.ఆర్.డి.పి. యస్.యఫ్.యఫ్. వగైరా దారిద్ర్య రేఖకు దిగువ

వారికిచ్చే స్కీములకు లోన్‌లు యివ్వలేనందున, పేదప్రజలు దీనావస్థలకు గురిఅగుచున్నం దున, 2వ బ్యాంకు తెరవడమునకు అనుమతి యివ్వబడనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs.46,34,08,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-

కమర్షియల్ ట్యాక్సెస్ తప్పిచుకొనుటకు జీరో మాల్ బిజినెస్ చలాయించుచున్న అనేక వేలమంది వ్యాపారుల వ్యవహారమును కంట్రోల్ చేయబడనందుకు నిరసనగా,

## DEMAND No. XII - POLICE ADMINISTRATION - Rs.389,58,21,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

కృష్ణాజిల్లా మొవ్వ మండలంలోని కూచిపూడిలో గ్రామస్థులు పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణంకోసం రెండేళ్లకిందట స్థలం కంట్రిబ్యూట్ చేసినా ఇంతవరకు పోలీసు స్టేషన్ భవన నిర్మాణం చేయనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

హైదరాబాద్ సిటీపోలీస్ కమిషనర్ డిటెక్టివ్ డివిజన్ రిజిష్టరుచేసిన క్రైం నెం.68/92 లో అచ్యుతరెడ్డి రెసిడెన్షియల్ కాంప్లెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు సంబంధించిన కొన్ని భూమి రిజిస్ట్రేషన్ కాగితాలు చట్టవిరుద్ధంగా మోసంతో ఎవరి వద్ద ఉన్నవో తెలిసినా, అట్టి కాగితాలను స్వాధీనం చేసుకోవటానికి ఏమీచర్యలు తీసుకోనందులకు నిరసనగా,

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

5, 10 రూపాయలు చలాను కొరకు 50 రూపాయలు చెల్లించమనట్లు ఆదేశాలిచ్చి విద్యార్థులను, ప్రజలను ఇబ్బంది పెడుతున్న దానికి నిరసనగా,

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

ఎర్రపాలెం మండలం తక్కెళ్లపాడు గ్రామంలోని మహిళలంతా సారా దుకాణాన్ని రానివ్వలేదు. 25వ తేదీన ఎర్రపాలెం సబ్-ఇన్స్పెక్టర్ సారా కాంట్రాక్టర్ల జీపులో తన పోలీస్ సిబ్బందితోను, ఆ గ్రామం వెళ్లి మధ్యలో సారా దుకాణం పెట్టించి అమ్మకుండా అడ్డం ఎవరైనా వస్తే కాలుస్తాను, బొక్కలో వేస్తానని బెదిరించి ముందుగా ఉచితంగా సారా ప్యాకెట్లను పంచారు. అతిగా త్రాగి జి మైసయ్య మరణించాడు. ఇది చూచి భయమై పోలీసు సిబ్బంది పరారయ్యారు. 26వ తేదీ సా. 4 గంటలకు సబ్ ఇన్స్పెక్టర్ గ్రామంలోకి వచ్చి శవపరీక్ష జరిపించకపోగా 27న అర్థరాత్రి గ్రామంమీద పడి విచక్షణారహితంగా కొట్టి అరెస్టు చేశారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన సబ్ ఇన్స్పెక్టరుపై చర్య తీసు కోనందుకు నిరసనగా,

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For failing to prevent bank robberies in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For failing to bring to book those responsible for the large scale violence which was engineered in the State by Cong. (I) goondas immediately after the unfortunate assisination of Shri Rajiv Gandhi.

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For not initiating action as per the law of the land on the offenders who resorted to large scale violence in the aftermath of the unfortunate assasination of Shri Rajiv Gandhi

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

In protest of the ever increasing road accidents in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

In protest of not being able to curtail and also eliminate the increasing number of murders which are taking place in Andhra Pradesh.

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

In protest for failing to protest the Statue of the father of the Nation 'Mahatma Gandhi' from damage at the hands of miscreants in the Reinbazar area of our State's Capital, Hyderabad.

Sri K.Subba Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For indiscriminately providing leagal weapons to anti-Social elements belonging or owing allegence to the ruling party thus vitiating the atmosphere of piece in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For not setting up environment counts in the State of Andhra Pradesh to deal with all types of Populations and punish offenders.

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For using the Police force tc hill farmers who were agitating the price-rise in fertiliser in Chilakaluripeta.

Sri K. Subbarayudu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For failing to prevent atrocities on the weeker sections in Andhra Pradesh.

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For not being able to prevent and also eliminate the rampant growth of dacoities inthe State of Andhra Pradesh.

Sri P.V. Krishna Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For failing to develop a meaningful relationship between the Police force and the people of the State in Andhra Pradesh

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For failing to provide a life with dignity to the tribals in remote forest areas in the State of Andhra Pradesh and also failing to take corrective steps which would wear them away from the influence of extremists.

Sri N. Chandrababu Naidu:- Sir I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For failing to curtail the ever increasing atrocities of women in the State of Andhra Pradesh.

Sri P. Narayanaswamy Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For not arresting the abnormal increase in atrocities on women in the State in the form of dowry deaths and related crime.

Sri P. Chalapathi Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For not taking effective steps to eliminate dishonesty in public life in the State of Andhra Pradesh.

Sri M.V. Krishna Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For not even attempting to extend any form of succor to the unfortunate victims of communal violence in the State of Andhra Pradesh.

Sri G. Appala Suryanarayana:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For not being able to properly put to use the Home Guard force in the State of Andhra Pradesh.

Sri A. Madhava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

In protest of the frequent transfers of Police personal in the State of Andhra Pradesh resulting in the Collapse of efficient Police Administration.

Sri L.B. Dukku:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

In protest of the miserable failure of the State Government in even maintaining an semblance of law and order in Andhra Pradesh.

Sri K. Ramakanth:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

In protest for not attempting to arrest the rampant dishonesty which has crept into the Working of the I.T.D.A's in the State of Andhra Pradesh.

Sri P. Kanaka Sunder Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For failing to modernise the Police force in Andhra Pradesh.

Sri V. Chander Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

In protst of the large scale political interfearence in the day to day functioning of our Police Force making it totally in-effective at a time of crises in Andhra Pradesh.

Sri K. Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

ఖమ్మంజిల్లా, భద్రాచలం నియోజకవర్గంలోని వరరామచంద్రపురం మండల పోలీస్ యస్.ఐ. అక్రమాలు, అవినీతికి పాల్పడుచున్నందున, అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి చర్య తీసికోనందుకు నిరసనగా,

Sri N. Raghuram:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

For failing to put an end to the barbarious practise of lock up deaths in Andhra Pradesh.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of .389,58,21,000/- for Police Administration by Rs. 100/-

హుస్నాబాద్‌లో పోలీసుస్టేషన్ నిర్మాణం క్వార్టర్స్ నిర్మాణం మంజూరు అయ్యి గత 5 సంవత్సరాలుగా పెండింగ్‌లో యుంటున్నందుకు ఏమాత్రం పట్టించుకోనందుకు ప్రభుత్వానికి నిరసనగా,

Sri A. Sudharshan:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

In protest of becoming a wilful spectator of the spread of communal violence in the State of Andhra Pradesh.

Sri M.B. Chowhan:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.389,58,21,000/- for Police Administration by Rs. 100/-

రాష్ట్రంలో శాంతిభద్రతల్ని కాపాడాల్సిన పోలీసు డిపార్టుమెంటు పోలీసు అధికారుల్ని పోలీసుల్ని బర్త్రఫ్ చేయడానికి ఈ నిధులు ఏ మాత్రం సరిపోనందులకు నిరసనగా,

DEMAND No. XIII - JAILS ADMINISTRATION - Rs. 20,40,13,000/-

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.20,40,13,000/- for Jails Administration by Rs. 100/-

కరీంనగర్ జిల్లాలో సబ్‌జైలు నిర్మాణము చేయబడనందులకు నిరసనగా,

To reduce the allotment of Rs.20,40,13,000/- for Jails Administration by Rs. 100/-

కరీంనగరం జైలులో నిందితులకు, శిక్షలనుభవించుచున్న వారి మనస్తత్వాలు మార్చుటలో వృత్తివిద్యలు నేర్పడంలో నేర్చిన విద్యలలో ఆదాయం సమకూర్చి తమ భార్యా బిడ్డలకు ఆర్థిక తోడ్పాటు కల్పించుటలో వైఫల్యము చెందినందుకు నిరసనగా,

DEMAND No. XIV - STATINERY AND PRINTING DEPARTMENT - Rs. 28,31,75,000/-.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.28,31,75,000/- for Stationery and Printing Department by Rs. 100/-

ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లలో విద్యార్థుల టెక్స్టు బుక్కులు కాపీలు ప్రింటింగ్ చేయబడుట విద్యార్థులకు సమయములో అందించుటలో అనేక జాప్యము జరుగుచున్నందులకు నిరసనగా.

DEMAND No. XVI - FIRE SERVICES - Rs.14,88,79,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.14,88,79,000/- for Fire Services by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా చంటిలో ఫైర్‌స్టేషన్ నిర్మించమని అనేకసార్లు కోరినను యింతవరకు ఫైర్‌స్టేషన్ నిర్మించుటకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా,

Sri K. Kala Venkata Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.14,88,79,000/- for Fire Services by Rs. 100/-

*For failing to provide proper fecilities at all fire stations in the State of Andhra Pradesh.*

Sri K. Appala Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.14,88,79,000/- for Fire Services by Rs. 100/-

In protest for allowing the Vijayanagaram District to be one of the highest fire accident prone Districts in the State of Andhra Pradesh.

Sri N. Anjaneyulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.14,88,79,000/- for Fire Services by Rs. 100/-

For failing to prevent the unusally high number of fire accidents which occur frequently in the State of Andhra Pradesh.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.14,88,79,000/- for Fire Services by Rs. 100/-

హుస్నాబాద్‌లో కరీంనగర్‌జిల్లాలో ఫైర్ సర్వీస్ సెంటర్ నిర్మించలేనందుకు నిరసనగా.

DEMAND No. XVII - PENSIONS - Rs. 486,07,71,000/-

Sri B. Venkateswar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.486,07,71,000/- for Pensions by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పోటూరు మండలము పండితవిల్లూరు గ్రామము పెద్ద హరిజనపేట నాగిపల్లి గన్నికమ్మ సామ్యుయలు వ్యవసాయ కూలి పెన్షన్ యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.486,07,71,000/- for Pensions by Rs. 100/-

రాష్ట్రంలో వృద్ధాప్య విడో, వ్యవసాయ కూలి పెన్షన్‌లు సక్రమముగా ఎక్కువ మొత్తాదులో అర్హులైన వారందరికీ మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.486,07,71,000/- for Pensions by Rs. 100/-

రంగారెడ్డి జిల్లాలో గత మూడు సంవత్సరముల బకాయి వృద్ధాప్య, విధవరాండ్ర, వ్యవసాయ కార్మికుల ఫించన్ను చెల్లించనందుకు నిరసనగా,

Sri D. Sivarama Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.486,07,71,000/- for Pensions by Rs. 100/-

In protest for not paying periodically destitute pensions which are sanctioned in Andhra Pradesh.

Sri D. China Malliah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.486,07,71,000/- for Pensions by Rs. 100/-

వయస్సు మీరిన ఉద్యోగులకు ట్లి దాటగానే ప్రతి నెల పెన్షన్ యివ్వటములో విఫలత చెంది సంవత్సరముల తరబడి పెన్షన్ మంజూరి కాకుండా జాప్యం జరుగుతున్న విధానాన్ని రద్దుపరచి త్వరగా యిచ్చే ఏర్పాటు చేయబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.486,07,71,000/- for Pensions by Rs. 100/-

గ్రామాలలో వ్యవసాయ కార్మికుల మరియు విధవరాండ్ర, వృద్ధాప్య పెన్షన్లను నెలకు 30 రూపాయలనుండి కనీసం 100 రూపాయలకైనా పెంచబడనందులకు నిరసనగా.

## DEMAND No. L - LOANS TO GOVERNMENT SERVANTS AND OTHER MISCELLANEOUS LOANS - Rs.62,59,25,000/-

Sri G. Appala Suryanarayana:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.62,59,25,000/- for Loans to Government Servants and other Miscellaneous Loans by Rs. 100/-

For failing to evolve a system in the extending of loans to Government Servants resulting in heartburn and rampant nepotisim in the State of Andhra Pradesh.

Sri A. Sudershan:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.62,59,25,000/- for Loans to Government Servants and other Miscellaneous Loans by Rs. 100/-

In protest of not being able to provide the farming community with loans in time to conduct their agriculture activity.

## DEMAND No. I - STATE LEGISLATURE - Rs.8,53,50,000/-

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,53,50,000/- for State Legislature by Rs. 100/-

నియోజకవర్గాల అభివృద్ధికి కేటాయించిన 50 లక్షల రూపాయల నిధుల ఖర్చు చేయడములో వేయబడే కమిటీల ప్రతిపాదనలు శాసనసభ్యులకు అవకాశం కల్పించబడ నందుకు నిరసనగా·

Mr. Speaker:- Cut motions moved.

## ముఖ్యమంత్రి తరఫున ఆర్థికశాఖామంత్రి ప్రకటన – గాస్ట్రో – ఎంటరిటీస్ కేసుల గురించి·

Sri K. Rosaiah:- Sir, with your permission on behalf of the Chief Minister, I would like to make a statement on the incidence of Gastro-enteritis in the State during 1993.

Andhra Pradesh State is known for endemicity to Gastro-Enteritis with an average of 20,000 cases occurring every year. There is a seasonal variation of Gastro-Enteritis cases especially in the periods of acute water scarcity (height of summer) and early monsoon lealding to pollution of drinking water sources due to flooding, slugging of garbage excrete.

2. The Gastro-Enteritis position in the State for the last 3 years is as indicated below:

| 1990 | | 1991 | | 1992 | |
|---|---|---|---|---|---|
| Cases | Deaths | Cases | Deaths | Cases | Deaths |
| 13375 | 444 | 28244 | 1129 | 28544 | 739 |

During the calender year in 1993, the total number of Gastro-Enteritis cases and deaths are as follows:

| | Cases | Deaths |
|---|---|---|
| January 1993 | 3742 | 137 |
| February 1993 | 3523 | 99 |

The following are the contributing factors for occurrence of Gastro-Enteritis:

(1) More number of cases found in villages by the side of canals and rivers.

(2) Failure to supply wholly protected water in certain villages:

(3) Scarcity of Drinking water and consequent use of unwholesome water.

The percentage of occurrance of the case in the rural and Urban areas of the State as indicated below:

(a) Urban cases : 56.6% during 1992-93
(b) Rural cases : 43.42% during 1992-93

To combat the problem 9 Technical Committees under the Chairmanship of the Regional Director of Health have been constituted. Emergency squades at the District and P.H.C. level have also been formed. Innoculation of persons is being organisation on a big scale. The number of persons innoculated in 1991 - 11,50,000
1992 - 12,50,000
1993 - 2,50,000

Health Education measures are being undertaken through T.V., A.I.R, Distribution of pamphlets and announcement in Public places. The need for ensuring supply of safe drinking water has been impressed on the Municipalities.

Adequate quantities of drugs disinfectants and salines have been supplied.

The District Medical and Health Officers have been instructed to take all preventive and control measures against Gastro-Entertis incidence in the State. Drugs and Disinfectants worth of Rs.60.00 lakhs have been supplied to all District Medical and Health Officers in the State by the Directorate during 1992-93. Further purchase of drugs and disinfectants for prevention and control of Gastro Enteritis will also be made.

The Commissioner and Director of Municipal Administration Andhra Pradesh, Hyderabad and the Commissioner, Panchayat Raj have been requested to issue necessary instructions to all Municipal Commissioners in the State and Executive Officers of Major Gram Panchayats on the need to take appropriate measures, initiating action well in advance during 1993.

The Government have also issued instructions earlier to the District Collectors, Dist. Medical and Health Officers including other concerned also for taking preventive measures to contain the Gastro-Enteritis in the State.

Members of the Legislative Assembly have been addressed in June, 1992 for extending cooperation in containment of Gastro-Enteritis and in creating awareness among people of their respective constituencies especially people living in remote/tribal areas in respect of drinking of protected water and administering of O.R.S. to G.E. patients.

Immediately after notice, the occurrence of G.E. cases in the month of January, efforts to step-up containment measures were made by:

(1) Mobilizing the District & P.H.C. level to prevent deaths to take effective measures.

(2) D.M. & H.Os were addressed to procure Drugs and Disinfectants at the local level in the circumstances.

(3) The District Collectors and Municipalities were addressed to take all possible steps to improve the water supply.

(4) Regional level technical committees were sent to places wherever needed.

In addition, the Director of Health has also issued detailed instructions on 11.2.1993 to all the District Medical and Health Officers inviting their attention on the outbreak of Gastro-Enteritis and the steps to be taken by them in averting the spread of Gastro-Enteritis. A meeting was held in the Chambers of the Chief Minister in the premises of the Assembly on 13.3.1993 and reviewed the incidence of Gastro-Enteritis cases and immediate measures to be taken by the Administration. The Director of Health also visited some places recently. A plan of action is being evolved both for short and long term measures to contain the incidence of Gastro-Enteritis in the State.

The situation is being watched and appropriate corrective action being taken.

Chairman:- The House is adjourned for tea break.

(The House then adjourned at 11.10 A.M.)

సభ తిరిగి ఉదయం 11.30 గంటలకు సమావేశమైనది.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు.)

1993-1994 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన.

(1) అభ్యర్థన నెం. XXXIII మత్స్యాగారములు

(2) అభ్యర్థన నెం. XXXI వ్యవసాయం

(3) అభ్యర్థన నెం. XLVIII పౌరసరఫరాల నిర్వహణ

(4) అభ్యర్థన నెం. XXXII పశుసంవర్థన పాడిపరిశ్రమాభివృద్ధి

(5) అభ్యర్థన నెం. XXXV సహకారం

(6) అభ్యర్థన నెం. XXXIV అడవులు.

శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు(ఎల్లవరం):- అధ్యక్షా, ఈ రోజున వ్యవసాయ, పశు సంవర్థక, మత్స్యశాఖ పద్దులపై మాట్లాడడానికి అవకాశం యిచ్చిన చైర్మనుగారికి ముందుగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మనరాష్ట్రము భారతదేశములో అన్ని రాష్ట్రాలకంటే అధికంగా వరిధాన్యాలు ఉత్పత్తిచేయడంలో అగ్రగామిగా ఉండడమే గాకుండా అన్నపూర్ణ అని పేరుగాంచిన దక్షిణ రాష్ట్రాలన్నింటిలో ధాన్యాగారముగా పేరొందిన మన రాష్ట్రము గురించి కొన్ని వివరాలు మాత్రమే చెబుతాను. ఎందువలన అంటే మన రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు చూస్తూ ఉంటే వ్యవసాయ రంగానికి సంబంధించిన కేటాయింపులు చూస్తూ ఉంటే తగ్గిపోవడం చూస్తూ ఉంటే, పంట విస్తీర్ణము ప్రతి సంవత్సరము రాను

రాను తగ్గిపోవడం చూస్తూ ఉంటే మనరాష్ట్రములో రాబోయే సంవత్సరాలలో ఆకలి చావులు వచ్చే విధంగా ఉందని మనవిచేస్తున్నాను. రాష్ట్రములో ఆహార పంటల విస్తీర్ణము చూసినట్లయితే 1970-71 సంవత్సరములో 94.90 లక్షల హెక్టార్ల భూమిలో ఆహార ధాన్యాలు పండిస్తే ఈనాడు 74.444 లక్షల ఎకరాలలో ఆహార ధాన్యాలు పండిస్తున్నారు. ఆ విధముగా 20 లక్షల ఎకరాల వ్యవసాయ పంట భూమి తగ్గిపోయింది. గత మూడు సంవత్సరాలు పోల్చి చూస్తే 1989-90 సంవత్సరములో 80.47 లక్షల హెక్టార్లలో 127.71 లక్షల టన్నుల ఉత్పత్తి 1990-91 సంవత్సరంలో 77.62 లక్షల హెక్టార్లలో 123.30 లక్షల టన్నుల ఉత్పత్తి, 1991-92 సంవత్సరంలో 74.44 లక్షల హెక్టార్లలో 119.75 లక్షల జన్నుల, ఉత్పత్తి జరిగింది. మూడు సంవత్సరాలు పోల్చి చూస్తే - మూడు లక్షల టన్నుల ఉత్పత్తి ప్రతి సంవత్సరము తగ్గుతూ వచ్చింది, అనే విషయాన్ని దీని వలన మనం గుర్తించాలి. అటువంటి ఉత్పత్తి తగ్గుతూ వస్తున్న వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులు చూసినప్పుడు ఆ కేటాయింపులు తగ్గుతూ వస్తున్నవి. 1992-93 సంవత్సరానికి వ్యవసాయ రంగానికి 181 కోట్ల రూపాయలు కేటాయించితే, 1993-94 సంవత్సరంలో 164.6 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఆ విధముగా కేటాయింపులు తగ్గిపోవడం జరిగింది. రాష్ట్రంలో జొన్నలు 1988-89 సంవత్సరంలో 42.18 లక్షల టన్నులు ఉంటే 1992-93 సంవత్సరానికి 39.21 లక్షల టన్నులకు తగ్గింది. బియ్యము 106.20 లక్షల టన్నుల నుండి 94.65 లక్షల టన్నులకు తగ్గిపోయింది. రాష్ట్రములో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? 2000 సంవత్సరము నాటికి ఆకలి బాధతో అన్నమో రామచంద్రా అని అడుక్కు తినే పరిస్థితులు తీసుకునే వచ్చే విధంగా ఈ కేటాయింపులు ఉన్నవి. ఈ వ్యవసాయ రంగానికి రాష్ట్రప్రభుత్వము ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. కేంద్రం లోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వము ఉంది. పెండింగు ప్రాజెక్టులకు క్లియరెన్సు తెచ్చుకుని వాటిని పూర్తి చేసుకుని వాటిని ఉపయోగించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పోలవరం ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేసి 15 సంవత్సరాలు కావస్తున్నప్పటికి ఆ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి నోచుకోని పరిస్థితిలో ఉంది. ఇప్పుడయినా కళ్ళు తెరచి, ఆలోచన చేసి, పెండింగు ప్రాజెక్టులకు 11.40 క్లియరెన్స్ తీసుకుని వచ్చి, వ్యవసాయ రంగానికి మంచిగా తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎరువుల ధరలు పెరిగాయి, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. సబ్సిడీ ప్రకటించలేదు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినా సబ్సిడీ ప్రకటించలేదు. వెంటనే సబ్సిడీ ప్రకటించవలసిన అవసరం ఎంతయినా ఉంది. 75 శాతం వ్యవసాయదారులున్నారు. 60 సంవత్సరాలు దాటిన వ్యవసాయదారులకు పెన్షన్ సౌకర్యాలు రు. 100 ల నుండి రు. 150 లు చేయాలని మనవిచేస్తున్నాను. సన్నకారు రైతులకు 2 1/2 ఎకరాలు, చిన్నకారు రైతులకు 5 1/2 ఎకరాలు అని నార్మ్స్ పెట్టడం జరిగింది. కానీ పెరుగుతున్న అవసరాలదృష్ట్యా, సన్నకారు రైతులకు 5 ఎకరాలు, చిన్నకారు రైతులకు 10 ఎకరాలుగా మార్చవలెనని మనవిచేస్తున్నాను.

మన రాష్ట్రములో అడవి ప్రాంతము ఎక్కువగా ఉంది. అడవి అనేది రిజర్వుడు ఫారెస్టుగా, రక్షిత ఫారెస్టు ప్రాంతంగాను, అన్‌రిజర్వుడు ఫారెస్టుగాను వున్నాయి,

ఇందులో కొందరు అడవి దొంగలు అక్రమంగా అడవి కర్రను దొంగ రవాణా చేస్తున్న ఉదంతాలు ఉన్నాయి. ఈ మధ్యన నా నియోజకవర్గంలో జరిగిన ఒక సంఘటన గురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. నా దురదృష్టము అనుకుంటాను. అందుకు వ్రాతపూర్వకంగా నాకు సమాధానము వచ్చింది. నెం. 7770 ఎల్.ఏ.క్యూ.లో వేగిస ధరలు 58-130 అలాగే మావిడి రు. 1,358 మంది. ప్రొటెక్టెడ్ ఫారెస్టులో కలప నరికినట్లుగా ప్రభుత్వము వారే వారి లెక్కల్లో చెప్పారు. ఇది ఎవరో చేసింది కాదు. మారేడిపల్లిలో ఒక ఎక్స్ మంత్రి వర్యులు తమ పట్టా భూమిలో పర్మిట్ పెట్టుకొని, ప్రక్కనున్న అడవినుండి కర్రనరుకుతూ వుంటే దాని విలువ సుమారుగా 6.50 లక్షలుంటుంది. అలకాగిలో అక్కడ కలప నరికితే అక్కడ చిన్న ఉద్యోగస్తులైన వార్డన్లు వాచర్సను సస్పెండ్ చేయడం జరిగింది. ఇన్ని లక్షల కుంభకోణము అడవి దొంగలు కానీ, రేంజర్స్‌వల్ల కాని జరిగితే, ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. ఆ విధంగా చేసిన రేంజర్‌ను స్క్వాడ్ రేంజర్‌గా నియమించడం జరిగింది. ఆ రోజు నేను అడిగినప్పుడు స్పెషల్ స్క్వాడ్‌ని, స్పెషల్ ఆఫీసరును నియమించడం జరుగుతుందని అన్నారు. ఈ ఆన్సరులో. కానీ ఈ మధ్య వారు అదే ప్రాంతములో ఒక మైన్ కోసము దరఖాస్తు చేస్తే, ఆ మైన్‌లో వుండే టింబరును 620 లావు కర్రలను నరికి నట్లు మా దృష్టికి వచ్చింది. ఈస్ట్ గోదావరి ఏజెన్సీ ప్రాంతములో పాపికొండ, భీమవరం, మల్లిపాల అడవులలో కర్ర నరుకుతున్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిరక్షణ అని చెబుతూనే ప్రభుత్వము లక్షల విలువగల కర్రను వాళ్ల ఇష్టము వచ్చినట్లు నరుకుతూ పోతూ వుంటే, వారిపైన ఏవిధమైన చర్యలు లేవు. ఇది మంచి పద్ధతి కాదు.

ఈ అడవి ప్రాంతములో బాక్సైట్ అనబడే ఖనిజముంది. దాన్ని మరొక పేరుతో అక్రమంగా రవాణా చేస్తున్నారు. కొన్ని పర్మిట్స్ తీసుకొని వచ్చి. దాన్ని ప్రభుత్వము పరిశీలన చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. అడవి దొంగలను పట్టుకొనడానికి 100 స్క్వేర్ మీటర్సుకు ఒక వార్డు, ఒక వాచర్‌ను పెట్టారు. అడవులలో అనేక రహదారు లున్నాయి అనేక విధాలుగా దొంగతనాలు చేయడానికి అవకాశముంది. అట్లాంటప్పుడు ఈ సిబ్బందిని ఎక్కువ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. లాంగ్ రేంజి డివిజన్‌లో అనేక పోస్టులు ఖాళీలుగా ఉన్నాయని మంత్రివర్యులు వారిని అనంతపురం జిల్లాకో, మరొక చోటికో మళ్లిస్తామని చెప్పారు. అంతదూరం పంపే అవసరం లేదు. అక్కడే వాళ్లను సర్దుబాటు చేసి, అడవులను రక్షించవలసిన అవసరం ఎంతయినా ఉంది. గౌరవనీయ మంత్రివర్యులు రేంజర్ అధికారులకు గెజిటెడ్ స్టేటస్ కల్పిస్తామని అన్నట్లు పేపర్లో ప్రకటనలు చేశారు తప్ప ఈ శాసనసభ సమావేశములోనే ఒక బిల్లును కూడా తీసుకొని రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. వాళ్లకు గెజిటెడ్ హోదా కల్పించాలని కోరుతున్నాను.

వాళ్లు అడవులలో తిరుగుతూ వుంటారు కనుక వారికి ఆయుధాలు సరఫరా చేస్తామనిన మంత్రివర్యులు బయట ప్రకటనలు చేశారు. ప్రభుత్వ పరంగా ఈ సభలో మంత్రివర్యులు తెలియజేయడం లేదు. ఎందుకో కారణం తెలియదు. మంత్రివర్యులు లేరు. అయినా ఫరవాలేదు వాణిజ్యశాఖ మంత్రిగారు నోట్ చేసుకొంటున్నారు. సంతోషం.

పోలీసు డిపార్టుమెంటును, ఫారెస్టు డిపార్టుమెంటును కొన్ని విషయాలలో నేరుగా చూస్తున్నారు. అడవులను ఫారెస్టు అధికారులు రక్షిస్తున్నారు. పోలీసువారు లా అండ్ ఆర్డరును మెయింటెయిన్ చేస్తున్నారు. అయితే వారి జీతభత్యాల విషయంలో చాలా వ్యత్యాసాలున్నాయి. దాన్ని సవరించవలసిన అవసరముంది. ఏజెన్సీలో అన్‌రిజర్వుడు ఫారెస్టుంది. ప్రొటెక్టెడ్ ఫారెస్టుంది. అక్కడ డీ ఫారం పట్టాలు ఇచ్చి అక్రమంగా కలప నరికి తీసుకొనిపోవడం, అక్కడున్న విలువైన ఖనిజ సంపదను దోచుకొని పోవడానికి అనుమతికోసం ప్రయత్నము చేస్తున్నారు. ఇప్పుడు సుమారుగా 5-10 అప్లికేషన్స్ మైనింగ్ డిపార్టుమెంటులో అడవి ప్రాంతములో పెండింగులో ఉన్నాయి. వాటన్నిటిని పూర్తిగా పరిశీలన చేయవలసిన అవసరముంది. ఆ ప్రాంతములో మైన్స్‌లో తిరిగే పర్ కిలోమీటర్ పాయింట్ కూడా ఉన్నట్లు తెలుస్తున్నది ఇటువంటివి అన్నీ పరిశీలన చేయవలసిన అవసరముంది.

నిత్యావసర వస్తువుల విషయంలో ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత, దొంగ కార్డులు వున్నాయని చెప్పి, ఆ కార్డులను రద్దుచేశారు. కానీ ఈ రోజు వరకు తిరిగి 3 1/2 సంవత్సరాల పాలన కాలములో ఒక కొత్తకార్డు కూడా కుటుంబానికి ఇవ్వలేదు. అయినా సరే, ఎన్యూమరేషన్ చేసిన రికార్డులు ఎం.ఆర్.ఓ. దగ్గరున్నాయి. కొత్త కార్డులను ఇవ్వడానికి ఆదేశాలను జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. 1983లో తెలుగుదేశం ప్రభుత్వము వచ్చినప్పుడు 6 వేల ఆదాయాన్ని పరిమితిగా పెట్టడం జరిగింది. అది ఆ రోజున్న జీతము, ఆదాయంను బట్టి నిర్ణయించడం జరిగింది. జీతాలు పెరిగిన దృష్ట్యా దాన్ని 9 వేలకు పెంచవలసిన అవసరముంది.

గిరిజన సహకార సంస్థలున్నాయి, పాడేరు, చింతపల్లిలో కిరోసిన్ బంకులను తమ బ్రాంచి కార్యాలయంలో పెట్టుకున్నారు. కానీ ఇతర జిల్లాల్లో మాత్రం ప్రతిని ప్రయివేటు డీలర్సుకు ఇవ్వడం జరిగింది. అట్లా కాకుండా, కార్పొరేషన్ సంస్థలోనే కిరోసిన్ బంకులను ఏర్పాటు చేయాలని కోరుతూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. రత్నబోస్:- అధ్యక్షా, ఈ రోజు అనేక డిమాండ్సుమీద సభ్యులను తమ అభిప్రాయాలను తెలుపవలసిందని కోరుతూ తమరు నాకే అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ప్రభుత్వ మిచ్చిన డిమాండ్సును పూర్తిగా ఆమోదిస్తూ, ముఖ్యంగా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తున్నాను. మనరాష్ట్రములో 75 శాతం వ్యవసాయం మీద ఆధారపడిన వారున్నారు. వ్యవసాయానికి సంబంధించిన, అగ్రికల్చర్ డిపార్టుమెంటు, కోఆపరేషన్ కానీ మార్కెటింగ్ కానీ ఫారెస్టు కానీ ఇవన్నీకూడా వ్యవసాయానికి వ్యయమయితే పెరిగిపోయింది. ప్రభుత్వము నుండి వచ్చే సహాయం తగ్గిపోయింది. అందువల్ల రైతులు వ్యవసాయం పట్ల పూర్తిగా విరక్తి చెందారు. దానికి ప్రభుత్వపరంగా కావలసిన సహాయం

రైతుకు అందడం లేదు. ప్రభుత్వ సహకారము రైతుకు అందవలెనని కోరుతున్నాను. ముఖ్యంగా ఒక అగ్రికల్చర్ డిమాన్‌స్ట్రేటర్ మా ఏరియాలో కె.సి.పి. ప్లాంట్ వుయ్యూరులో షుగర్ ఫ్యాక్టరీ ఉంది. ఆ షుగర్ ఫ్యాక్టరీ క్రింద వున్న అంటే ఆ ఫ్యాక్టరీకి సప్లయి చేసే రైతులకు సంబంధించి 300 ఎకరాలకు ఒక షుగర్ ఫ్యాక్టరీ ఇచ్చి, అందుకు ఫీల్డు ఆఫీసరును ఇస్తారు. ఈ 300 ఎకరాలలో ఏ ప్రాంతములో చెరకు తక్కువ వుంది. ఎక్కడ ఎక్కువ ఉంది. తెగులు ఎక్కడ సోకింది, నీరు అందుతున్నదా లేదా ఎరువులు ఎప్పుడు వేయాలి. ఎక్కడ వేయాలి ఇవన్నీ కూడా ఈ ఫీల్డు ఆఫీసరు రైతులకు కావలసిన సలహాలను ఇస్తూ వుంటాడు. ప్రభుత్వపరంగా ఇక్కడ కె.సి.పి.లో 300 ఎకరాలకు ఒక ఫీల్డు ఆఫీసరుంటాడు. అయితే మనకు 30వేల ఎకరాలకు కూడా ఒక ఫీల్డు ఆఫీసరు లేదు. ఇది దురదృష్టకరమైన విషయం. ముఖ్యంగా అగ్రికల్చర్ డిపార్టుమెంటును, గతములో ఏర్పాటు చేసిన మండల్ వ్యవస్థకు మండలాధికారులుగా అందరి అధికారులను నియమించక పోవడంవల్ల, మండలాఫీసర్లను ఇంచార్జిగా వేయకపోవడం వల్ల, అగ్రికల్చర్ డిపార్టు మెంటు ఈ రకంగా ఉపయోగపడకుండా పోతున్నది. సిబ్బంది కొరత వుంది. ఇప్పటికైనా, రైతులకు ఎప్పుడూ సహాయపడే ఈ అగ్రికల్చర్ డిమాన్‌స్ట్రేటర్స్ సంఖ్యను పెంచవలెనని
11-50 ప్రభుత్వానికి విన్నవించుకొంటున్నాను. ఈ డిమాన్‌స్ట్రేటర్స్‌ను ఎక్కువగా వేయండి
ఉ. రైతులకు ఎక్కువగా సహాయపడడానికి, మా ప్రాంతములో, రీసెర్చి సెంటర్స్ కావాలి. రైతులకు కావలసినది, ఏ ప్రాంతములో, ఏ నేలలో ఏ గింజలు వేస్తే ఎక్కువ ఆదాయం వస్తుంది అనేది కావాలి. అటువంటి సాయిల్ టెస్టింగ్‌కు రీసెర్చి సెంటర్స్ కావాలి. అవి ఎక్కువగా రైతులకు అందుబాటులో ఉండాలి. ప్రతి సంవత్సరం ప్రతి ప్రాంతానికి ఈ రీసెర్చి అధికారులు వెళ్లి అక్కడ భూసారపరీక్షలు చేసి రైతులకు ఎక్కువగా సహాయం చేసి భూసార పరీక్షలలో తెలిసిన దాని ప్రకారం ఏ పంట వేస్తే ఎక్కువ, అధికంగా ఆదాయం వస్తుంది అనేది చెపితే రైతులు వేసుకొనే అవకాశం ఉంది. ఉదాహరణకు మీకు చెపుతున్నాను. ఒక టన్ను చెరకుకు ఇచ్చే రేటుకన్నా ఒక టన్ను వంట చెరకుకు ఇచ్చే రేటు ఎక్కువ. మీరు గమనించండి. రైతు ఒక ఎకరం నేలలో 100 రూపాయలు ఖర్చు పెట్టి కంచెతుమ్మ విత్తనాలు తీసుకుపోయి ఒకసారి దున్ని చల్లితే సుమారు 18 నెలల తరువాత దాదాపు 60 టన్నుల ఫైర్‌వుడ్ వస్తుంది. ఆ రైతుకు ఏ పెట్టుబడి అవసరం లేదు, ఈతిబాధలు లేవు, అతివృష్టి, అనావృష్టి బాధ లేదు. ఇదే రైతు ఆ ప్రక్కన ఒకఎకరములో చెరకు నాటు వేస్తే సుమారు రు..9 వేలు, రు. 10 వేలు ఖర్చు అవుతుంది. దీనిలో ఈతిబాధలు వున్నాయి. అతివృష్టి, అనావృష్టి బాధలు ఉన్నాయి. తెగులు వస్తే తట్టుకోవాలి. ఇవన్నీ చేసినా కాని సక్రమంగా ఫ్యాక్టరీ వారు రేటు ఇవ్వాలి. ఇంత చేసినా వారు ఇచ్చేది ఒక టన్ను చెరకుకు రు. 400 మాత్రమే. ఇంతా చేసి రైతు ఎంతో కష్టపడి ఎండకు ఎండి, వానకు తడిసి పండిస్తే అతనికి వచ్చేది టన్ను చెరకుకు రు. 400 మాత్రమే. ఈ వ్యత్యాసానికి, ఒక ఎకరములో టన్ను చెరకుకు రు. 400 చొప్పున ఒక ఎకరానికి అతనికి వచ్చే దిగుబడి 25 నుంచి 30 టన్నులు. 30 టన్నులకు అతనికి వచ్చేది సుమారుగా రు. 12 వేలు. అంటే కేవలం అతనికి వచ్చేది రు. 2 వేలు. అంటే కౌలుకి కూడా సరిపోవడం లేదు. ఈ వ్యత్యాసాన్ని గమనించండి. చెరకు ద్వారా మన ప్రభుత్వానికి చాలా రకాలుగా ఆదాయం వస్తుంది. ఒక టన్ను చెరకు ఆడిస్తే వచ్చేది ఒక బస్తా పంచదార. దానిమీద వచ్చే ప్రొడక్ట్స్ తీసుకోండి. ఈ బైప్రొడక్ట్స్ మొలాసిస్ కాని, చెరకు పిప్పికాని ఏదీ వేస్తే

పోవడానికి వీలులేదు. అన్నీ కూడా మనం ఉపయోగించుకుంటున్నాము. మొలాసెస్ ద్వారా గాని, వేరే రకంగా వచ్చే బైప్రొడక్ట్స్ మీద అన్నిటి మీద ఒక రకంగా చెప్పాలంటే ప్రభుత్వాలే బ్రతుకుతున్నాయి, ఏదో రకంగా, మరి చెరకుకు చాలా తక్కువ రేటు ఇస్తున్నాము. కనీసం టన్నుకు రు. 800 ఇవ్వాలి. అలా ఇచ్చిన నాడు ఇటు ప్రభుత్వానికి, అటు అధికారులకు ఎవరికీ నష్టం ఉండదు. రైతు ఎంతో సంతోషంగా ఎక్కువ ఎకరాలలో చెరకు పండించే ప్రయత్నం చేస్తాడు. అదేవిధంగా మిగతా పంటలకు కూడ గిట్టుబాటు ధర రావాలి. మరి పేడీ ఉంది. గత 20 సంవత్సరాల నుంచి తక్కువ ధర రైతుకు వస్తోంది. గిట్టుబాటు ధర లేదు. ధాన్యం మీద వచ్చే బైప్రొడక్ట్స్ తీసుకోండి. ఊక కాని, నూక కాని, తవుడు కాని, చిట్టు కాని, వాటికి అన్నిటికి కూడా రేటు ఉంది. అయితే బస్తా ధాన్యం అమ్మితే వచ్చే ధరకు బస్తా బియ్యం ధరకు వ్యత్యాసం ఎందుకు, ఆలోచించండి. ఇవన్నీ కూడా మధ్య దళారీలు లాభం చేసుకుంటున్నారు. కాని రైతుకు మాత్రం సహాయం చేయాలనే ఉద్దేశం వారికి లేదు. అయితే ప్రభుత్వం – అధికారులను ముఖ్యంగా నేను దృష్టిలో పెట్టుకొని– మరి సెంట్రల్ గవర్నమెంటు వారు నిర్ణయించవచ్చు ఈ రేట్ ఫిక్సేషన్ అనేది. వారికి కూడా మన ప్రభుత్వం నుంచి ఒక రిప్రజెంటేషన్ తీసుకొని ఖచ్చితముగా గిట్టుబాటు ధర ఉండాలి. ఒక బస్తా ధాన్యానికి ధర ఎంతయితేఉందో, ఒక బస్తా బియ్యానికి అంతే ఉండాలి అనే రకంగా చేస్తే బాగుంటుందని చెప్పి మనవిచేస్తున్నాను. నేను కోరుతున్నాను. అగ్రికల్చరల్ ఆఫీసర్స్ చాలా తక్కువగా ఉన్నారు. డిమాన్స్ట్రేటర్, ఒక అటెండర్, ఒక అసిస్టెంట్ ఉంటే వారయితే మొత్తం మండలం సర్వేచేయాలి అంటారు. వారి స్టాఫ్ పెంచాలి. పెంచి రైతులకు కావలసిన హై ఈల్డింగ్ వెరైటీస్ క్రాప్స్ కాని అదే విధంగా రీసెర్చి సెంటర్స్ రైతులకు ఉపయోగపడాలి. దీనితోపాటుగా – రైతు ఈవేళ కేవలం టి.వి.లో చూసి రేడియోలో విని, పత్రికలద్వారా తెలుసుకొని ఈ హై ఈల్డింగ్ వెరైటీస్ సాగు చేస్తే సరయిన అవగాహన లేక అతను చాలా తీవ్రంగా నష్టపోవలసి వస్తోంది. చివరికి విరక్తి కూడా చెందుతున్నాడు. చివరకు ఇలా విరక్తి చెందడంవల్ల వ్యవసాయం అంటేనే విసుగుపుట్టి మానివేసే స్టేజ్ వచ్చిందని నేను అనుకుంటున్నాను. నేను ముందే మనవిచేశాను. నూటికి 75 మంది ఈ రాష్ట్రములో వ్యవసాయం మీదే ఆధారపడుతున్నారు. ఈ రైతులు విరక్తి చెంది ఒక సంవత్సరం పండించకపోతే, వారిలో కనుక యూనిటీ వచ్చినట్లయితే, ఐక్యత పుట్టి తాము కూడా స్ట్రయిక్ చేయాలి అనుకున్నప్పుడు ఈ ప్రభుత్వాలు ఏమవుతాయి, దిగి వస్తుందా, ప్రజలందరూ ఏమౌతారని ఒకసారి ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను. ఆ పరిస్థితి రాకుండానే ఉద్యోగస్థులందరు, ప్రభుత్వం గుర్తించి కొంచెము ఎక్కువ మందిని వేసి రైతులకు ఉపయోగపడాలి. వారికి కావలసిన విత్తనాలు, ఫెర్టిలైజర్స్, మెస్యూర్స్, వీటిలోకల్తీ లేకుండా సకాలములో రైతులకు అంద చేయవలసిందిగా కోరుతున్నాను. తరువాత కోపరేటివ్ డిపార్ట్మెంటు ఉంది. ఈ కోపరేటివ్ డిపార్ట్మెంట్తో రైతుకు ఎంతో సన్నిహిత సంబంధము ఉంది. ఒక రకంగా చెప్పాలంటే సహకార వ్యవసాయ పరపతి సంఘం ఉంది. ఈ కోపరేటివ్ డిపార్ట్మెంట్ గత కొన్ని సంవత్సరాలుగా ఆపరేషన్ కాని కోపరేషన్ మాత్రం ఉండడం లేదు. ఎందుకు చెపుతున్నాను అంటే గతములో వ్యవసాయ పరపతి సంఘాలు, అదే విధంగా అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీలు రకరకాలుగా ఉండేవి. ఇవన్నీ సింగిల్ విండో ద్వారా రావడం వల్ల ఈ ఉద్యోగస్థులలో విపరీతమైన లంచగొండితనం పెరిగిపోయింది. మీరు చూడండి. ఇదివరకు ఈ

వ్యవసాయ సహకార పరపతి సంఘాలు అంటే స్థానికంగా ఉన్న పెద్దలు అతని క్రింద ఉన్న పెయిడ్ సెక్రటరీ, వీరే లోనింగ్ ఎమౌంట్ రైతులకు ఇచ్చేవారు. ఈవేళ సింగిల్ విండో వల్ల లోన్ అప్లికేషన్ పెట్టుకోవాలంటే మరి జిల్లా అధికారి పర్మిషన్ కావాలి. అదేవిధంగా లోనింగ్ ఎమౌంట్ శాంక్షన్ చేయాలంటే అక్కడ ఉన్న పెయిడ్ సెక్రటరీ దగ్గర నుంచి, బ్యాంకులో ఉన్న సూపర్‌వైజర్ దగ్గర నుంచి బ్యాంకులో ఉన్న మేనేజర్ దగ్గర నుంచి, ఆడిటర్ దగ్గర నుంచి కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో ఉన్న అధికారుల దగ్గర నుంచి అందరికి ముడుపులు ఇవ్వాలి. ఒక ట్రాక్టర్‌కు ఒక రైతు లోన్ తీసుకోవాలంటే దాదాపు సంవత్సరంన్నర అయినా రాని పరిస్థితిఉంది. అతను పొలం తాకట్టు పెట్టి నాకు లోన్ ఇవ్వండి అంటే అధికారులు, అగ్రికల్చరల్ బ్యాంకు అధికారులు, సహకార సంఘ ఉద్యోగస్థులు వారి జేబులో డబ్బు ఇచ్చినట్లుగా భావిస్తూ రైతులను ఎన్నో రకాలుగా తిప్పుకుంటున్నారు. వారు ఇచ్చే లోనింగ్ ఎమౌంట్ కూడా పూర్తిగా సరిపోవడం లేదు. ఉదాహరణకు ఒక ట్రాక్టర్ దాదాపు ఈవేళ 2.40 లక్షల రూపాయలు ఉంటే గాని ట్రాక్టర్ ఎక్విప్‌మెంటు రైతుకు చేరదు. అయితే మనము వచ్చే లోనింగ్ ఎమౌంట్ చాలా తక్కువ, మిగతా డబ్బులు, ఇటు లోనింగ్ ఎమౌంట్‌కి కావలసిన డిపాజిట్స్ మరి బ్యాంకుకు కట్టాలి. మరి డీలర్ దగ్గరకు వెడితే ఈ ఎమౌంట్ కాకుండా ఇంకో రు. 50 వేలు. రు. 60 వేలు ఎక్కువ కట్టవలసి వస్తుంది. అందుకని మీకు ఒక సలహా ఇస్తున్నాను. ఈ ట్రాక్టర్ లోనింగ్ కాని, డీలర్‌షిప్ కాని ఎప్పుడు డీలర్స్‌కి ట్రాక్టర్స్ వస్తాయి అనేది కంపెనీ నుంచి మీ బ్యాంకుద్వారా తెలుసుకోవాలి. ఈవేళ బ్యాంకు లోన్ శాంక్షన్ చేస్తే ఆ చెక్ తీసుకొని డీలర్ దగ్గరకు వెడితే ఇప్పుడు లేదండీ ఇంకో రెండు మూడు నెలలకు వస్తుంది అంటాడు. అదే మనము దొంగదారిన వెళ్ళి ఇంకో రు. 10 వేలు, రు. 15 వేలు ఇస్తాము అంటే వెంటనే ట్రాక్టర్ వస్తుందని ఇచ్చేస్తాడు. రైతు భూమి తాకట్టుపెట్టి వడ్డీతో సహా కట్టవలసిన రుణం అయితే ఏదో లాభం వస్తున్నట్లుగా ఉద్యోగస్థులు ప్రవర్తిస్తున్నారు. అలా కాకుండా అటు డీలర్స్‌ను మీరు కంట్రోలులో పెట్టుకోవాలి. ఎందుకంటే ట్రాక్టర్ అనేది కేవలం వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. కాబట్టి అటు డీలర్స్‌ని కూడా గవర్నమెంటు దృష్టిలో పెట్టుకొని, అలాగే కోపరేటివ్ డిపార్టుమెంటు ఏ డీలర్‌కు నెలకు ఎన్ని ట్రాక్టర్స్ వస్తున్నాయో, ఎవరెవరిక ఇస్తున్నారో అనేది మీరు అదుపులో పెట్టుకోవాలని నేను మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఇటు అగ్రికల్చర్ స్కీడ్ కాని మీరు ఇచ్చే లోన్స్ కేవలం బండి ఎడ్లకు ఇస్తున్నారు. లేక పాడి గేదెలు, కోళ్ళు పెట్టుకోడానికి లోన్స్ ఇస్తున్నారు. మీరు ఇచ్చే లోనింగ్ ఎమౌంట్ ఎంత, దానలో రైతు షేర్ కేపిటల్ ఉండాలి. అయితే ఇవన్నీ కాదు, ఒక బండ, ఎడ్లు తయారు చేయాలి అంటే కనీసం రు. 28 వేలు రు. 30 వేలు అవుతుంది. మీరు ఇచ్చే లోన్ మొత్తం కలిసినా రు. 8 వేలు. రు. 9 వేలు ఉంటుంది. దీనిలో రైతు షేర్ కేపిటల్ కట్టాలి. ఇది కాకుండా రైతు తరువాత వేరే అప్పు తీసుకొని, మూడు నాలుగు శాతం వడ్డీకి అప్పు తీసుకొని ఈ బండి, ఎడ్లు తయారు చేసుకోవాలి. అందుకని మీరు లోనింగ్ ఎమౌంట్ పెంచండి. అదేవిధంగా పాడిగేదెలకు కూడా మీరు ఇచ్చే ఎమౌంట్ చాలదు. అదే కాకుండా మీరు కొన్ని నిబంధనలు పెట్టారు. ఇది ఎక్కడో సంత ఉంటే ఆ సంతలో కొంటేనే మేము లోనింగ్ ఇస్తాము అంటారు. ఆ సంతకు వ్యవసాయ అధికారులను తీసుకుపోవాలి. బ్యాంకు అధికారులను తీసుకుపోవాలి, వెటర్నరీ డాక్టర్‌ను తీసుకుని వీరందరికి కావలసిన ముడుపులు ఇవ్వాలి. ఇవన్నీ ఇచ్చినప్పుడు

రైతులకు లోన్ శాంక్షన్ అవుతుంది. మరి ఇవన్నీ కూడా తిరిగి అతను వడ్డీతో సహా కట్ట వలసిన పరిస్థితి ఉంది. అందుకని మీరు, కోపరేటివ్ డిపార్ట్మెంటు అధికారులు రైతుకు కావలసిన రుణం అతను పొలం తాకట్టుపెట్టి తీసుకుంటున్నాడు కాబట్టి పూర్తిగా వెంటనే ఇచ్చేయండి. అదే ఒక ప్రభుత్వోద్యోగికి గాని, పారిశ్రామికవేత్తకుగానీ, అప్పు కావాలంటే 12.00
పై అధికారికి ఒక అప్లికేషన్ పెట్టుకొంటే వెంటనే 'శాంక్షన్' అంటున్నారు. ఆ డబ్బుతో మ.
అతను పిల్లల పెళ్లిళ్లు చేయవచ్చు. పిల్లల్ని పై చదువులు చదివించవచ్చు లేదా ఇల్లు కట్టుకోవచ్చు. కాని ఇక్కడ మాత్రం కొన్ని నిబంధనలు పెట్టాం. ఫలానా వాటికి మాత్రమే లోన్ ఇస్తామంటున్నాం, మిగతా వాటికి లేదు అంటున్నాం. ఇది ఎంత దురదృష్టకర పరిస్థితో మీరు ఆలోచించండి. మా ఏరియాలో కొన్ని ప్రైమరీ కోఆపరేటివ్ సొసైటీస్ ఉన్నాయి. అవి అవినీతి భాగవతంలో కూరుకుపోయినా అనేక సంవత్సరాలుగా వాటిని పట్టించుకొనే నాధుడు లేడు. ఫలితంగా రైతులు ఋణాలు రాక అల్లాడిపోతున్నారు. మా గన్నవరం మండలంలోని ఒక గ్రామంలో గత సొసైటీ 1983 లో సిక్ అయింది. అది అవినీతి భాగవతంలో కూరుకుపోతే నేను శాసనసభ్యుడిగా వుండి అక్కడి అవినీతిని బయటపెట్టి ఆ సొసైటీస్ సూపర్‌సీడ్ చేయించాను. కాని దురదృష్టవశాత్తూ ఆ సొసైటీ పరిస్థితి ఈనాటి వరకూ అట్లాగే ఉంది. సొసైటీల బైలాస్‌లో క్లియర్‌గా ఏమని ఉంది అంటే ఏ సొసైటీలో నైనా ఉద్యోగస్థులుగానీ లేక సెక్రటరీగాని అవినీతికి పాల్పడినా, ఇంకెవరు పాల్పడినా ఆ మొత్తం బాధ్యత అధ్యక్షుడిపై, పాలకవర్గంపై ఉంటుంది. ఇది ఎంత దురదృష్టమో ఆలోచించండి. లోన్ శాంక్షన్ కావాలంటే ఆ సొసైటీ అనుమతి పొందాలి, తరువాత అక్కడ ఉన్న కోఆపరేటివ్ బ్యాంక్ అనుమతి పొందాలి. జిల్లా అధికారుల అనుమతి పొందాలి. వీరెవర్రి ప్రమేయం లేకుండానే ఒకసారి లోన్ తీసుకొన్న వ్యక్తికి, ఆ లోన్ ఎమవుంట్ రికవరీ కాకుండానే రెండవసారి లోన్ ఇస్తారా? లోన్ రికవరీ కాకముందే రెండవసారి, మూడవసారి, నాలుగవసారి, ఐదవసారి కూడా లోన్స్ ఇస్తున్నారు. అక్కడ ఆడిటర్స్ ఉండరా; దీనిలో వారికి ప్రమేయం ఉండదా; అక్కడ ఉన్న సూపర్‌వైజర్ ప్రమేయం ఉండదా? కోఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ప్రమేయం ఉండదా? అట్లాగే జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ ప్రమేయం ఉండదా? అవినీతిలో వీరందరి ప్రమేయం ఉన్నప్పుడు మీరు పట్టుకొనేది ఎవరిని? సొసైటీ ప్రెసిడెంట్‌నో లేక పాకలపక్ష సభ్యులనో పట్టుకొంటున్నారు, మీ అధికారులను వదలిపెడుతున్నారు, ఇది చాలా దురదృష్టకరమైన పరిస్థితి. అందువల్ల బైలాస్‌ను ఎమెండ్ చేయవలసిన అవసరం ఉంది. అవినీతికి ఎవరు బాధ్యులు. ఒకసారి ఇచ్చిన లోన్ ఎమవుంట్ రికవర్ కాకముందే రెండవసారి, మూడవసారి, నాలుగవసారి, కూడా లోన్స్ ఇస్తున్నారంటే దీనికి బాధ్యులు ఎవరు? అక్కడ ఉన్న ఆడిటర్స్ నిద్రపోతున్నారా? అందర్నీ పనిష్‌చేస్తే తప్ప ఈ అవినీతి భాగవతంనుంచి సొసైటీలు బయటపడవు. ఇప్పటికైనా కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ మేలుకోవడం మంచిదని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

తప్ప ఈ అవినీతి భాగవతంనుంచి సొసైటీలు బయటపడవు· ఇప్పటికైనా కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ మేలుకోవడం మంచిదని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను·

శ్రీ యన్· సత్యనారాయణరావు(అవనిగడ్డ):– అధ్యక్షా, ఈ డిమాండ్ మీద మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు ప్రప్రథమంగా మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను· ఈ డిమాండ్‌ను చూస్తే ఇది తిరోగమనాన్ని సూచిస్తోందే తప్ప పురోగమనాన్ని చూపించడం లేదు· నిధుల విషయంలో చాలా కుదింపు జరిగింది· ఈనాడు రాష్ట్ర జనాభాలో 75 శాతం మంది వ్యవసాయదారులు ఉన్నారు· వారు వ్యవసాయం మీదనే ఆధారపడి బ్రతుకుతున్నారు· రాష్ట్రానికి వచ్చే నికరాదాయంలో 42 శాతం వ్యవసాయం మీద, దానికి సంబంధించిన శాఖలమీదా వస్తుంది· అయినప్పటికీ వ్యవసాయంపై కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని అశ్రద్ధ వహించి దానిని చిన్నచూపు చూడడం జరుగుతోంది· నిజం చెప్పాలంటే కేంద్రంయొక్క వినూత్న ఆర్థిక విధానంవల్ల ప్రప్రథమంగా రైతులమీదే భారం పడుతోంది· ఎందుకంటే సబ్సిడీలు గానీ, కేటాయింపులుగానీ లేకపోవడం వల్ల దాని ఫలితం ఏమిటంటే ఎరువుల ధరలు పెరగడంవల్ల, అట్లాగే పెస్టిసైడ్స్ ధరలు పెరగడం, అవి రైతులను ఎంతో దెబ్బతీశాయి· ఈ విధంగా అనేక రకాలుగా అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్రప్రభుత్వం చిన్నచూపు చూడడంవల్ల రైతాంగం దెబ్బతినే పరిస్థితి వచ్చింది· దానిఫలితం ఏమిటంటే సంవత్సరం సంవత్సరానికి దిగుబడులు తగ్గిపోతున్నాయి· 1991–92లో 123 లక్షల టన్నుల ఆహారధాన్యాలు పండించడం జరిగింది· 1992–93లో 140·10 లక్షల టన్నులు పండించాలని ప్రతిపాదిస్తే 113 లక్షల టన్నులు రావడం జరిగింది· 1993–94లో 145·50 లక్షల టన్నులు ప్రతిపాదించారు· అయితే ఎంత పంట వస్తుందో అనుమానంగా ఉంది· అసలే ఉత్పత్తి తగ్గిపోతుంటే కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కూడా కేటాయింపులు తగ్గించడం, సబ్సిడీలు తగ్గించడం – ఈ రకంగా అన్యాయం చేస్తుంటే రైతాంగం ఎటుపోవాలో అర్థం కావడం లేదు· ఈ విధంగా రైతులపై శీతకన్ను వేయడంవల్ల రైతాంగం చాలా దెబ్బతింటున్నారు· ఇకపోతే ఈ డిమాండ్‌లో విధానాలు, పథకాల గురించి ఏమీ పేర్కొనలేదు· విధానాలపై మార్పులేమీ సూచించలేదు· ఒక అధిక దిగుబడి వంగడాల గురించి మాత్రం సూచించారు· అధిక దిగుబడి వంగడాలు కూడా 23 జిల్లాలలో కేవలం 6 జిల్లాలకు మాత్రమే 75 పర్సెంట్ మదింపు వచ్చింది· ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, నల్లగొండ, ఈ ఆరు జిల్లాలకు మాత్రం ఇవ్వడం జరిగింది· మీ వ్యవసాయ విధానంవల్ల దిగుబడి సంవత్సరం సంవత్సరానికి తగ్గిపోతోంది· మీ విధానం దుర్భిక్ష పరిస్థితులకు దారితీసేదిగా ఉంది తప్ప అభివృద్ధిని సాధించేందుకు దోహదపడేలా లేదు· వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నెగ్లెక్ట్ చేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాను· ఇది ఎందుకు చెపుతున్నానంటే మన రాష్ట్రంలో 1990లో 6 కోట్ల 50 లక్షల జనాభా వుంటే అది 2000 సంవత్సరం నాటికి 1 కోటి 10 లక్షలకు పెరిగే అవకాశం ఉంది· మీకు తెలుసు· జనాభా పెరుగుదల జామెట్రిక్ ప్రపోర్షన్‌లో ఉంటే ఫుడ్ ప్రొడక్షన్ అనేది అర్థమెటిక్ ప్రపోర్షన్‌లో ఉంటుంది· అంటే జనాభా 1 నుంచి 2, 2 నుంచి 4, 4 నుంచి 8 – ఇలా పెరిగితే ఫుడ్ ప్రొడక్షన్ మాత్రం 1, 2, 3, 4 – ఇలా అర్థమెటిక్ ప్రపోర్షన్‌లో ఉంటుంది· అంటే రెండువేల సంవత్సరం నాటికి అప్పటి జనాభాతో పోల్చిచూస్తే ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గి కరువు కాటకాలు ఏర్పడే ప్రమాదం ఉంది· ఎక్కువ నిధులు కేటాయించి ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంచకపోతే

దుర్భిక్షం ఏర్పడి ఆకలి మరణాలు కూడా సంభవించే ప్రమాదం ఉందని మనవిచేస్తున్నాను. మనరాష్ట్రంలో 1.50 లక్షల హెక్టార్ల మామిడితోటలు ఉన్నాయి. ఏ రాష్ట్రంలోనూ ఇంత విస్తారమైన మామిడితోటలు లేవు. కాని దురదృష్టవశాత్తూ మన ఆదాయం తక్కువ. అందుకు కారణం సరైన పెస్టిసైడ్స్ లేకపోవడం, సరైన పెట్టుబడులు పెట్టకపోవడమేనని మనవిచేస్తున్నాను. అంతేకాక మనరాష్ట్రంలోని కరువు ప్రాంతాలలో 3.12 లక్షల హెక్టార్ల బీడు భూమి ఉంది. ఆ భూములలో మామిడితోటలుగాని, జామ, దానిమ్మ తోటలు పెంచవచ్చు. మహారాష్ట్రలో సబ్సిడీ ఇవ్వడంవల్ల అక్కడ ఒక్క సంవత్సరం కాలంలోనే 2.5 లక్షల హెక్టార్లలో మామిడితోటలు పెంచడం జరిగింది. ఆ విధంగానే కరువు ప్రాంతాలలో కూడా సబ్సిడీ ఇచ్చినట్లయితే మామిడి, దానిమ్మ, నారింజ, తదితర పండ్ల తోటలను పెంచి మనం అభివృద్ధి చెందవచ్చునని మనవిచేస్తున్నాను. ఇక వ్యవసాయ రంగంలో ఇన్సూరెన్స్ గురించి చెప్పాలి. కోఆపరేటివ్ లోన్ తీసుకొన్నప్పుడు ప్రతి రైతూ ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టాలి. కాని మనదగ్గర వున్న నిబంధనలు ఏమిటంటే ఒక మండలంలో వున్నవారంతా ఒప్పుకొంటేనేగాని అందుకు అవకాశం లేదు.

ఎందుకంటే సైక్లోన్ వస్తే మండలాల్లో ఎంతో నష్టం వస్తుంది. ఇన్సూరెన్స్ 12.10
రావడం లేదు. దానికి ఏక్టు పాసు చేయాలి. రైతులకు లాభం కలగడం లేదు. ఆంధ్ర మ.
దేశంలో ప్రత్తి, పొగాకు రైతులు ఎట్లా వున్నారో తెలుసు. వారి బాధలు తెలుసు. ఆ రకంగానే ఫిషరీస్ విషయం – నూలు గాని, పరికరాలు గాని సమయంలో అందడం లేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆ వసతులను ఏర్పరచి వారికి కావలసిన ఇండ్లు, పడవలు, నూలు సప్లయి చేయాలని కోరుతున్నాను. తరువాత, కోస్టల్ ఏరియాలో కొన్ని వేల ఎకరాలు వున్నది. దానిమీద మత్స్యకారులు ఎప్పటినుంచో ఆధారపడి అక్కడ జీవిస్తున్నాడు. కాని, యీ మధ్య పెద్దపెద్ద ఇండస్ట్రియలిస్టులకు యివ్వాలని ప్రయత్నం జరుగుతున్నది. అది అన్యాయం. వారు ఆశపడి ఉన్నారు. ఆ భూమి మీద ఎవరు అయితే వున్నారో వారికి సపోర్టు చేయాలి. వారికి సహాయం చేయాలి. రొయ్య చెరువులు, చేపల చెరువులు మీద మత్స్యకారులు అభివృద్ధి చెందేటట్లు చూడాలి. వారందరు కూడా అభివృద్ధి చెందాలి. కోస్టల్ ఏరియాలో ప్రతి మత్స్యకారునకు ఇళ్లు కేటాయించాలి. సైక్లోన్ సెంటర్స్ వుండాలి. లింకు రోడ్సు ఏర్పాటుచేయాలి. దానివల్ల వారి వ్యాపారాలకు అనుకూలంగా వుంటుంది. నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. రాజేశ్వరరావు:– నేను పార్టీపరంగా ఒక్కన్నే మాట్లాడుతున్నాను. కాబట్టి, నాకు కనీసం ఒక అర్థగంట అయినా సమయం యివ్వాలి. మనం అనేక సమస్యల మీద మాట్లాడుతున్నప్పుడు డిమాండుమీద మాట్లాడండని సలహా యిచ్చారు. మీద్వారా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయాలని ఆలోచిస్తున్నాను. ప్రధానంగా 75 శాతం పాప్యులేషన్ వ్యవసాయం మీద, వ్యవసాయానికి సంబంధించిన ఇతర పనులమీద మనం ఆధారపడి వున్నాం. ఇండిపెండెన్సు వచ్చిన 46 సంవత్సరాల తరువాత ఇంకా వ్యవసాయం మీద ఎంతవరకు అయితే ప్రగతి, పురోగతి సాధించాలో అంత సాధించలేదు అనిపిస్తోంది. ఇప్పటికి కూడా ఏడ్ఓల్డు బండి, నాగలి వాటిని ఇవాళ గ్రామాలలో వాడుతున్నారు. మధ్య

తరగతి గానీ, ఇంకా సన్నకారు, చిన్నకారు రైతులు ట్రాక్టర్లను కొనుక్కునే పరిస్థితి లేక నాగళ్లమీద ఆధారపడి ఉన్నారు. వీటిని ఇంప్రూవ్ చేయాలనే ఆలోచన – మెకన్నైజ్డ్, సెమిమెకన్నైజ్డ్ ఇంప్లిమెంట్సు వీటి విషయంలో ప్రభుత్వం కాన్‌సన్‌ట్రేట్ చేయాలని వ్యవసాయశాఖ మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఎందుకో యీ మధ్య ఫుడ్‌గ్రెయిన్ ప్రొడక్షన్ మీద ప్రతి సంవత్సరం కేటాయింపులు తగ్గిస్తున్నారు. Foodgrains production during 1991-92 was 12.43 crores; during 1992-93 it was 10.47 crores and this year it decreased to 9.84 crores. అంటే ఫుడ్ గ్రెయిన్ ప్రొడక్షన్‌లో యిప్పటికే స్వయం సమృద్ధి సాధించామనే ఆలోచనతో తగ్గిస్తున్నారా? ఎందుకు? ప్రభుత్వం ఆలోచన ఏమిటి? ఒకవేళ ఎప్పుడు అయినాసరే అడ్వర్సు సీజనల్ కండిషన్స్ వస్తే నానా యిబ్బందులకు గురి కావలసి వస్తుంది. కాబట్టి, ఏ పరిస్థితుల్లో కూడా దీనికి కేటాయింపులు తగ్గించకుండా చూడాలని మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఆయిల్ సీడ్స్‌కు తగ్గించారు. క్రాప్ ఇన్స్యూరెన్స్‌కు తగ్గించారు. యివన్నీ ముఖ్యమైన ప్రధానమైన అంశాలు – అడ్మినిస్ట్రేషన్ మీద మాత్రం పెంచేస్తున్నారు. కాని అవసరమైన రంగాలకు కేటాయింపులు తగ్గిస్తున్నారు. దీనివల్ల అల్టిమేట్‌గా మనం దెబ్బతినే ప్రమాదం ఉంది. ఫుడ్‌గ్రేన్ ప్రొడక్షన్, ఆయిల్ సీడ్స్ ప్రొడక్షన్ నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో, నాన్‌ప్రొడక్షన్ ఐటెమ్స్ మీద కేటాయింపులు పెంచుతున్నారు. దీన్ని గమనించాలని మీద్వారా మనవిచేస్తున్నాను. లాండు లాబ్ అనేది ఎంతవరకు పనిచేస్తున్నదో ఆలోచించాలి. సరిగ్గ ఇంప్లిమెంటు కావడంలేదు. మన లాబ్ ఎక్స్‌పరిమెంట్సు ఫలితాలు రైతులు అనుభవిస్తున్నారా? లాబ్‌లో జరిగే పరిశోధనలు తీసుకుపోయి ఎగ్రికల్చరు ఆఫీసర్సు ఎంతవరకు పనిచేస్తున్నారు. ఎగ్రికల్చరు ఆఫీసర్సు వ్యవసాయ పద్ధతుల గురించి, క్రిమి సంహారక మందుల గురించి సలహాలు యివ్వకపోవడం మూలంగా, వారు మండలాలలో డి.ఆర్.డి.ఎ. ఐ.ఆర్.డి.పి. లెక్కలు, ఎస్.సి. బెనిఫిషరీస్‌ను ఐడెంటిఫై చేయడం యిది వారు చేస్తున్న పని. గ్రామంలో తిరిగి ఏరకమైన పంట, ఏ రకమైన మందులు, ఎరువులు వాడాలో వారు సలహా యివ్వడం లేదు. మండల్ ఆఫీసులో ఐ.ఆర్.డిపి, డి.ఆర్.డి.ఎ. ఇతర గవర్నమెంటు స్పాన్సర్ చేసిన స్కీమ్స్ ఏవి అయితే ఉన్నాయో వాటిని చూస్తున్నారు. మన పరిశోధనా కేంద్రాలలో జరిగే పరిశోధనల మీద అందరికీ రీఓరియంటేషన్ క్లాసెస్‌పెట్టి ఎప్పటికప్పుడు ప్రయోగాత్మకంగా, ప్రాక్టికల్‌గా యివన్నీ తీసుకొని రైతులకు చెప్పేవిధంగా ఆలోచించాలి. అదేవిధంగా టి.వి. రేడియో ద్వారా ప్రచారం చేస్తున్నాము. ఎడ్వాన్సు ఎగ్రికల్చరు గురించి చెప్తున్నాము. మీకు కూడా గ్రామాల్లో వున్న పరిస్థితి తెలియంది కాదు. సాయంత్రం 6 గంటల తరువాత చూపుతున్నారు. రైతులు దినం అంతా కష్టపడతారు. వారు కార్యక్రమంలో నిమగ్నమై వున్నప్పుడు, ఆ సమయంలో టి.వి.లో చూపిస్తే ఎక్కువ ఎట్రాక్టు చేయకపోవచ్చు. ప్రభుత్వం, అధికారులు దీన్నై ఆలోచించాలి. ఏ టైమ్ అయితే ఎక్కువ రైతులు, రైతు కూలీలు టీవి చూడడానికి వీలవుతుందో ఆ టైమ్‌లో వ్యవసాయ క్షేత్రానికి సంబంధించిన ప్రగతిని చూపాలి. ఇవాళ వ్యవసాయ ధరలు చూస్తే, అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్నట్లుగా ఉన్నది. వ్యవసాయదారుడు వేరుశనగ అమ్మితే తక్కువ ధర, అదే పల్లి నూనె కొంటే ఎక్కువ ధర చెల్లించాలి. పత్తి అమ్మితే ధర తక్కువ? మిర్చి అమ్మితే ధర తక్కువ? పసుపు అమ్మితే ధర తక్కువ, యివన్నీ కొంటే ధర ఎక్కువ. మళ్లీ అవసరం వుండి కొంటే

విపరీతమైన ధర. ఇవాళ రైతు పండించిన పంటను మార్కెట్‌లో కొనుగోలుదారు ఏ ధర చెప్పితే ఆ ధరకు యివ్వడం జరుగుతున్నది. రైతులు యిన్ని నెలలు 7 నుంచి 8 గంటలు కష్టపడి, భార్యా పిల్లలకు దూరంగా వుండి, చేను దగ్గర ఉండి, కష్టపడి పండించిన పంట తనకు యిష్టం వచ్చిన ధరకు అమ్ముకునే పరిస్థితిలేదు. వారిమాట వినే పరిస్థితి లేదు. కొనుగోలుదారు మాటనే నడుస్తుంది. బిజినెస్ వర్గాలవారి మాట నడుస్తుంది. అంటే వ్యవసాయదారునకు ఎక్కడ కూడా మార్కెట్ అవకాశం లేకుండా పోయింది. గిట్టుబాటు ధర, మద్ధతుధర గురించి గౌరవనీయులు వ్యవసాయశాఖ మంత్రిగారు చెప్పారు. గిట్టుబాటు ధరపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? ఇవాళ ఆయిల్‌సీడ్స్ ప్రొడక్షన్ పెరగాలని మనం పెద్ద ఎత్తున బూస్టు అప్‌చేశాము. ఎక్కడ పెరిగింది? పల్లీగాని, సన్‌ఫ్లవర్‌గాని పెరిగిన తరువాత ఆయిల్ ఇంపోర్టు చేసుకున్నాం. దానివల్ల నూనెగింజలు ధర విపరీతంగా తగ్గిపోయింది. రైతులు నానా అగచాట్లకు గురి అయ్యారు. 350-450 రూపాయలు క్వింటాలుకు లేదు. పల్లీనూనె 28-30 రూపాయలకు వున్నది. వ్యాపారస్థులు దోచుకుంటున్నారు. దీనిమీద ప్రభుత్వం తగిన చర్య తీసుకోవడానికి ఎందుకు విఫలమవుతున్నది? ఏ రకమైన దోపిడీకి గురికాకుండా ప్రభుత్వం రక్షిస్తుందా అని నేను మీద్వారా అడుగుతున్నాను. గౌరవనీయులు శ్రీ జానారెడ్డిగారు తెలంగాణా ఫోరమ్ కన్వీనర్‌గా వున్నారు. ప్రత్యేకంగా యీ విషయం వారికి మనవిచేస్తున్నాను. ఎగ్రికల్చరు యూనివర్శిటీ ఏది అయితే వున్నదో అది మొత్తం రాష్ట్రానికి సంబధించింది. ఎగ్రికల్చరు యూనివర్శిటీలో కొన్ని తారతమ్యాలున్నాయి. ఉదాహరణకు రీసెర్చి యూనిట్లు 47 ప్రాంతాలలో వున్నాయి. ప్రాంతీయ విబేధాలు ఇక్కడ మాట్లాడడం కాదు. యీ తారతమ్యాల గురించి తగిన చర్య తీసుకోవాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. అగ్రికల్చర్ రీసెర్స్ యూనిట్స్ ఆంధ్ర ఏరియాలో 47 ఉంటే తెలంగాణాలో 17 ఉన్నాయి. ఈ రేషియో తగ్గించడానికి మీరు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణాలో 40 శాతం రైతు కూలీలు ఉన్నారు. పాపులేషన్ 40 శాతం ఉంది. ఈ దామాషా మీద అగ్రికల్చర్ రీసెర్చి స్టేషన్స్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా 12.20 మ.
అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కాలేజీలు ఇవి సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ వీటన్నిటినీ కాపాడు కోవాలి. వీటిని కాపాడుకోలేకపోతే కేంద్రప్రభుత్వం తరలించే ప్రమాదం ఉంది. అదే విధంగా వాటర్ షెడ్ ప్రోగ్రాంకి కూడా కేంద్రప్రభుత్వం కొంత సబ్సిడీ ఇస్తుంది. వీటి అన్నిటిని ఎఫెక్టీవుగా ఇంప్లిమెంటు అయ్యేట్టు చూడాలి.

డైరీ డెవలప్‌మెంట్ అండ్ యానిమల్ హస్బెండరీ విషయానికి వస్తే, మా పార్టీ ఉప నాయకుడు, శ్రీ రవీంద్రనాథరెడ్డి స్పష్టముగా చెప్పడం జరిగింది. యానిమల్ హస్బెండరీ అదనపు సంచాలకులు కొన్ని అవకతవకలకు పాలుపడినట్లు చెప్పినా ఇంతవరకూ ఏ రిప్లయి రాలేదు. డా. పాండురంగారావు, గత సంవత్సరం మంజూరు ఇచ్చిన వాటికి ఒక కోటిరూపాయల మందులు కొన్నారు. లాస్టు ఇయర్ ఇంప్లిమెంట్ కాలేదు. లాస్టు యియర్ హాస్పిటల్ ఇంతవరకూ ఓపెన్ కాలేదు.

ఛైర్మన్:- ఆ విషయం గురించి గతంలో నేను 10 నిమిషాలు ఇచ్చాను. ఇంకో విషయానికి వెళ్ళండి.

శ్రీ టి. రాజేశ్వరరావు:- ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు రైతులకుప్రధానంగా కావలసినవి. విత్తనాల సంస్థ సరిగా పనిచేస్తున్నదా? లేదా? స్టేట్ సీడ్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఎన్నో సందర్భాలలో మొలకెత్తిన విత్తనాలు సప్లయిచేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వాటిపై విచారణ జరిపి సరైన విత్తనాలు సప్లయి చేసేట్లు ప్రభుత్వం చూడాలి. డి.ఎ.పి. గురించి, పొటాష్ గురించి మాట్లాడుకొన్నాము. కేంద్రప్రభుత్వము ప్రయత్నం చేసి టన్నుకు 1000 రూపాయలు తగ్గించి దిగుమతి చెయ్యాలని చెపితే ప్రయత్నిస్తామని మంత్రిగారు అన్నారు. ఈ వెయ్యి రూపాయలు తక్కువ కొరకు దిగుమతి చేసుకొనే విషయంలో పెద్ద కుంభకోణం జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. మొత్తం జిల్లాలో 13 టెండర్లు వేశారు. లోయస్టు టెండర్లు ఉన్న వాళ్లకు కాదని, ఎక్కువ టెండర్లు ఉన్న వాళ్లకు ఇచ్చారు. అదేవిధంగా వాళ్లకు బ్యాంకు గ్యారెంటీ లేకుండా ఉన్న వారికి ఇవ్వడం జరిగింది. ఇందులో ఆశ్రిత పక్షపాతము జరిగింది. మీకు సంబంధించిన వారు కాబట్టి వాళ్లకు సహాయపడడానికి ప్రయత్నం చేశారా? మరి వి.బి.సి. ఫెర్టిలైజర్ కంపెనీ...

Chairman:- That issue has been elaborately discussed and one senior IAS Officer was appointed to enquire into the matter. Already it is in force. We have already discussed. కొత్త విషయాలు చెప్పండి.

శ్రీ టి. రాజేశ్వరరావు:- ప్రతిపక్ష నాయకులను సమావేశ పరిచి లీడర్స్ ముందు పెడతామని మంత్రిగారు హామీ ఇచ్చారు. ఏమైనది? ఇప్పుడు వాళ్లకు వెయ్యి రూపాయలు తగ్గించుతామని చెప్పారు. గ్రామాలలో ఆ పరిస్థితి లేదు తగ్గించి అమ్మడం లేదు. ఏ రకమైన ప్రభావము లేదు. కావాలంటే మా వరంగల్ మార్కెట్‌లో నిన్ననే తెలుసుకొన్నాను, సార్ యామ్ రెడీ టు ప్రూవ్.

శ్రీ కె. జానారెడ్డి:- మేము తగ్గించిన ధరకంటే ఈ రోజు మార్కెట్‌లో ఇంకా 10, 20 రూపాయలు తక్కువ ఉంది. మీరు ఎక్కడైనా పోయి కొనుగోలు చేసి శాసనసభలో ప్రశ్నిస్తే బాగుంటుంది. 344 రూపాయలకు నిర్ణయించిన సబ్సిడితో కానీ ప్రివేలింగ్ 310 నుంచి 320 రూపాయలు ఉంది. డి.ఎ.పి. ఇంతకంటే తక్కువ ఇస్తామన్నా తీసుకొనే పరిస్థితి ఉంది. ఇట్ ఈస్ ఎ ఆక్చువల్ థింగ్ కాల్షియం కి సబ్సిడి ఇచ్చింది. కాదు అది కంట్రోల్ ప్రైస్. అక్కడక్కడ బ్లాక్ మార్కెటింగ్ జరుగుతోంది. అందుకని అవసరమైన దాడులు జరుగుతున్నాయి. మీరు ఖచ్చితమైన సమాచారం అందచేస్తే చర్యలు తీసుకొంటాము.

శ్రీ టి. రాజేశ్వరరావు:- తప్పకుండా అందిస్తాము. ఆపరేషన్ ఫ్లడ్ ప్రోగ్రాం క్రింద ఇప్పటికి ఫేజ్ 1, 2, 3, ఇప్పటికి కూడా మన జిల్లాలో కవర్ కాలేదు. అనంతపూర్, మెహబూబ్‌నగర్, వరంగల్ ఇవన్నీ కూడా కవర్ కాలేదు. అదేవిధంగా అన్ని గ్రామాల నుంచి పశువులకు మేత దొరకని కారణంగా వాటిని వధ శాలలకు పంపుతున్నారు. ఈ రోజు అల్‌కబీర్ లాంటి వధశాలలకు వేలాది పశువులు మన హైదరాబాదుకు వస్తున్నాయి.

అల్‌కబీర్‌కు ఇంతకుముందు ట్రియల్ రన్ కంప్లీట్ అయ్యేవరకు పర్మిషన్ ఇవ్వమని అన్నారు. కాని ఇది ప్రివిలేజ్ మోషన్ క్రింద వస్తుంది. ఎందుకంటే ట్రియల్ రన్ కాకుండా, కంప్లీట్ కాకముందే పర్మిషన్ ఇచ్చారు. రోజుకు వేలాది పశువులు కోతకు గురి అవుతున్నాయి. వాతావరణ పరిస్థితులు మారిపోతున్నాయి. సహజత్వం పోయే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితులను ప్రభుత్వం ఆలోచించి అల్ కబీర్ రాకుండా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందా? లేదా? అడుగుతున్నాను. అదేవిధంగా మహబూబ్‌నగర్‌లో షిప్ పాపులేషన్ ఎక్కువ అక్కడ షిప్ పాపులేషన్ ఉన్న దామాషాలో వెటర్నరీ సెంటర్లు కానీ, రీసెర్చి సెంటర్లు కాని లేవు ఈ విషయమై ప్రభుత్వం ఆలోచన చేయడం లేదు.

ఛైర్మన్:- నేను అబ్రిప్ట్‌గా ఇచ్చాను. టైం సద్వినియోగం చేసుకోవాలి. మీరు కూర్చోండి.

శ్రీ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, అదేవిధంగా ఈ వెటర్నరీ సర్జన్‌లు అప్పాయింటుమెంటు సిక్స్‌పాయింటు ఫార్ములా ప్రకారంగా కాకుండా వేరే రీజియన్‌లో వాళ్లకు ఇస్తున్నారు. ఈ ప్రాంతములో వాళ్లకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతున్నాయి కాబట్టి ఈ విషయం గమనించాలని మనవిచేస్తున్నాను.

అదేవిధంగా ఫారెస్టు, దీని గురించి చాలామంది చెప్పారు. నేను కేవలం ఇక్కడ ఉన్న చీఫ్ కన్సర్‌వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఏమి చేస్తున్నారన్న విషయం చెపుతున్నాను. నలుగురిని బైపాస్ చేసి ఆయనకు ప్రమోషన్ ఇచ్చారు. ఎందుకంటే ఆయన ఎఫెక్టివ్‌గా పనిచేస్తారని Because he belongs to Chittor District, all offices have been shifted to Chittoor. Bio-technology Centre has been shifted to Tirupathi; Environmental Complex has been shifted to Chittoor; Mechanised Plantation Unit has been shifted to Chittoor; Shelter Bed Plantation Unit has been shiften to Chittoor; and School of Forestry has been shifted to Tirupathi అంటే ఒక అధికారి 12·3 ఒక జిల్లాకు సంబంధించినవాడు అయితే ఆ జిల్లాలో - అంటే చిత్తూరులో మొత్తం ఆఫీసు మ. లన్నీ ఉంటే ఎట్లా చిత్తూరు జిల్లాలోకంటే ఎక్కువ అడవులు వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఈస్ట్ గోదావరి, విశాఖపట్టణం జిల్లాలలో ఉన్నాయి. అక్కడ అడవులు తరిగి పోతున్నాయి. కొందరు అడవుల్ని కొట్టివేస్తున్నారు. అక్కడ తరిగిపోతున్న అడవుల్ని పెంచాలి తప్ప చిత్తూరు జిల్లాలో అభయారణ్యాన్ని ఏర్పాటుచేశామనో లేక ఇంకో కారణం చెప్పో మొత్తం ఆఫీసులనన్నింటినీ అక్కడికి షిఫ్ట్‌చేస్తే ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి వచ్చే ప్రమాదం ఉందని మనవిచేస్తున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- అధ్యక్షా, ఫారెస్ట్ మినిస్టరుగారు లేరు...

ఛైర్మన్:- కోఆపరేషన్ మినిస్టరుగారు వ్రాసుకొంటున్నారు. వారు పాస్‌అన్ చేస్తారు.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అదేవిధంగా రాష్ట్రంలో 63,580 చదరపు కిలో మీటర్ల ఫారెస్టు ఉంటే అందులో 48% అంటే 29,013 చ.కి. వైశాల్యం కలిగిన అడవులు తెలంగాణాలో ఉన్నాయి. అదేవిధంగా టేక్ ప్లాంటేషన్ తీసుకొంటే - Out of 86,160 hectares, 56,738 hectares are in Telengana area. దాని వాల్యూ సుమారు 20కోట్ల రూపాయలు. అట్లాంటప్పుడు ఇక్కడ యూనిట్స్ ఉండాలి కాని ఆ యూనిట్స్ అన్నిటినీ డైవర్ట్‌చేసి చిత్తూరుకు తీసుకు పోతామంటే ఎట్లా? ఈరోజు ఫారెస్ట్‌లో లాభం కలుగుతోంది అంటే తునికాకువల్ల లాభం కలుగుతోంది. ఈ తునికాకు తెలంగాణా ప్రాంతంలో ఉంది. తునికాకు వల్ల ప్రభుత్వానికి 15 కోట్ల రూపాయలు ఆదాయం వస్తోంది. ఇట్లాంటిచోట అడవుల పరిరక్షణలో నిర్లక్ష్య వైఖరి వుంటే ఎట్లా అని ప్రశ్నిస్తున్నాను. ఈ విషయాన్ని విబేధాలతో మాట్లాడాలన్న ఉద్దేశం కానేకాదని మనవిచేస్తున్నాను. ఇక సివిల్ సప్లయిస్ విషయానికివస్తే వరంగల్ జిల్లాలో వడ్లను సేకరించి, ఆడించి, ఆ బియ్యాన్ని శ్రీకాకుళం జిల్లాకు పంపిస్తున్నాం, అలాగే శ్రీకాకుళం జిల్లాలో సేకరించిన వడ్లను ఆడించి ఆ బియ్యాన్ని తెచ్చి ఆదిలాబాదు జిల్లాలో అమ్ముతున్నాం. ఆదిలాబాదులో సేకరించిన వాటిని అనంతపురంలో అమ్ముతున్నారు? ఇదేం విధానం? ఎక్కడైతే వడ్లను సేకరిస్తారో అక్కడే బియ్యం అమ్మితే మనకు పెద్ద మొత్తంలో ట్రాన్స్‌పోర్టు ఛార్జెస్ మిగులుతాయని మనవిచేస్తున్నాను. కోట్లాది రూపాయలు ట్రాన్స్‌పోర్ట్‌కు ఖర్చు పెడుతున్నాం. మనకు కలక్టర్లు ఉన్నారు. జాయింట్ కలక్టర్లు ఉన్నారు. ఇతర ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ ఉన్నారు. వీరంతా కూడా ఒక పాలసీని డిసైడ్ చేసి ఏ జిల్లాలో అయితే వడ్ల ప్రొక్యూర్‌మెంట్ తక్కువగా ఉందో అక్కడికా మాత్రమే బియ్యాన్ని పంపించండి. ఎక్కడైతే ప్రొక్యూర్‌మెంట్ మరియు డిస్ట్రిబ్యూషన్ సమానంగా ఉన్నాయో అక్కడ ప్రొక్యూర్ చేసిన వడ్లను అక్కడే ఆడించి అక్కడే డిస్ట్రిబ్యూట్ చేయండి. ఈ పాలసీ వల్ల కోట్లాది రూపాయలు ఆదా అవుతాయని మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఫెయిర్ ప్రైస్ షాప్స్ డీలర్స్ నియామకం విషయంలో మీ పాలసీని జిల్లాలలో ఇంప్లిమెంట్ చేయడం లేదు. ఎస్.సి., ఎస్.టి.లకు, వికలాంగులకు, స్త్రీలకు ఫెయిర్ ప్రైయిజ్ షాప్స్ డీలర్‌షిప్ ఇవ్వాలి కాని వారికి ఇవ్వడం లేదు. కాబట్టి వారికి ప్రాధాన్యత ఇచ్చి వారికి ఎన్నిషాప్స్ ఇవ్వాలో అన్ని షాప్స్ ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ మల్లాది స్వామి (కాకినాడ):- అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిమాండ్‌పై మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మన రాష్ట్రానికి రమారమి 974 కిలోమీటర్ల సముద్రతీరం ఉంది. మన రాష్ట్రంలో సుమారు 60లక్షల మంది మత్స్యకారులు ఉన్నారు. బెస్తలు, వాడ బలిజలు, గంగ పుత్రులు, అగ్నికుల క్షత్రియులు, నెయ్యలు - ఇలా అనేక కులాలుగా పిలవబడి మత్స్య పరిశ్రమలలో జీవిస్తున్నారు. మత్స్య పరిశ్రమకు ప్రణాళికేతర కేటాయింపు 787.18 లక్షలుగా తెలుపబడింది. కాని మత్స్యకారులు సంక్షేమానికి ఎలాంటి నిధులూ కేటాయించి నట్టు లేదు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేకమైన నిధులు కేటాయించే విధానం వుండాలని కోరుతున్నాను. ఈనాటికి మత్స్యకారుల గ్రామాలలో చూస్తే వైద్య, విద్యా సౌకర్యాలు గాని, రహదారులు, వీధిదీపాలు, త్రాగడానికి మంచినీరు కూడా లేని పరిస్థితులు ఉన్నాయి. ఈ గ్రామాల దుస్థితిని మెరుగుపరచడానికి తగిన నిధులు కేటాయించాలని కోరు

తున్నాను. ఇప్పటికీ మత్స్యకారుల్లో చదువుకొన్నవారి సంఖ్య కేవలం 2, లేక 3 శాతం మాత్రమే ఉంది. నిరక్షరాస్యుల్ని అక్షరాస్యులుగా చేయడానికి ప్రభుత్వం వయోజన విద్య, అక్షరదీక్ష, అనియత విద్య అని రకరకాల పేర్లతో కార్యక్రమాల్ని చేపట్టినా వీటిలో ఏ ఒక్కటీ మత్స్యకారులు నివసిస్తున్న ప్రాంతాలలో అమలు జరగడం లేదు. అక్కడ ఈ కార్యక్రమాలను ప్రారంభించవలసిన అవసరం ఉంది. అంతే కాకుండా వారికి మత్స్య పరిశ్రమలో సాంకేతిక విద్యను గరపడానికి కోర్సులు నిర్వహించి మత్స్య పరిశ్రమలో వారు అత్యున్నత పరిస్థితిలో ఉండేట్లు చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అదే విధంగా మత్స్యశాఖలో వీరికి ఉద్యోగాలు రిజర్వ్ చేయవలసిన అవసరం ఉంది. అంతేకాక మత్స్య పరిశ్రమకు సంబంధించి సాంకేతిక శిక్షణకు ఇచ్చే కళాశాలల్లో వీరికి ఎక్కువ శాతం సీట్లు కేటాయించాలని కోరుతున్నాను. ఇక మత్స్య కారులకు చెందిన కులాలనన్నిం టినీ షెడ్యూల్డ్ ట్రైబ్స్ లిస్టులో చేర్చాలని 1960 నుంచి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు విన్నవించడం జరుగుతోంది కాని ఇప్పటివరకూ అది జరగలేదు. కాబట్టి వీరిని కోస్టల్ ట్రయిబ్స్‌గా గుర్తించి షెడ్యూల్డ్ ట్రయిబ్స్‌కు కల్పిస్తున్న వసతులన్నింటినీ వీరికి కూడా కల్పించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించాలని కోరుతున్నాను. ఇక మత్స్య పరిశ్రమకు సంబంధించిన చట్టాన్ని ఆమోదించాక కొన్ని పథకాలను రూపొందిస్తామంటున్నారు. ఆ పథకాలేమిటో తెలియదు. చట్టాన్ని ఫైనలైజ్‌చేసే ముందు మత్స్యకారుల ప్రతినిధులతో కూడా చర్చించాలని మనవిచేస్తున్నాను. ఇకపోతే వేటలో మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఇప్పుడు 21 వేల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తుంటే దానిని 25వేల రూపాయలకు పెంచుతామన్నారు. కాని ఇప్పటివరకూ పెంచడం జరగలేదు. వెంటనే ఈ మొత్తాన్ని పెంచాలని కోరుతున్నాను. ఇక సముద్రంలో చనిపోయిన మత్స్యకారుడి శవం లభించనప్పుడు డెత్ సర్టిఫికెట్ కావాలంటే చాలా ఇబ్బందులు పడవలసి వస్తోంది. కాబట్టి స్థానికంగా వున్న మత్స్యశాఖ కార్యాలయం వారే డెత్ సర్టిఫికెట్స్ ఇచ్చేట్టు చూసి ఎక్స్‌గ్రేషియాను చెల్లించే కార్యక్రమం తీసుకోవాలని కోరుతున్నాను. ప్రస్తుతం ఇచ్చిన ఎక్స్‌గ్రేషియాను బ్యాంకులో డిపాజిట్‌చేసి ఏడు సంవత్సరాలవరకు తీసుకోకూడదని అంటు న్నారు, దీనివల్ల మరణించిన వారి కుటుంబాలకు తీరని ఇబ్బంది కలుగుతోంది కాబట్టి వారికి వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇచ్చించేట్టు చూడాలని కోరుతున్నాను. ఎక్స్‌గ్రేషియా పేమెంట్‌కు సంబంధించి పెండింగులో వున్న కేసులన్నింటినీ వెంటనే సెటిల్ చేయాలని కూడా మనవిచేస్తున్నాను. ఇక ఇన్స్యూరెన్స్ చేసిన బోట్స్‌కు సంబంధించిన క్లెయిమ్స్‌ను అనేక సంవత్సరాపాటు సెటిల్ చేయడంలేదు. దీనివల్ల బ్యాంకులకు చెల్లించవలసిన డబ్బును చెల్లించలేకపోతున్నారు. అందువల్ల ఇన్స్యూరెన్స్ క్లెయిములను సకాలంలో చెల్లించేటట్లు చూడాలని కోరుతున్నాను. ఇకపోతే రాష్ట్రంలో మత్స్యకారుల సహకార సంఘాలు 3402 ఉన్నాయి. రాష్ట్రంలోని చెరువులు, కాలువలు, కుంటలు, రిజర్వాయర్లు మొదలైన వాటిని లీజ్‌కు ఇవ్వడం జరుగుతోంది. అయితే ఈ లీజ్‌కు ఇచ్చే పద్ధతి పంచాయతీల కోరలకు బలైపోయేదిగా ఉంది. మత్స్యకారుల సొసైటీలకు చెరువులు మొదలైన వాటిని మత్స్యశాఖ ద్వారా లీజ్‌కు ఇచ్చే విధానాన్ని అవలంభించకపోతే వారు బ్రతికే పరిస్థితి లేదు కాబట్టి మత్స్యశాఖ ద్వారా వారికి లీజ్‌కు ఇచ్చే కార్యక్రమాన్ని రూపొందించాలని మనవి చేస్తున్నాను. ఇక అతివృష్టి, అనావృష్టి ఏర్పడినప్పుడు రైతాంగానికి ఏ విధంగా నష్ట పరిహారం చెల్లిస్తున్నారో మత్స్యకారులకు కూడా అనేకమైన రాయితీలు కల్పించాలని

కోరుతున్నాను. చెరువుల ఎండిపోయినప్పుడు కౌలు మాఫీ చేస్తున్నామని మత్స్యశాఖా మంత్రిగారు హామీ ఇచ్చారు. చాలా సంతోషం. ఇదివరకు నష్టపోయిన మత్స్యకారులకు
2.40 రాయితీలు ఇవ్వడానికి ఇంతవరకూ ఏ చర్యా తీసుకోలేదు. ఇకనైనా తగిన చర్యలు
ప. తీసుకొని నష్టపోయినవారికి రాయితీలు కల్పించాలని కోరుతున్నాను. మత్స్య కార్మికుల తరఫున నేను ఒక్కడినే చెబుతున్నాను. నాకు టైం ఇవ్వండి. ఇటీవల రొయ్యల పెంపకానికి భూమి కేటాయించే పరిస్థితికి ఒక నోటిఫికేషన్ జారీ చేశారు. 4.5.91 న ప్రతి దరఖాస్తు దారుడు రు. 500 లు చెల్లించాలి. ఈ రు. 500/- తిరిగి ఇవ్వబడదు. ఈ విధంగా చేయడంవల్ల వేలాది అప్లికేషన్స్ రావడం జరిగింది. మత్స్య కార్మికుల సొసైటీలకు 60శాతం టెక్నోక్రాట్స్‌కు 20 శాతం అలాగే ఎంటర్‌ప్రెన్యూర్స్‌కి 25 శాతం ఇచ్చే విధంగా ఈ ప్రకటన జరిగింది. వేలాది అప్లికేషన్స్ వచ్చాయి. ఎంత డబ్బు వచ్చిందో తెలియదు. ఒక్కొక్క అప్లికేషన్‌కు రు. 500 ల చొప్పున కనుక ఎన్ని లక్షలు వచ్చిందో తెలియజేయ వలసిందిగా కోరుతున్నాను. అప్లికేషన్స్ పెట్టిన వారికి కూడా సమస్యను ఏవిధంగా పరిష్కారం చేశారు? ఎవరెవరికి ఇచ్చారు? ఎక్కడెక్కడ ఇచ్చారు అన్న వివరాలు కూడా తెలియని పరిస్థితి వచ్చింది కాబట్టి తెలియజేయాలి. 17 వేల హెక్టార్లు ఉంది అంటున్నారు. వాస్తవంగా ఉన్నదా, లేదా? సర్వే చేశారా; ఇప్పుడు ఏనాటి సర్వే ప్రకారంగా చెబుతున్నారు? ఈనాటి సర్వే ప్రకారం 17 వేల హెక్టార్లు ఉన్నదో లేదో తెలుసుకోవాలి. వాస్తవంగా చూసినట్లయితే ఈ భూములన్నీ కూడా ఇతరులపరంగా ఉన్నాయని తెలిసింది. మనం 17 వేల హెక్టార్లు అంటున్నాము కాని అంత భూమి లేని పరిస్థితి ఉందని చాలామంది చెబుతున్నారు కాబట్టి దీని విషయంలో సరయిన నిర్ణయం తీసుకుని సర్వే చేయించి అంత భూమి ఉన్నదీ లేనిదీ తెలుసుకుని ఎంతమందికివ్వగలుగుతామో అంచనా వేయాలి.

ఆ ప్రాంతాలలో చూసినట్లయితే మత్స్య కార్మికులు ఉపయోగించుకుంటున్న భూమి ఇతరుల పరం చేయాలనే పరిస్థితి కలుగుతోంది. అటువంటి పరిస్థితి అయినట్లయితే మత్స్యకారులకు ఆందోళన కలుగుతుంది. వారి హక్కులను విడనాడే పరిస్థితి కాదు. వారి హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఎలిజబుల్ ఫ్యామిలీకి ఒక్కొక్కరికి ఒక్కో హెక్టారు భూమి ఇవ్వాలని మనవిచేస్తున్నాను. తాళ్లరేవు మండలంలో ఉన్న గ్రామాలకు పరిసర ప్రాంతంలో ఉన్న భూములను కూడా ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు ఇచ్చారు. ఒక్క గ్రామస్థుడికి కూడా ఒక హెక్టారు కూడా ఇవ్వని పరిస్థితి. ఆ పరిస్థితిలో ఆ ప్రాంతంలో ఉన్నవారికి వృత్తిని కోల్పోతామనే ఆందోళన, ఈ పరిశ్రమమీద బ్రతకలేమనే బాధ కలగకుండా ప్రభుత్వం వారికి సద్వినియోగం చేసేవిధంగా రొయ్యల పెంపకం కొరకు కేటాయించిన భూములను తప్పనిసరిగా వారికి కేటాయించాలని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ప్రపంచ బ్యాంకు సహాయ పథకంలో తుఫాను అత్యవసర పునర్నిర్మాణం క్రింద రు. 30 కోట్లు కేటాయించారు. అవి ఏవిధంగా ఖర్చు పెట్టారన్న విషయం తెలియజేయాలి. బోట్లు, తెప్పల తయారీకి గాను అండమాన్ దీవుల నుంచి సరుకు తీసుకువచ్చి కాకినాడ బోట్ యార్డులో, అలాగే బదరు నిజాంపట్నం మినీ బోట్ యార్డులో కూడా కోటి రూపాయలతో బోట్లు తయారు చేయాలని నిర్ణయించింది. కానీ ఈనాడు ఆ కలపను కూడా కోటి రూపాయల ఖరీదు చేసే దానికి విక్రయించే దానికి 7.2.93న ఒక ప్రకటన మత్స్యశాఖ వారు ప్రకటించారు. ఆ కోటి రూపాయల కలపను ఏమి చేయదలచుకున్నారు? బోట్ల నిర్మాణం

ఎందుకు ఆపుచేస్తున్నారు? ఆపుచేయవలసిన పరిస్థితి ఏమిటి? ప్రభుత్వం సరయిన సంజాయిషీ చెప్పాలి. ఈ బోట్ల విషయంలో ఎటువంటి కార్యక్రమాలు తీసుకుంటుంది? ఈ పథకం పూర్తిగా అమలుకాకుండా ఉంటే మత్స్య కార్మికులకు కలిగే నష్టం ఎంతో తీవ్రంగా ఉంటుంది కాబట్టి ఈ విషయం ప్రభుత్వం ఆలోచన చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. 1990-91లో చూసినట్లయితే బడ్జెటులో ఎటువంటి కేటాయింపులు చేయలేదు. 1991-92లో రు 4.25 కోట్లు సైక్లోన్ ఎమర్జెన్సీ రీకన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టు క్రింద వేశారు. బ్యాంక్సు హామీ అడిగారు. ప్రభుత్వం బ్యాంకులకు హామీ ఇవ్వలేదు. అందుకని ఈ ప్రాజెక్టు అంతా వ్యర్థం అవుతోంది. మనం ఉపయోగించుకోలేక పోయాము. 1992-93లో అదే స్కీము క్రింద రు. 22 వేలు మాత్రం కేటాయించారు. 1993-94 వచ్చేసరికి రు. 6 వేలు మాత్రమే కేటాయించారు. దీనిని బట్టి చూస్తూ ప్రపంచ బ్యాంకు ఇచ్చిన నిధులు ఏ విధంగా మత్స్యకారులకు సద్వినియోగం అయ్యాయన్న విషయం పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. డి.ఆర్.డి.ఏ. స్కీములో గ్రామీణ ప్రాంతాలకే అందుతోంది. పట్టణ సమీపంలో ఉన్న మత్స్యకారులకు చెందడం లేదు. కాబట్టి డి.ఆర్.డి.ఏ. స్కీము పట్టణ వాసులకు కూడా కలుగజేయాలి. ఇక పొదుపు సహాయం క్రింద చేపలు పట్టేందుకు 8 నెలలకు నెలకు ఒక్కింటికి రు. 45 చొప్పున ఈ పథకంలో వేయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రు. 720 లు ఇచ్చి నాలుగు మాసాలకు నెలకు రు. 270 ల చొప్పున ఇచ్చే విధంగా చేస్తున్నారు. అందరికీ అందుబాటులో లేదు. అందరికి అందుబాటులోకి వచ్చేలా చేస్తూ ఎక్కువ చేసి చేయండి. లేదంటే వారి పరిసర ప్రాంతాలలో ఉన్న బంజరు భూములను ఇచ్చి దానిమీద ఫల సాయాన్ని చేసుకోవడానికి రుణ సదుపాయం కలుగజేయండి. ఖాదీ గ్రామీణ పరిశ్రమలు కూడా వాళ్లను అదేవిధంగా ఎంకరేజ్ చేయండి. 1992-93 లో చేపల పెంపకం ప్రాజెక్టుకు రు. 83.13 కోట్లతో 7 సంవత్సరాలలో అమలు జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల మత్స్యకారులకు డైరెక్టుగా కలిగే సదుపాయాలు వెల్లడించాలని మనవిచేస్తున్నాను. మత్స్య శిక్షణా కేంద్రంలో చాలా మందికి ట్రైనింగు ఇస్తున్నారు.

ఛైర్మన్:- స్వామిగారు కూర్చోండి. సుబ్బారాయుడుగారు వైండింగ్ చేయండి.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- నేను వైండింగ్ చేస్తాను. నాకు అయిదు నిముషాలు తగ్గించి సుబ్బారాయుడుగారికి అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్:- చాలామంది పేర్లు ఇచ్చారు. హౌసులో చాలా డిమాండ్సున్నాయి. మంత్రులు రిప్లయి ఇవ్వాలి. సుబ్బారాయుడుగారు కూడా 15 నిముషాలు అడిగారు. త్వరగా మాట్లాడండి. కో ఆపరేట్ చేయండి.

శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సువిశాలమయిన పవిత్రమయిన ఈ భారతదేశంలో అంతర్భాగమయిన మన ఆంధ్రరాష్ట్రం అన్నపూర్ణగా పేరుగాంచి ఇప్పుడు ఈనాడు ప్రభుత్వాల యొక్క విధానాలమూలంగా అన్నపూర్ణగా పోయి వేరేవోట్ల

అడుక్కుతినే పూర్వగా తయారుకావడం ఈనాటి ప్రభుత్వాలు ఈ ఆంధ్రరాష్ట్రాన్ని తయారు చేస్తున్నందుకు నేను చాలా తీవ్రమయిన విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను· ఈ రోజున ఫిషరీస్, అగ్రికల్చర్, సివిల్ సప్లయిస్, యానిమల్ హజ్బెండరీ, డెయిరీ డెవలప్‌మెంట్, కో ఆపరేషన్, ఫారెస్టు, ఈ డిమాండ్స్‌కు ఎంతో ఉన్నతమయిన ప్రత్యేకత సంతరించుకున్నది· ప్రకృతి సహా సమతుల్యంగా ఉంది· రాష్ట్రాన్ని కానీ దేశాన్ని గానీ సుభిక్షం చేయాలంటే ఈ డిమాండ్స్‌కి కావలసిన నిధులు ఎంతో ఎక్కువ ఉంటేనే కానీ దానికి సరయిన న్యాయం చేయలేనటువంటి వాళ్లం అవుతాము· ప్రకృతిని సహా నిర్దుష్టంగా ఉంచి ప్రజలందరికీ ఉపయోగపడేలా చేయాలన్నా ప్రభుత్వం ఈ డిమాండ్లుకు ఎక్కువ నిధులు మంజూరు చేయవలసి ఉందని సభాముఖంగా మనవిచేస్తున్నాను· అదేవిధంగా ఈ రోజున మనరాష్ట్రంలో ఇటు భారతదేశంలో నూటికి 70 శాతం ప్రజానీకం ఈ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నాము· ఈ సందర్భంగా నేను మనరాష్ట్రంలో వ్యవసాయ కమతాలు ఏవిధంగా ఉన్నాయో అన్నదాని గురించి కొంచెం వివరిస్తాను· మనరాష్ట్రంలో మొత్తం 70 లక్షల మంది ఇప్పటికీ కమతాలలో ఉన్నారు· అందులో ఒక హెక్టారు ఉన్న సంఖ్య 24 లక్షల 70వేల మంది· రెండు ఎకరాలు ఉన్నవారు 38 లక్షల 68 వేల మంది, 2 నుంచీ 4 ఎకరాలు ఉన్న వారి సంఖ్య 6 లక్షల 87 వేల మంది ఈ విధంగా 75 శాతం చిన్న సన్నకారు రైతాంగం ఉన్నారు· 4 నుంచీ 10 హెక్టార్ల కలవారి సంఖ్య 6 లక్షల 90 వేలు· 10 హెక్టార్ల పైబడిన వారు 1 లక్షా 80 వేల మంది· ఈ విధంగా మనరాష్ట్రంలో ఇంతమంది చిన్న సన్నకారు రైతులు ఉంటే ఈ రోజున పెరిగిన రేట్లకు కంటితుడుపుగా సబ్సిడీ గత సంవత్సరం కేంద్రం నుంచీ రు· 80 కోట్లు లభిస్తే ఈ ఆంధ్రరాష్ట్రంలో మేము సీలింగ్ అమలు పరచాము· యావత్ భారతదేశంలో సీలింగ్ అమలుపరచిన ఘనత మన ఆంధ్ర రాష్ట్రానికే దక్కిందని చెబుతున్న ఈ ప్రభుత్వం చిన్న సన్నకారు రైతుల సంఖ్య మా దగ్గర లేదు కనుక రు· 83 కోట్లు పంచలేకపోయామని చెపట్టడం చాలా విచారకరమయిన

12·50 సమస్య· ముఖ్యంగా మనం ఏదయినా గుడికి వెళ్లినప్పుడు పూజ ప్రారంభ సమయంలో

మ· 'కేశవాయ స్వాహా, నారాయణాయ స్వాహా' మాధవాయ స్వాహా' అని అంటారు· మరి అలాగే ఈ రు· 83 కోట్లు ఎవరు గుటకాయ స్వాహా చేశారు? ఇంతమంది సన్న, చిన్న కారు రైతులకు డబ్బులు పంచిపెట్టకుండా ఎందుకు గుటకాయ స్వాహా చేశారు? అదే విధంగా రాష్ట్ర ఆదాయంలో 47 శాతం వ్యవసాయ రంగం నుంచి మనకు సమకూరుతుంది· అలాంటి పరిస్థితులలో రైతులు ఉత్పత్తి చేసే ధాన్యం ధరలు 282·5 శాతం వుంటే వారు కొనుగోలు చేసే ధాన్యం ధరలు 304 శాతం వున్నది· ఇది ఎరువుల ధరలు పెరగక ముందు వున్న నిష్పత్తి· మరి ఈ రోజున ఎరువుల ధరలన్నీ పెరిగిన తరువాత ఈ నిష్పత్తి ఎంతకు పెరిగిందనేది కూడా ఈ సందర్భంగా మనం గుర్తించాలి· పారిశ్రామిక వస్తువులకు వచ్చిన ఆదాయంలో ప్రతి సంవత్సరం 6 శాతం, 7 శాతం పెరుగుతూ ఉంటే ఈ వ్యవసాయం చేసుకునే వ్యవసాయదారులకు వచ్చే ఆదాయం కేవలం 0·53 శాతం మాత్రమే· ఇంత మందికి తిండి పెట్టే రైతాంగానికి ఇంత తక్కువ శాతం ఆదాయం రావడానికి గల కారణాలు ఏమిటో ప్రభుత్వం గుర్తు చేసుకుని రైతులకు ఖచ్చితమైన న్యాయం చేయాలని కోరుతున్నాను· ఎంతో పవిత్రమైన వ్యవసాయపరంగా అభివృద్ధి చెందిన మనరాష్ట్రంలో

హెక్టారుకు కేవలం 1750 కేజీల ధాన్యాన్ని మనం పండిస్తూ వుంటే అదే జపాన్‌లో హెక్టారుకు 6700 కేజీల ధాన్యాన్ని పండిస్తున్నారు. ఎందుకు ఈ వ్యత్యాసం ఉన్నది? మనకు ఎన్నో జీవనదులు, ఎంతో చక్కటి అవకాశాలు వున్నాయి. ఎందుకు ఆ స్థాయికి రైతును పెంచలేకపోతున్నాం? ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యవైఖరి మూలంగా హెక్టారుకు ఇంత తేడా వస్తున్న విషయంలో ప్రభుత్వం ఖచ్చితమైన పరిశీలన చేసి మనరాష్ట్రంలో కూడా ఎక్కువ పంట పండించే దానికి అవకాశాలు కలుగజేయాలని మనవిచేస్తున్నాను.

(బెల్)

అధ్యక్షా, తమరు బెల్ కొడుతున్నారు. నేను తమరికి ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. తమరు బెల్ కొట్టాలన్నా శక్తికావాలి. ఆ శక్తి కావాలంటే రైతు పండించిన వరి మినుములతో తయారు అయిన ఇడ్లీ, వడ తింటే కానీ మనకు శక్తి రాదు. అందుచేత కనీసం ఒక 10 నిమిషాల అవకాశం యివ్వాలి. తమరు రైతుల కష్టసుఖాలను గుర్తించాలి. నోరులేని మూగజీవుల గురించి, నోరు వుండి మాట్లాడలేని అమాయక రైతాంగం గురించి మాట్లాడుతున్నాను తప్ప నాకు ఇంకో ఉద్దేశ్యం లేదు. ఈ రోజు మనం హెక్టారుకు 1750 కేజీలు పండిస్తూ వుంటే అదే జపాన్‌లో హెక్టారుకు 6700 కేజీలు పండిస్తూ వుంటే ఆ స్థాయికి మనం చేరుకోవాలంటే రైతులకు మనం కొన్ని సబ్సిడీలు ఇస్తే కానీ వారికి కొంత ప్రాధాన్యత ఇస్తే కానీ ఆ స్థాయికి చేరుకోలేరు. ఈనాడు మన రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ పరిస్థితులు ఏ విధంగా తయారు అయ్యాయంటే రైతులకు క్రొత్తగా ఇచ్చే సబ్సిడీలు లేకుండా వున్నవాటిని కూడా ఊడదీసే ఘనత ఈ కేంద్ర ప్రభుత్వానికి దక్కింది. ఈ సందర్భంగా కొన్ని రేట్ల వివరాలు తెలియజేస్తున్నాయి. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు 50 కేజీల డి.ఎ.పి. బస్తా ధర రు. 180-70 పైసలు వుంటే ఈనాడు కేంద్రంలో కాంగ్రెసు పార్టీ అధికారం లోకి వచ్చినప్పుడు ఆ 50 కేజీల డి.ఎ.పి. బస్తా ధర రు. 444కు పెంచిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీకి దక్కింది. అదేవిధంగా 50 కేజీల 28.28 బస్తా ధర గతంలో నేషనల్ ఫ్రంట్ అధికారంలో వుండగా రు. 188 లు వుంటే ఈనాడు రు. 434 లకు పెరిగింది. అదేవిధంగా 20.20 బస్తా ధర గతంలో రు.146లు వుంటే ఈనాడు రు. 348 లకు పెరిగింది. 17.17 బస్తా ధర గతంలో రు.142 వుంటే ఈనాడు అది రు. 347 లకు పెరిగింది. గత ప్రభుత్వ కాలంలో పొటాష్ ధర కేవలం రు. 60 లు వుంటే ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అది రు. 239లకు పెరిగింది. గత ప్రభుత్వ కాలంలో సూపర్ ధర రు. 45 లు వుంటే ఇప్పుడు రు.150 లకు పెరిగింది. అదేవిధంగా క్రిమిసంహారక మందులు గత ప్రభుత్వ కాలంలో నువాక్రాన్ 500 మిల్లీలీటర్ల ధర రు. 109 వుంటే ఈనాడు అది రు.340లకు పెరిగింది. డెమక్రాన్ 5 మిల్లీలీటర్ల ధర రు. 200 లు వుంటే అది ఈ రోజున రు.355 లకు పెరిగింది. అదేవిధంగా గుళికలు 10 కేజీలు గత ప్రభుత్వంలోరు.280 లు వుంటే ఈనాడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రు.440 లకు పెరిగింది. ప్రభుత్వం రైతుల మీద ఇంత చిన్నచూపు ఎందుకు చూస్తున్నది. రైతు తన స్థాయిని పెంచుకుని తన పంటను ఉత్పత్తి చేయడానికి ఏ విధంగా అవకాశం కల్పిస్తున్నది

అనడానికి నిదర్శనం. రైతును కుంగదీసే విధానం ఈనాడు ప్రభుత్వం అవలంభిస్తున్నదని మనవిచేస్తున్నాను. కనీసం రైతుకు న్యాయం అయినా చేయండి. ప్రభుత్వం క్రొత్తగా ఇచ్చేది ఏమీ లేకపోయినా వున్న అవకాశాలనయినా రైతుకు కల్పించి న్యాయం చేయాలని మనవిచేస్తున్నాను. అదేవిధంగా 1991-92వ సంవత్సరంలో మనరాష్ట్రంలో 123 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అయ్యాయి. 1992-93వ సంవత్సరంలో మన టార్గెట్ 144 లక్షల టన్నులకు ఫిక్స్ చేస్తే మనం కేవలం ఉత్పత్తి చేసినది 113 లక్షల టన్నులు మాత్రమే అని తెలియచేస్తున్నాను. మనం అనుకున్న దానికంటే 27 లక్షల టన్నుల వరి ధాన్యాన్ని మనం గత సంవత్సరం తక్కువగా ఉత్పత్తి చేసుకోగలిగాము. ఈ రోజు 1993-94వ సంవత్సరంలో 145 లక్షల టన్నులు మన టార్గెట్ అయితే దానిని ఏ విధంగా మనం రీచ్ అవుతాము. 1992-93 బడ్జెట్ కంటే 1993-94వ సంవత్సరం బడ్జెట్‌లో అప్పుడే రు.16 కోట్లు తేడా కనిపించింది. గత సంవత్సరం వున్న బడ్జెట్‌ను పెంచడం పోయి ఇవాళ దానిని తగ్గించడం జరిగింది. గతంలో రు. 443 కోట్ల బడ్జెట్ వుంటే ఈ సంవత్సరం 1993-94వ సంవత్సరంకు రు. 427 కోట్లకు తగ్గించారు. ఇలా అయితే రైతుల ఉత్పత్తి ఏ విధంగా పెరుగుతుందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ బడ్జెట్ ఎలోకేషన్‌ను పెంచి తప్పనిసరిగా రైతులను ఆదుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ రోజున మన బడ్జెట్‌లో ఈ వ్యవసాయ రంగానికి కేవలం 8.53 శాతం పెట్టారు. దాని ద్వారా 31 శాతం ప్రొడక్షన్ మన రైతులకు వస్తుంది. గతంలో 90 శాతం వరకురైతులు ఖర్చు పెడితే 60 శాతం ప్రొడక్షన్ అగ్రికల్చర్ ద్వారా మన రాష్ట్రప్రభుత్వానికి వచ్చేది. ఈ రోజున ప్రొడక్షన్ పడిపోవడానికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యం తప్ప రైతులు కాదు గనుక తప్పనిసరిగా వ్యవసాయాన్ని గుర్తించి రైతులకు ఖచ్చితమైన న్యాయం చేయాలని కోరుతున్నాను. పంజాబ్‌లో తక్కువ శాతం రైతాంగం వున్నా సెంట్రల్‌పూల్‌కు 65 శాతం ధాన్యం అందించగలుగుతున్నారు. అదే మన రాష్ట్రం 40 శాతం మాత్రమే అందించగలుగుతున్నది. ఈ పాడి పంటలలో గతంలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో వుంటే ఈ రోజున వెస్ట్ బెంగాల్, పంజాబ్ కలిసి రెండవస్థానంలో వుంటే, మన రాష్ట్రం మూడవ స్థానానికి దిగజారింది. దానికి కారణాలు ఏమిటి?

1.00 మ. ఇక పంటల ఇన్సూరెన్స్ విషయానికి వస్తే, ఈ రోజు బడా బాబుల బీరువాల్లో ఉండే పట్టుచీరలకు సహితం ఇన్‌స్యూరెన్స్ ఉంది. వారి ఇండ్లల్లో ఉండే ప్రతి చిన్న వస్తువుకి ఇన్‌స్యూరెన్స్ ఉంది కాని, రైతుల భార్యల పుస్తెలు తాకట్టుపెట్టుకొని, రేయిం బగళ్లు కష్టపడి పనిచేసే వ్యవసాయం మీద ఇన్‌స్యూరెన్స్ లేదు. ఎంత హీనమైన పరిస్థితి ఇది? ఎవరో కేవల కో-ఆపరేటివ్ సొసైటీలలో రుణాలు ఉన్న వారికే ఈ పథకం వర్తిస్తున్నది. ఇది కేవలం రుణ ఇన్‌స్యూరెన్స్ తప్ప నిజంగా పంటల ఇన్‌స్యూరెన్స్ పథకంగా లేదు. అదీ కూడ మండలాన్ని యూనిట్‌గా తీసుకొంటున్నారు. ఎవరి పంట పోతే వారికి హెల్ప్ చేయాలి కాని మొత్తం మండల సర్వనాశనం అయితేనే ఇన్‌స్యూరెన్స్ అని చెప్పితే, మరి రైతులను ఏ విధంగా ఈ ప్రభుత్వం ఆదుకొంటున్నట్లు? కాబట్టి ఆ విధంగా చేయకుండా రైతులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.....అదేవిధంగా మత్స్యకారులు...

ఛైర్మన్:- మీరు దయచేసి కూర్చోండి· ఈ డిమాండ్ మీద మిగతా పార్టీల వాళ్ళు ఎంత కోఆపరేటివ్ చేస్తున్నారు చూడండి·

శ్రీ కె· సుబ్బారాయుడు:- ఒక నిమిషం సార్· తడ నుండి ఇచ్ఛాపురం దాకా ఉన్న కోస్టల్ బెల్ట్‌లో సుమారు 60, 70 లక్షల మంది మత్స్యకారులున్నారు· వారికి చేస్తున్న న్యాయం ఏమిటి; సాల్ట్ ఏరియాలో ఉన్న ఆ ల్యాండ్స్ అన్నీ కూడ మత్స్యకారులకు లీజ్‌కు ఇచ్చి, అదే విధంగా వారికి పట్టాలు ఇచ్చి, వారికే ఆ ల్యాండ్స్ ఇచ్చి ప్రాన్‌కల్చర్ డెవలప్‌మెంట్‌కు కృషి చేయండి· ఈ రోజు దీనికి సంబంధించి సీడ్ మన ఆంధ్రరాష్ట్రంలో సంపూర్ణంగా దొరకడం లేదు· మన రైతులు ఒరిస్సా వంటి ఇతర రాష్ట్రాలకు వెళ్ళి సీడ్ తీసుకోవలసిన దుస్థితి ఏర్పడింది·

ఛైర్మన్:- రఘుమారెడ్డిగారు మాట్లాడండి·

శ్రీ కె· సుబ్బారాయుడు:- సార్ ఒక్క నిమిషమే సార్···

ఛైర్మన్:- లేదు, లేదు ఇప్పటికే 15 నిముషాలైంది· సుబ్బారాయుడుగారు దయచేసి కూర్చోండి· మీరు బాగానే చెప్పారు·

(ఈ దశలో శ్రీ సి· ముత్యంరెడ్డి, తనకు మాట్లాడడానికి అవకాశం రానందున, పేపర్లు చింపివేస్తూ నిరసన తెలియచేశారు)·

ముత్యంరెడ్డిగారూ కూర్చోండి·

శ్రీ సి· ముత్యంరెడ్డి:- మాకు మాట్లాడే హక్కులేదా; నేను వెళ్ళిపోతాను ఈ సభ నుండి··ఈ రోజు రైతులు ఎన్ని బాధలుపడుతున్నారు· మీరు వారికేమి న్యాయం చేస్తున్నారు?

ఛైర్మన్:- ముత్యంరెడ్డిగారు ఒక నిమిషం· మీరు బాగానే మాట్లాడుతున్నారు· అందుకే నేను బ్యాక్ బెంచెస్ వారికి కూడ అవకాశం ఇవ్వడం కొరకే అందర్నీ తొందరగా ముగించమంటున్నది·

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- సార్ నేను వైండింగ్ అప్ మానుకొంటున్నాను· దయచేసి వారికి అవకాశం ఇవ్వండి·

శ్రీ సి· ముత్యంరెడ్డి (దొమ్మాడ):- అధ్యక్షా, గౌరవ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి అందరూ కూడ రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారమనే చెప్తున్నారు· అయితే వీరు రైతు కుటుంబాలకు చేసిన సహాయం ఏమిటి? గౌరవ మంత్రివర్యులు జానా రెడ్డిగారు రాత్రి 8 గంటల వరకు టైమ్ తీసుకొని గత శాసనసభలో పామ్ ఆయిల్ బిల్ పాస్ చేయించుకొన్నారు· ఈవేళ రైతులకు వచ్చే రేట్లు తగ్గిపోయాయి· వారికి మీరేమి చేయడం లేదు· ఈ రీసెర్చీలు, ఈ ఉద్యోగస్తులు మాకేమి లాభం? ఈనాడు రైతులు ప్రయివేట్ ఏజెన్సీల నుండి విత్తనాలు కొనుక్కొని బ్రతుకవలసి వస్తున్నది· రేట్ల విషయమై

మాట్లాడానికి 304 క్రింద ఇంతవరకు మాకు అవకాశం ఇవ్వలేదు. రైతులకు వచ్చే రేట్లు తగ్గిపోయిన విషయం ఈనాటి వరకు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదా? అధికారులకు తెలియదా? ఈరోజు మొక్కజొన్నల నుండి, ప్రత్తి గింజల నుండి, తవుడునుండి ఇలా ప్రతి వస్తువు నుండి నూనెను తీస్తున్నారు. విదేశాలకు వంటనూనెల గిరాకీ బాగా ఉన్నందున మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న వంటనూనెలను వాటికి ఎక్స్‌పోర్టు చేసి, నూనెగింజలను పండించే రైతులను ఎందుకు ఆదుకోరు? ఎందుకు ఎక్స్‌పోర్టు చేయడం లేదు? "కోట్ల ప్రభుత్వం రైతుల ప్రభుత్వం" అని చెప్పుకొంటున్నారు కాని రైతులకు చేసింది ఏమిటి? కనీసం ఇక్కడ మాట్లాడడానికైనా 5, 10 నిముషాలు ఇవ్వకపోతే ఎట్లా? ఈనాడు రైతులకు నీరు, కరెంట్ లభించడం లేదు. కరెంట్ లేకపోవడంవల్ల, సన్‌ఫ్లవర్ వంటి పంటలు వేసుకొందామంటే, "అమ్మబోతే అడవి, కొనపోతే కొరివి"లాగా తయారయింది.

ఇప్పుడు సబ్జెక్టు కాదు కాని రోశయ్యగారు చెప్పారు ఒక లక్ష విద్యుత్ కనెక్షన్లు ఇస్తామని. నా నియోజకవర్గంలో 1400 విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నట్లు చెప్పి ఇంత వరకు ఒక్క కనెక్షన్ కూడ ఇవ్వలేదు. అబద్ధాలను నిజాలుగా చెప్పి, ఈ సభను, పత్రికలను చాకచక్యంగా తప్పుదోవ పట్టిస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, వారి ఆవేదనను అర్థం చేసుకొన్నాను, వారి ఆవేదనతో నేను నూటికి నూరుపాళ్లు ఏకీభవిస్తున్నాను. వారికి కూడ నేను మనవిచేసేదేమి టంటే, రిపీటెడ్‌గా ప్రతి రోజూ చెప్పుతున్నాను – అయ్యా మనం ప్రజలకు ప్రయోజనకారి అయిన చర్యలు చేసుకొందాం అంటే, ప్రజల సమస్యల మీద చర్చించడానికి ఎవరు కలిసి రావడం లేదో మీరే ఆలోచించాలి. రెండవది "లక్ష కనెక్షన్లు మేము ఇస్తున్నాం అన్నమాట చెప్పారు. 1400 కనెక్షన్లు నా నియోజకవర్గంలో ఇస్తామని చెప్పారు, కాని అది అబద్ధం. ఒకటికి కూడ రాలేదని" వారు అంటున్నారు. అధ్యక్షా, "అబద్ధం" అన్న మాటను విత్‌డ్రా చేసుకోమంటున్నాను. అబద్ధం అన్నమాట మర్యాద కాదు.

శ్రీ సి. ముత్యంరెడ్డి:– నేను ఛేంజ్ చేసుకొంటున్నాను

శ్రీ కె. రోశయ్య:– నన్ను మాట్లాడనీవండి పూర్తిగా. అబద్ధం అన్నమాట సాంప్రదాయం కాదు. శాసనసభలో ఉపయోగించే పదం కాదు. దయచేసి....

శ్రీ సి. ముత్యంరెడ్డి:– ఆ వర్డ్‌ను విత్‌డ్రా చేసుకొంటున్నాను.

శ్రీ కె. రోశయ్య:– దయచేసి మీ నియోజకవర్గంలో మండలాల వారిగా ఇచ్చాం చూడండి. మీ నియోజకవర్గంలో ఎన్ని మండలాలు ఉన్నాయో నాకు తెలియదు. మీ మండలాలకు రావలసిన కోటా వచ్చిందా లేదా, రానట్లయితే ఎన్ని మండలాలకు రాలేదు, ఒకవేళ కోటా వచ్చినా ఎమర్జెన్సీ అయిందా కాలేదా. ఆ వివరాలన్నీ దయచేసి మీరు వ్రాసి ఇవ్వండి. నేను రేపే మీకు తెలియచేస్తాను.

శ్రీ సి. ముత్యంరెడ్డి:– రోశయ్యగారు బదులు చెప్పారు. చాల సంతోషం. ఇంతకు ముందు వ్రాసి అడిగిన 51 వేల విద్యుత్ కనెక్షన్ల వివరాలు తెల్సారికల్లా టేబుల్ మీద పెడతామన్నారు. ఇంతవరకు పెట్టలేదు. నా నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉన్నాయి. ఒకటి డ్రాట్ మండలం ఉంది. ఒక్క మండలంలో 660 ఇంకొక మండలంలో 400 కనెక్షన్లు ఉన్నాయి. కనీసం ఆ వివరాలు అయినా మాకు చెప్పకపోతే ఎట్లా? రేపు ప్లానింగ్ బోర్డులో మమ్మల్ని అడుగుతారు. వారిమీద ఏదో అభాండాలు వేయాలని కాదు నా ఉద్దేశ్యం. 51 వేల కనెక్షన్ల వివరాలు టేబుల్ మీద పెట్టతామని రోశయ్యగారు చెప్పారు..

శ్రీ కె. రోశయ్య:– నేను చెప్పానా?

శ్రీ సి. ముత్యంరెడ్డి:– మీరే చెప్పారు.

శ్రీ కె. రోశయ్య:– బహుశా మీరు ఏమి విని ఏమి చెబుతున్నారో తెలియడం లేదు. 1.10 మ.

ఛైర్మన్:– ముత్యంరెడ్డిగారూ, ఒకసారి సభలో మంత్రిగారు ఏదైనా పెడతానంటే పెడతాడు. గ్యాసోట్రి ఎంటాలజీ మీద స్టేట్‌మెంట్ యిస్తామని, ఈ రోజు ఇచ్చారు.

శ్రీ కె. రోశయ్య:– ముత్యంరెడ్డిగారూ, మీరు ఆవేదనతో మాట్లాడుతున్నారు. మీ ఆవేదన అర్థం అవుతోంది. రైతులకు న్యాయం జరగాలి అని. రైతులను పట్టించుకోవడం లేదని, నూటికి నూరుపాళ్లు మీతో ఏకీభవిస్తున్నాను. ఆవేశంతో వున్నవి మరచిపోయి మాట్లాడకండి. నేను చెప్పని మాటను చెప్పినట్లు చెప్పకండి. మీ నియోజకవర్గంలో వుండే ఏ మండలాలకు ఎన్ని యిచ్చారూ, ఎన్ని యివ్వలేదూ, యిచ్చినా ఎనర్జయిజ్ కాలేదా, దయచేసి యివ్వండి అంటే ఎందుకూ? మీరు టేబిల్ మీద పెట్టవలసిందే అంటే ఎలా? నేను పాయింటెడ్‌గా అడుగుతున్నాను. మీ నియోజకవర్గంలో ఎన్ని మండలాలున్నాయో వాటికి 50వేల నుంచి 1 లక్ష చేశాకు ఎలాట్‌మెంటు వచ్చిందా? రాలేదా? ఒకవేళ రాకపోతే ఏమిటని కనుక్కుంటాను. వచ్చి కూడా ఎనర్జయిజు కాకపోతే నేను రేపు కనుక్కొని చెబుతాను అని చెప్పాను.

శ్రీ సి. ముత్యంరెడ్డి:– మూడు మండలాల్లో 1400 కనెక్షన్లున్నాయి. రైతులకు కావలసింది ముఖ్యంగా గిట్టుబాటు ధర. ఇప్పుడు ఎరువుల ధర ఈ ప్రభుత్వం వచ్చాక 50శాతం పెంచారు. నూటికి నూరుపాళ్లు పెంచారు. రైతులకు కావలసినవన్నీ ధరలు పెంచారు. కరెంటు, రిగ్గులు, బోరింగులు అన్నీ. పెంచినవి దించమని నా ఉద్దేశం కాదు. రైతులకు గిట్టుబాటు ధర కావాలి. రైతులకు మార్కెటులో ఎక్స్‌పోర్టు చేసే అవకాశం కల్పించి వారిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికుందని చెబుతూ, ఈ సమయం యిచ్చి నందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. కిరణ్‌కుమార్:– అధ్యక్షా, ...

(అంతరాయం)

ఛైర్మన్:– అల్లరిచేసేవారికే ఛాన్సు వస్తుందనుకోవడం పొరబాటు. మీ విప్‌గారిని అడగండి. వారు ఎలా పేర్లు యిస్తే అలా పిలుస్తున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- నేను వైండింగ్‌అప్ చేస్తాను. మా సుబ్బారాయుడిని మాట్లాడనివ్వండి.

శ్రీ కె. రోశయ్య:- ముత్యంరెడ్డిగారు మాట్లాడినదానికి జవాబు చెప్పడం మర్యాద. వారు మాట్లాడినదానికి జవాబు యివ్వాలి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- సుబ్బారాయుడుగారు మాట్లాడుతుంటే మధ్యలో ఆపినందుకు బాధపడ్డాడు.

శ్రీ కె. రోశయ్య:- జవాబు అక్కరలేదాండి. అలా అయితే అంబటి రాంబాబు, కిరణ్‌కుమార్‌లు మాట్లాడతారు, వారికి కూడా యివ్వండి. రిప్లయి లేకుండా చేద్దామంటే చేద్దాం. మీరు వైండింగ్ అప్ చేయరు. చేయమని రెండు మూడు సార్లు కోరినా మాట్లాడతామంటారు, ఎలా?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మా యువకులు మాట్లాడతామంటున్నారు. 30 నిముషాల్లో చెప్పేది 5 నిముషాల్లో ఎలా చెప్పడం?

ఛైర్మన్:- సుబ్బారాయుడుగారికి 20 నిముషాలు సుమారుగా యిచ్చాను. మీరు తీసుకుంటే 40 నిముషాలవుతుంది. యిద్దరూ కలిసి 35 నిముషాలు మాట్లాడారు కదా? ఇంకా 5 గురు మినిస్టర్లు జవాబులు యివ్వాలి. శాసనసభలో వ్యవసాయం, ఎరువులు వంటి విషయాల మీద 3/4 గంటలు చర్చించాము. సహకరించండి.

ఎం. రఘుమారెడ్డి:- అర్థం చేసుకోండి. 5 నిముషాలు యివ్వండి వైండప్ చేస్తాడు.

ఛైర్మన్:- సుబ్బారాయుడుగారూ, మీరు కోఅపరేట్ చేయండి. మీరు మరోసారి అవకాశం తీసుకోండి.

శ్రీ పి. సాంబశివరాజు:- గత వారం రోజులుగా, అధ్యక్షా, మనం 6 డిమాండ్లు పెట్టడం జరిగింది. సుమారు 14 మంది సభ్యులు మాట్లాడడం జరిగింది. అయితే సివిల్ సప్లయిస్ శాఖ గురించి కేవలం 5 గురు సభ్యులు మాత్రమే చిన్న పాసింగ్స్ చేయడం జరిగింది. తమరు మాట్లాడినప్పుడు, ఎఫ్.సి.ఐ. వాళ్ళు గ్రామాలలో యిస్తున్న బియ్యంలో సరైన తూకం లేదని చెప్పడం జరిగింది. దానికి వారికి తగిన ఆదేశాలు యివ్వడం జరిగింది. అంతేకాక విజిలెన్సుశాఖను గ్రామాలకు వెళ్ళి 10-20 కేజీలు తక్కువగా బియ్యం యిచ్చి వారిని యిబ్బంది పెట్టకూడదని అది పరిశీలించమని ఆదేశాలు యివ్వడం జరిగింది అంతేకాకుండా, కొత్తగా తెల్లకార్డులు గులాబిరంగు కార్డులు అధికంగా యివ్వమని తమరు చెప్పడం జరిగింది. గులాబిరంగు కార్డులు కలెక్టర్లు ఎన్ని కోరితే అన్ని సరఫరా చేయడం జరిగింది. తెల్లకార్డులు బియ్యం సేకరణ పూర్తిఅయితే తప్ప కొత్తవి యివ్వకూడదని నిర్ణయం తీసుకున్నాం. ఈ సంవత్సరం పెద్ద ఎత్తున

ప్రొక్యూర్‌మెంటు తీసుకోవడం జరుగుతోంది. మనకు కావలసిన బియ్యం గోదాంలోకి వచ్చిన తర్వాతే మిగతా కార్డులు యివ్వాలని ఆ విధంగా ఆదేశాలు యివ్వడం జరిగింది. బోగస్ కార్డులు ఏఏ గ్రామాలలో ఏరారో ఆ గ్రామాలలోనే వాటిని యివ్వాలని తమరు కోరడం జరిగింది. ఆ విధంగా ఆదేశాలు యివ్వడం జరిగింది.

తర్వాత మిత్రులు రాజగోపాల్‌గారు షుగర్ ధర పెంచారన్నారు. అది కేంద్రప్రభుత్వం యిష్యూ ధర పెంచడం వల్ల మన రాష్ట్రంలో కూడ పెంచడం జరిగింది.

మిత్రులు పాలడుగు వెంకట్రావు గారు రీవాంప్డ్ పీరియడ్స్ గురించి గత మీటింగులో ప్రధానమంత్రిగారు చెప్పిన విధంగా గిరిజన ప్రాంతాలలో కూడ ఈ పథకం ప్రవేశపెట్టి సుమారు ఒక కోటి 30 లక్షల మందికి యిది వర్తించేటట్లుచేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

వెంకటేశ్వరరావుగారు బోగసు కార్డులను ఎలిమినేట్ చేస్తున్నారు గానీ, కొత్త కార్డులు యివ్వడం లేదని అన్నారు. ఇంకా, 6 వేల రూపాయల ఆదాయం వారికి పింకు కార్డులు యిస్తున్నారనీ, యిది చాలాకాలం నుంచి వుంది గాబట్టి, దానిని పెంచమని వారు కోరడం జరిగింది. ప్రభుత్వం దాని గురించి యింకా నిర్ణయం తీసుకోలేదని మనవి చేస్తున్నాను.

తర్వాత, పాడేరులాంటి ట్రైబల్ ఏరియాల్లో జి.సి.సి. ద్వారా కిరోసిన్ సరఫరా చేస్తున్నట్లే మిగతా ఏరియాలలోకూడా చేస్తామని మనవి చేస్తున్నాను.

తదుపరి, రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ వరంగల్లులో బియ్యంకొని, విశాఖపట్నం ట్రాన్స్‌పోర్టు చేసి ఆ ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు వేయడం వల్ల ధర పెరుగుతుందని అన్నారు. అలా జరగడం లేదనీ, ఎక్కడి బియ్యం అక్కడే వుంచుతామనీ, అధికంగా వున్నవి పంచడం జరుగుతుందని, ట్రాన్స్‌పోర్టు కోసం ఛార్జీలు పెంచడం లేదనీ మనవిచేస్తున్నాను.

డీలర్సు రిజర్వేషన్లు సరిగ్గా పాటించడం లేదని అన్నారు. నిబంధనల ప్రకారం ఎస్.సి.లకు 15 శాతం, ఎస్.టి. లకు 6 శాతం, వికలాంగులకు 3 శాతం వుండాలి. కాని రాష్ట్రంలో ఎస్.సి.లకు 16.5 శాతం, ఎస్.టి.లకు 5.1 శాతం, వికలాంగులకు 1.6 శాతం యివ్వడం జరుగుతోంది. మీ వరంగల్లు జిల్లాలో ఎస్.సి.లకు 19.3 శాతం, ఎస్.టి.లకు 6.2 శాతం, వికలాంగులకు 0.5 శాతం యివ్వడం జరుగుతోంది. కాన్నీ, ప్రభుత్వ నిబంధనలు పాటించవలసిందిగా కలెక్టర్లకు ఉత్తరం వ్రాయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా 1982 నుంచి ఈ చౌకధర డిపోలు ప్రారంభించి, ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిగారు కిలో బియ్యం రూ.1.90 లకు యివ్వడం జరిగింది. ఆ తర్వాత రూ.2.00 లకు, ఆ తర్వాత జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చేక రూ.3.50 చేయడం జరిగింది. ఆనాడు కుటుంబానికి 16 కేజీలు యిచ్చే బియ్యం, విజయభాస్కరరెడ్డిగారు వచ్చేక దానిని 20 కేజీలకు పెంచారు. అంతేకాకుండా కోటి 42లక్షల

కార్డులు గ్రామాలలో పంచడం జరిగింది. 37,761 చౌకధరల దుకాణాల ద్వారా 442 ఎం.ఎల్.ఏ. పాయింట్లద్వారా బియ్యం సరఫరా చేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. విజయభాస్కరరెడ్డిగారు వచ్చే పట్టణాలలో కిలో రూ. 5/- పథకం ప్రవేశపెట్టడం జరిగింది. అయితే బియ్యం ధర అధికంగా లేకపోవడం వల్ల కొన్నిచోట్ల సక్రమంగా కొన్నిచోట్ల సరిగ్గా అందకపోవడం అవుతోంది. హైదరాబాదు, విశాఖపట్నం, విజయనగరం వంటి చోట్ల రూ.5/-లు నడుస్తోంది. ధాన్యం సేకరణ ఈ సంవత్సరం పెద్ద ఎత్తున జరిగింది. ప్రతి సంత్సరం 1982 నుంచి, ఎన్నడూ లేనంతగా ఈ సంవత్సరం సేకరణ జరిగింది. సుమారు 30 లక్షల టన్నుల బియ్యం సేకరించాలని అనుకుంటే ఈవాల్టికి 21 లక్షల టన్నులు సేకరించడం జరిగింది. కేంద్రప్రభుత్వానికి 2:1 నిష్పత్తిలో మనం బియ్యం యివ్వవలసిన అవసరం వుంది. 30 లక్షలు టన్నులు సేకరిస్తే అందులో 10 లక్షలు వారికి యివ్వవలసి వుంది. అయితే కేంద్రప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. 5 లక్షల టన్నుల కంటే ఎక్కువ యివ్వలేమని చెప్పడం, వారు కూడా 7 లక్షల టన్నులు యిస్తే సరిపోతుందని చెప్పడం జరిగింది కనుక ఈ 30 లక్షల టన్నుల బియ్యం సరిపోతాయని మనవిచేస్తున్నాను. మాకు ఇక్కడ 22 లక్షల టన్నులు అవసరం ఉంటుంది కాబట్టి 5 లక్షల టన్నులకంటే హెచ్చు ఇవ్వలేమని చెప్పాము. వారు కూడా 7 లక్షల టన్నులు ఇస్తే సరిపోతుంది అని చెప్పడం జరిగింది కాబట్టి 30 లక్షల టన్నులు సేకరిస్తే సరిపోతుందని నిర్ణయం తీసుకోవడం జరిగింది. విజిలెన్స్ సెల్ గురించి చెప్పాలంటే చాలా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలనుండి వచ్చేవాటిని సీజ్ చేయడం జరిగింది. అందువలన ఆ రాష్ట్రాలలో బియ్యంధర పెరగలేదు. 1080 కేసులు పోయిన సంవత్సరం బుక్ చేశారు. 1000 మందిని ఇందుకు సంబంధించి అరెస్ట్ చేయడం జరిగింది. 18కోట్ల రూపాయల విలువగల వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. మా సెల్ బాగా పని చేస్తుందనే ఉద్దేశ్యంతో చాలామంది సభ్యులు మాట్లాడినా కూడా విమర్శలు చేయలేదని మనవి చేస్తున్నాను.

1.20 మ. వినియోగదారుల సంఖ్య మనరాష్ట్రంలో చాలా ఉంది. సుమారు 2500 సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలు కన్స్యూమర్స్ గురించి కోర్టులు పెట్టి వీరికి సహాయం చేయడం జరుగుతోంది. రాష్ట్రం మొత్తంమీద రాష్ట్ర కేంద్ర వినియోగదారుల సంస్థ ఏర్పాటు చేయడమే కాకుండా రిటైర్డ్ జడ్జిని పెట్టి ఈ సంఘం స్థాపించడం జరిగింది. వారికి కూడా సుమారు 755 ఫిర్యాదులు అందాయి. 94 పరిష్కారం చేయడం జరిగింది. జిల్లాల్లో కూడా 4 జిల్లాల్లో ఫుల్ టైం బేసిస్ మీద వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. నెల్లూరు, కరీంనగర్, కృష్ణా, హైదరాబాదులలో వీటిని పెట్టాము. మిగిలిన జిల్లాలో కూడా వీటిని స్థాపించమని వత్తిడివస్తే, కేంద్రప్రభుత్వం కూడా ఈ సంఘాలను పెట్టమని ఆదేశించింది. అన్ని జిల్లాల్లో కోర్టులు పెడితే 1 కోటి 20 లక్షలు ఖర్చవుతుంది కాబట్టి ఆ డబ్బు కేంద్రాన్ని ఇమ్మని కోరడం జరిగింది. ఈ విధంగా రాష్ట్రంలో సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్ పనిచేస్తుంది అని మనవిచేస్తూ, ఈ పంపిణీ లక్ష్యాలను ప్రజలకు అందించే నిమిత్తం మా శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నాము అని తెలుపుతూ ఈ బిల్లును ఆమోదించమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:- అధ్యక్షా, మంత్రిగారు, కొత్తగా కార్డులులేని వారికి, ఆరువేల రూపాయల లోపు ఆదాయం వున్నవాళ్లకు తెల్లకార్డులు ఇస్తామని ఆదేశించారు. జనవరిలో ఇస్తామని చెప్పారు. చాలామంది ఈ కార్డుల గురించి ఎదురు చూస్తున్నారు. బోగస్ కార్డులను రద్దు చేశారు. కొత్తవాళ్లకు కార్డులు లేవు. ఇస్తామని చెప్పారు. ఇప్పుడు ఈ 6 వేల రూపాయల ఆదాయాన్ని 11 వేలకు పెంచే ప్రతిపాదన ఉందా?

శ్రీ పి. సాంబశివరాజు:- ఇందాకే మనవిచేశాను. మేము అనుకున్న బియ్యం సేకరణ పూర్తి అయ్యేవరకు కొత్తకార్డులు ఇవ్వడం జరగదు. రాజేశ్వరరావుగారు చెప్పారు 6 వేల పరిమితిని 9 వేల వరకు పెంచమని. ఇది ప్రభుత్వ ఆలోచనలో లేదు. అయినప్పటికీ సభ్యులు అడిగారు కాబట్టి ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను.

శ్రీ జి అప్పలసూర్యనారాయణ:- మీరు మద్దతు ధరను దృష్టిలో పెట్టుకొని ప్రొక్యూర్ చేస్తుంటారు. సాధారణంగా, కానీ ప్రైవేటు కొనుగోలుదారులు మద్దతు ధరకు కాకుండా తక్కువకు తీసుకుంటున్నారు. ఇటువంటి ఇన్సిడెంట్స్ మీ దృష్టికి వస్తే ఎగ్జామిన్ చేసి చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి. సాంబశివరాజు:- మా దృష్టికి రాలేదు. కేంద్రప్రభుత్వం క్రిందటి సంవత్సరం మద్దతుధర ప్రకటించింది కానీ ఈ సంవత్సరం పెంచలేదు. అదేవిధంగా ప్రొక్యూర్ చేస్తున్నాము. మీరు చెప్పినటువంటి సంఘటనలు మా దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎం. రత్నబోసు:- 7 డిమాండ్లు ఒకేరోజు పెట్టి 2 నిముషాలే మాట్లాడాలి అని అంటే కష్టం కాబట్టి క్లారిఫికేషన్స్ అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పుడు ముందుగా ప్రొక్యూర్‌మెంట్ అయిన తరువాతనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రేషన్ కార్డులు కేవలం చౌకధరల దుకాణంలో బియ్యం తీసుకోడానికి మాత్రమే కాదు. ముఖ్యమయిన కారణం వైద్యసహాయం ఇవ్వడం కోసం కార్డులు కావాలని అడుగుతున్నారు. హాస్పిటల్లో వైద్యఖర్చులు నిమిత్తం కార్డు యివ్వాలని కోరుతున్నారు. ఇస్తున్నారా? లేదా? మీరు బియ్యం ఇవ్వకపోయినా ఫరవాలేదు.

శ్రీ పి. సాంబశివరాజు:- తెల్లకార్డు ఇచ్చిన తరువాత బియ్యం ఇవ్వము అనేది సరైన పద్ధతి కాదు. తప్పకుండా యివ్వడం జరుగుతుంది. ఇంకో విషయం ఏమిటంటే, డ్రైవింగ్ లైసెన్స్‌ల కొరకు, హాస్పిటల్స్‌కు వెళ్లడానికి ఈ కార్డులు చాలా ముఖ్యం. దీని మీద డిపార్ట్‌మెంట్‌లో చర్చ జరుగుతోంది. ఐడింటిఫికేషన్ కార్డులు ఇద్దామని కూడా ఆలోచిస్తున్నాము.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- మినిష్టరుగారు విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ గురించి విమర్శలు రాలేదని అనుకున్నారు గానీ విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ సరిగా పనిచేయడం లేదు. ఉదాహరణకు ఈనాడు గ్రామాలలో హోల్‌సేల్ డీలర్స్ కిరోసిన్ సప్లయి చేయాలి. కానీ అ

విధంగా సప్లయి చేయడంలేదు. ఎందుకంటే డీలర్‌కు వీళ్లకు ఒక ఒప్పందము కుదుర్చు కొని మూడు నెలలకు ఒకసారి వారికి సప్లయి చేసి మిగిలిన కిరోసిన్ పెట్రోలు బంకులకు అమ్ముకుంటున్నారు. పెట్రోలు బంకులలో కల్తీ జరుగుతోంది. ఈ విధంగా కిరోసిన్ డీజిల్ కల్తీ జరగడం వలన వాహనాలకు ఇబ్బంది ఏర్పడుతోంది. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఇక్కడ పనిచేయడం లేదు. హోల్‌సేల్ డీలర్స్ సక్రమంగా పనిచేయడం లేదు. దీనిపైన ప్రభుత్వ చర్య ఏమిటి?

ఇంకొక విషయం చాలా కార్డులు ఏరివేత కార్యక్రమం క్రింద గుంజుకోవడం జరిగింది. తిరిగి కార్డులు ఇవ్వాలని నిర్ణయం చేశారు. ఇంతవరకు ఇవ్వలేదు. ఈ విధంగా చాలామందికి కార్డులు దొరకలేదు. ముఖ్యంగా 6 వేల రూపాయల ఆదాయం వున్నవారికి దొరకలేదు. ఇంతకంటే ఆదాయం ఎక్కువ ఉన్నవారు సబ్సిడీ బియ్యం తింటున్నారు. గ్రామాలలో ఇటువంటి పరిస్థితి ఉంది. కనీసం ఇవ్వడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు? కేంద్రప్రభుత్వం అంతర్ రాష్ట్రాల మధ్య ఆంక్షలు తొలగించిందని చెప్పారు. మరి రైతు పండించే పంటను ఎక్కడికయినా తీసుకుపోవడానికి ఈ రాష్ట్రం అనుమతినిస్తుందా?

శ్రీ పి. సాంబశివరాజు:- కేంద్రప్రభుత్వం నుండి ఆదేశాలు రాలేదు. అగ్రికల్చర్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్ జరిగితే అందులో కేంద్రమంత్రి శ్రీ బలరాం జక్కర్ చెప్పడం జరిగింది. స్టేట్‌లో ధాన్యం తీసుకుపోవడానికి ఎటువంటి ఆటంకాలు లేవు. నల్గొండ నుండి శ్రీకాకుళం వెళ్లి ప్రొక్యూర్‌మెంట్ చేసి మాకు ఇస్తున్నారు. వాళ్లకు లేని ఆటంకాలు రైతులకు ఎందుకు ఉంటాయి? రైతులకు కూడా ఇస్తున్నాము. రైతులను ఒకరిద్దరిని పట్టుకున్నట్లు నా దృష్టికి వస్తే వెంటనే విడుదలచేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కిరోసిన్ ప్రాబ్లం విషయంలో హోల్‌సేల్ డీలర్లు సరిగా పట్టుకుపోవడం లేదని కంప్లయింట్స్ రావడం జరిగింది. దానిమీద చర్యలు తీసుకుంటాము. పెట్రోలు బంకులలో కిరోసిన్ కలిసేది వాస్తవం. మేము పట్టుకోవడం జరిగింది. డీలర్స్ మేము పంపలేదు అంటున్నారు. వాళ్ళు వాళ్ళు కుమ్మక్కయి బాగుందని సర్టిఫికెట్ ఇస్తున్నందువలన మేము ఏమీ చేయలేకపోతున్నాము. దీనిని ఏ విధంగా పరిష్కరించాలా అని ఆలోచిస్తున్నాము. త్వరలోనే చర్యలు తీసుకుంటాము.

1.30 శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, ముఖ్యంగా గిరిజన ప్రాంతములలో అంటే,
మ. సబ్ ప్లాన్ అండ్ ఏజన్సీ విషయాలలో తెల్ల కార్డు ఉన్నవారికి, గులాబి రంగు కార్డు ఉన్న వారికి అందరికి బియ్యం ఇచ్చే ప్రొవిజన్ ఉంది. కాని ఈ మధ్యలో సెంట్రల్ గవర్నమెంట్ ధర పెంచిందని చెప్పి, కిలో రు. 4.20 పైసలు చొప్పున సబ్ ప్లాన్ ఏరియాలో – ఇన్‌కం ఎక్కువ ఉన్నవారికి కూడా ఈ ప్రొవిజన్ అందజేస్తూ కిలో రు.3.50 నుంచి రు.4.20 వరకు తీసుకుని బియ్యం సరఫరా చేస్తున్నారు. ఏమైనా అడిగితే సెంట్రల్ గవర్నమెంట్ వారు బియ్యం ధర పెంచారు. ఇన్ని రోజులు రు.3.50 కు ఇచ్చారు. ఇప్పుడు రూ.4.20కు పెంచారని చెప్పడం జరిగింది. ఇంకా ఫైన్ రైస్ అయితే రు.4.20

తీసుకుంటామని కూడా చెప్పడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం రు.3.50 కు ఇస్తేనే బాగుంటుంది. దీని గురించి అవసరమైతే కేంద్రప్రభుత్వం నుంచి సబ్సిడీ తీసుకుంటే బాగుంటుంది. ధర పెంచడం న్యాయం కాదు. ఇన్ని రోజుల నుంచి సబ్ ప్లాన ఏరియాలో వారు భూములు అమ్ముకోవడానికి వీలులేదు. కొనుక్కోవడానికి వీలులేదు. ఎలాంటి ఫెసిలిటీస్ లేవు. అలాంటి ప్రాంతాలలో నివసించే వారికి ఇది వెసులుబాటు కలిగించే కార్యక్రమం కాబట్టి? ఈ రు.3.50 నుంచి రు.4.20 కు పెంచడం న్యాయం కాదు. మంత్రిగారు ఈ విషయాలకు సమాధానం చెప్పవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, సిటీస్‌లో మున్సిపాలిటీల దగ్గర కిలో బియ్యం రు. 5.00 కు అమ్ముతున్నామన్నారు. ఇంతవరకు ఎన్ని అమ్మించడం జరిగింది? ఎన్ని సెంటర్లు ఉన్నాయి? ఎక్కడ ఈ సెంటర్లు ఉన్నాయి? ఇప్పటిదాకా అమ్మిన క్వాంటిటీ ఎంతో చెప్పాలి. రైతుల పేరుమీద పర్మిట్స్ ఇవ్వడం లేదు కనుక రైతులకు కూడ ధర తగ్గి పోయింది. మినిష్టర్‌గారు ఇందాక పర్మిట్స్ ఇస్తున్నామని అన్నారు. ఇచ్చిన పర్మిట్స్ మీద ట్రాన్స్‌పోర్టు రైతులమీద మీరు కేసులు కూడా బుక్ చేసినవి ఉన్నాయి. నిర్మల్ నుండి నిజామాబాద్ వస్తుంటే, కేసులు బుక్ చేశారు. అవి విత్‌డ్రా చేసుకుంటారా? అట్లాగే ఔట్‌సైడ్‌కు వెళ్లడానికి మూవ్‌మెంట్స్ మీద రెస్ట్రిక్షన్స్ కూడా లేవు. అయినా పర్మిట్లు ఇవ్వడంలేదు. పర్మిట్లు ఇప్పించడానికి ఖచ్చితమైన ఆదేశాలు ఇస్తారా?

శ్రీ పి. సాంబశివరాజు:- ఇందాక మనవిచేశాను. పాడీ కి ఇంటర్ స్టేట్ నిబంధనలు ఏవీ లేవు. ఔట్‌సైడ్ స్టేట్‌కు మొన్న రైస్‌కు మాత్రం మిల్లర్లకు పర్మిట్లు ఇవ్వమని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మన రూల్సు ప్రకారం 1:1 ఇవ్వాలి. అతనికి ఇచ్చే వన్‌లో సగం సిటీలో అమ్మాలి. మిగిలిన సగం బయటకు పట్టుకెళ్లాలి అని నిబంధనలు ఉన్నాయి. దానిప్రకారం మొన్న మేము ఒక క్రైటీరియా పెట్టి ఔట్‌సైడ్ బియ్యం పంపించడానికి పర్మిట్లు ఇస్తున్నాము. మనకు బియ్యం సేకరణలో సహకరించిన 75 శాతం నుంచి 100 శాతం వరకు మనకు బియ్యం ఇచ్చిన మిల్లర్లకు 25 శాతం వారు ఇచ్చిన బియ్యంలో పర్మిట్ ఇవ్వమని, 74 నుంచి 50 శాతం వరకు రైస్ ఇచ్చిన మిల్లర్లకు 15 శాతం వరకు వారికి బయటకు తీసుకుపోవడానికి పర్మిట్లు ఇవ్వమని, ఆ క్రింద ఉన్న వారికి 10 శాతం పర్మిట్లు ఇవ్వమని ఒక వారం రోజుల క్రితం ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగిందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు బియ్యం గురించి వారందరూ మనవిచేశారు. ట్రైబల్ ఏరియాలలో తెల్లకార్డులు ఉన్నవారికి రు.3.50 చొ.న ఇస్తున్నాము. ఇందాక చెప్పినట్లు ఎకనామిక్ కాస్టు అని కేంద్ర ప్రభుత్వం వారు నిర్ణయించిన రేటుకు ఇస్తున్నాము. మళ్లీ కేంద్రప్రభుత్వం... 21, 22 తేదీలలో ఫుడ్ మినిస్టర్ల సమావేశం ఉంది. ప్రధానమంత్రిగారు కూడా సమావేశానికి వస్తున్నారు. అక్కడ ఈ విషయం మాట్లాడి వాళ్లకు కూడా సబ్సిడీ పూర్తిగా వచ్చేటట్లుగా చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

కావాలంటే రేపు ఉదయం అందజేస్తాను. ఇప్పుడు ప్రస్తుతం పనిచేస్తున్నవి హైదరాబాదు, విశాఖపట్నం, విజయనగరంలలో పనిచేస్తున్నాయి. మిగతా చోట్ల ఎవరూ ముందుకు రాక పోవడంవల్ల కేంద్రాలు పనిచేయడం లేదు. కనుక రేపు ఉదయానికి ఏ ఏ ప్రాంతాలలో ఎంతెంత ఇచ్చాము. ఎంతెంత ఖర్చయినదో కూడా మీకు డిటెయిల్స్ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి(ఎచ్చెర్ల):- అధ్యక్షా, పెట్రోలియం, కిరోసిన్‌తో కలుపుతున్నమాట వాస్తవమే అని మంత్రిగారు ఒప్పుకున్నారు. వారు వారు కుమ్మక్కు అవుతున్నారు. మేము ఏమీ చేయలేకపోతున్నాము, అని వారియొక్క నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. మరి రాష్ట్రంలో ఉన్న 4 వేలర్లు ఏవైతే ఉన్నాయో, ఇప్పటివరకు కొంచం భయంగా కలుపుతుంటారు. వారు మంత్రిగారియొక్క నిస్సహాయత, ప్రభుత్వం యొక్క నిస్సహాయత తెలుసుకొని తరువాత దర్జాగా, బ్రహ్మాండంగా కలుపుకుంటూ పోతూ ఉంటే, ఇక బళ్లు ఉండే ఓనర్స్ యొక్క గతి ఏమిటో మంత్రిగారిని జవాబు చెప్పమని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. సాంబశివరాజు:- ప్రతిభా భారతిగారు చాలా గట్టిగా మాట్లాడుతున్నారు.

పెట్రోలు గురించి నేను చెప్పింది ఏమిటంటే, కిరోసిన్ కలిపిన దగ్గర మేము టెస్టు చేసే బాటిల్ కంపెనీకి పంపించాము. కంపెనీవాడు, డీలరు, కుమ్మక్కు అవుతున్నారు. ఆ పాయింటు చెప్పాను కాని, ప్రభుత్వం కాదు. అప్పటికి కూడా మేము పట్టుకుని సీజ్ చేస్తున్నాము. సుమారు ఈ సంవత్సరం రు. 2,14,96,848.00 సరుకు మేము సీజ్ చేయడం జరిగింది. అవి ఇంకా రిపోర్టుల్లో ఉన్నాయి. మేము చేయవలసిన కార్య క్రమాలు మేము చేస్తున్నాము. అయితే, అక్కడ ఉన్న డిఫికల్టీ మీకు మనవిచేశాను. మన డిపార్టుమెంటు వారిని పంపిస్తే, సరియైన రిజల్ట్సు వస్తాయి. పెట్రోలియం డీలర్లు కంపెనీవారు కుమ్మక్కు అవడంవల్ల ఇబ్బందులు వస్తున్నాయి. మొన్న ఒక మీటింగు పెట్టి, దీనిని ఏ విధంగా పరిష్కరించాలి అని ఆలోచించాము. మన లాబరేటరీలకు పంపించే టట్లు ఏర్పాటు చేయడానికి హిందూస్తాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం వారితో మీటింగ్ పెట్టి నిర్ణయించాలని అనుకొంటున్నాము. ఏమి ఏమైనప్పటికీ, కూడా సాధ్యమైనంతవరకు ఈ విషయంలో చర్య తీసుకుంటాము. సభ్యులెవరికైనా దృష్టికి వస్తే మాతో పర్సనల్‌గా చెబుతున్నారు. మీలాంటివారు మా దృష్టికి తీసుకువస్తే, తగిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. అంతేకాని, మేము ఏదో కరెప్షన్సు ప్రాసెస్ అని అనుకోకుండా దయచేసి సహకరించమని మీ అందరికి మనవిచేస్తున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- లాబ్‌లో ట్రేడర్ మేనేజ్ చేస్తున్నాడని చెప్పారు...

శ్రీ పి. సాంబశివరాజు:- ల్యాబ్‌లో కాదు. మేము హిందూస్తాన్ పెట్రోలియంలో పట్టుకుంటే, వారు హెడ్ ఆఫీసుకు పంపించాలి. అక్కడ వారు, డీలరు, కుమ్మక్కు అవు తున్నారని అన్నాను.

డా. ఆర్. రవీందరనాథ్‌రెడ్డి:- సివిల్ సప్లయిస్ ఆధర్వర్యంలోనే ల్యాబ్ ఏర్పాటు చేసి తక్షణం డిటెక్ట్‌చేసే చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. ఆంజనేయులు(ఎల్లారెడ్డి):- అధ్యక్షా, ఇప్పుడు ఉన్న ఎం.ఎల్.ఏ.ల పాయింట్లు సరిపోయినన్ని లేవు. ఒక్కొక్క ఎం.ఎల్.ఎ. పాయింట్ నుంచి రెండు మూడు మండలాలకు సరఫరా కావాలంటే, చాలా కష్టం, సరఫరా కావడం లేదు. అక్కడ నుంచి 50, 60 కిలోమీటర్లకు పోలేకపోవడం చేత సరఫరా కావడం లేదు. ప్రతిమండలంలో ఖచ్చితంగా ఒక ఎం.ఎల్.ఏ. పాయింట్ ఏర్పాటు చేయిస్తారా అని మంత్రివర్యులను అడుగుతున్నాను. (2) ఎఫ్.సి.ఐ. ద్వారా ధాన్యన్ని కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రు.60/- మద్దతు ధర వారు ఇవ్వలేకపోవడం చేత ప్రొక్యూర్ మెంట్ ఆగిపోతుంది. ఎవరూ కూడా ఎఫ్.సి.ఐ.కి ధాన్యాన్ని పంపడం లేదు. మరి ఆ ప్రకటించిన మద్దతు ధరను రాష్ట్రప్రభుత్వం చెల్లించడానికి ఆదేశాలు జారీ చేస్తుందా? ఈ రెండు నిర్ణయాలు చెప్పమని మంత్రిగారికి కోరుతున్నాను.

శ్రీ పి. సాంబశివరాజు:- అధ్యక్షా, ధాన్యం ఎక్కడా సేకరించడం లేదు. బియ్యం సేకరిస్తున్నాము. బియ్యం కేంద్రప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కనుక్కోవడం జరుగుతోంది. రైతులు ప్రోత్సాహంగా వచ్చి ఇవ్వడం కూడా జరుగుతోంది. (2) మీ ఎం.ఎల్.ఏ.ల పాయింట్స్ ఎందుకు తగ్గించామంటే, పూర్వం తాలూకా హెడ్ క్వార్టర్లు ఏవైతే ఉన్నాయో వాటినే ఎం.ఎల్.ఎ పాయింట్లుగా పెట్టడం జరిగింది. ఇంతకు ముందు ప్రతి మండల లెవెల్లో ఉండేది. దానివల్ల ట్రానసపోర్టేషన్ ఛార్జీలు పెరిగాయి. అక్కడ గొడౌన్ రెంట్, హమాలీ ఛార్జీలు అవి అన్నీ కలుపుకుంటే చాలా ఎక్కువ అయ్యేది. అందుచేత డైరక్టుగా పూర్వం తాలూకా హెడ్‌క్వార్టర్లు ఏవైతే ఉన్నాయో, వాటినుంచి నేరుగా పంపించడం జరుగుతోంది. కనుక దానివల్ల ఇబ్బంది లేదని మనవిచేస్తున్నాను.

ఛైర్మన్:- ఇప్పుడు సివిల్ సప్లయిస్ డిమాండు మీద రిప్లెయిస్, క్లారిఫికేషన్లు అయిపోయాయి. మిగిలిన మినిస్టర్ల రిప్లయీస్ అండ్ క్లారిఫికేషన్స్ రేపు తీసుకోవడం జరుగుతుంది. ఈ సభను రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 1.39 P.M. till 8.30 A.M. on Monday the 15th March, 1993).